ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
22-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 262, పేజీలు : 10+6 వెల : 6.50

లిజ్‌ట్రస్ రాజీనామాతో సందిగ్ధంలో భారత్ వాణిజ్య ఒప్పందం 13లో

అగ్నిప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం

# ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రణాళిక



## వెలిగొండ టన్నెల్-2లో 3.4 కిలో మీటర్ల సొరంగం పనులు పూర్తి చేయాలి

## జూన్ నాటికి కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి

## ఆర్‌అండ్‌ఆర్ పనుల్లో 41.15 మీటర్ల వరకు సహాయ పునరావాసంపై దృష్టి

## సాగునీటి ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు

## జలవనరుల శాఖ, పోలవరం పనులపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ, అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వం పూర్తి దృష్టిని కేంద్రీకరించిందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. సాగునీటి వనరులను సమృద్ధి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలు(లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకు న్నామని తెలిపారు.విజయవాడ ప్రకాశం బ్యారేజీకి దిగువన మరో ఆనకట్ట నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ కార్యచరణ ప్రణా ళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించి అన్ని సాంకేతిక అడ్డంకులను తొలిగించుకుని,నిర్మాణ పనుల్లో వేగవంతంగా ముందుకు వెళ్ళేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెలిగొండ టన్నెల్-2లో మిగిలి ఉన్న 3.4 కిలో మీటర్లు సొరంగం పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వివరించారు.కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు కుడా జూన్ కల్లా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారుల నివేదికనుసరించి చెప్పారు.ఏపీలో జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిత కార్యాలయంలో శుక్రవారం సమీక్షను నిర్వహించారు.ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ ఈసీఆర్ఎఫ్ డ్యాంలో కోతకు గురైన ప్రాంతంలో చేపట్టే పనుల ప్రణాళికపై అధికారులతో సీఎం జగన్ చర్చించారు.డ్యాం ప్రస్తుత పరిస్థితులను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గోదావరిలో వరద కొనసాగుతుందని, ప్రస్తుతం రెండున్నరలక్షల క్యూసెక్కుల వరద నీరుఉందని అధికారులు సీఎం జగన్‌కు వివరింఆరు.ఈసీఆర్ఎఫ్ డ్యాంలో ఎటువంటి పనులు చేపట్టాలన్నా ముందు కోతకు గురైన ప్రాంతంలో పరీక్షలు చేయాలని అధికారులు సీఎం తెలిపారు.ఈ పరీక్షల్లో వెల్లడైన అంశాలు,దాని తరువాత డిజైన్లు ఖరారు పూర్తయితే తప్పించి పనులు చేయలేమని అధికారులు స్పష్టం చేసారు.కోతకు గురైన ప్రాంతంలో పరిస్థితులు, డయాఫ్రం వాల్ పటిష్టతపై నిర్ధారణల కోసం పరీక్షలు నవంబర్ మధ్యంతరం నుంచి మొదలవుతాయని అధికారులు సీఎంకు వివరించారు.వీటి తుది నిర్ణయం రావడానికి డిసెంబరు నెలాఖరు వరకు పట్టే అవకాశం ఉందన్నారు.ఆ తరువాత సీడబ్ల్యూసీ డిజైన్లు. మెథడాలజీ ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు.ఈ పరీక్షలు నడుస్తున్న సమయంలోనే దిగువ కాఫర్ డ్యాం పూర్తి చేస్తామని అధికారులు వివరించారు.ఆ ప్రాంతంలో డీ వాటరింగ్ పూర్తి చేసి,డిజైన్ల మేరకు ఈసీఆర్ఎఫ్ పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ లోగా ఆర్అండ్ఆర్ పనుల్లో ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న విధంగా 41.15 మీటర్ల వరకు సహాయ పునరావాస పనులు పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని అధి కారులను సీఎం జగన్ ఆదేశించారు. విజయనగరంజిల్లా ≫2



శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ మందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# దేవ భూమిలో ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, అక్టోబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ దేవభూమిలో శుక్రవారం ఉదయం ప్రఖ్యాత కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యటన సందర్భంగా సంప్రదాయ తెలుపు వస్త్రాలను ధరించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన చంబా ప్రాంత మహిళలు వాటిని చేతితో రూపొందించారు. ఆ దుస్తులకు చోళ డోరాఅని పేరు. ఇటీవల హిమాచల్ పర్యటనలో భాగంగా మోడీకి ఆ మహిళలు వాటిని అందించారు. చల్లని ప్రదేశానికి వెళ్లిన సమయంలో ఆ దుస్తులను ధరిస్తానని అప్పుడు ప్రధాని వారికి హామీకూడా ఇచ్చారు. కేదార్‌నాథ్‌కు వచ్చిన సమయంలో ఆ మాటనునిలబెట్టుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. మరి కొన్ని కొత్త ప్రాజెక్టులను శంకుస్థాపన చేయను న్నారు. శుక్రవారం ఉదయం డెహ్రాడూన్ విమానా శ్రయానికి చేరుకున్న ఆయనను ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్‌సింగ్, ముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి సాదరంగా ≫2

# మూడు రాజధానులతోనే అభివృద్ధి

## రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రులు, వక్తలు

**అనకాపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** అనకాపల్లి, పెంటాకోట ఫంక్షన్ హాల్‌లో వికేంద్రీకరణకు మద్దతుగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జేఏసి చైర్మన్ ప్రొఫెసర్ లాజపతిరాయ్, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణ ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, విద్యావేత్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉద్యోగులు మేధావులు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడు రాజధానుల వల్ల రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెం దుతుందని అన్నారు. గతంలో హైదరాబాద్ రాజధానిగా పెట్టుబడులన్నీ అక్కడే పెట్టడం వల్ల మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందలేదని కావున మూడు ప్రాంతాల్లో వికేంద్రీకరణ పెడితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి ఎంపీ బి సత్యవతి మాట్లాడుతూ ప్రజలు ఆకాంక్ష విశాఖ రాజధాని రావాలని రాష్ట్రముఖ్యమంత్రి వినూత్నమైన పరిపాలన అందించాలన్న సద్దు



శుక్రవారం విశాఖలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు

దేశంతో సచివాలయాలు రైతు భరోసా లాంటి కార్యక్రమాలు పెట్టారని కొంతమంది ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయకుండా చూస్తున్నారని ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ కలిసికట్టుగా వుండాలని ≫2

# జూడాలకు భారీగా స్టైఫండ్



2లో

## పాదయాత్రలో అనుమతించిన రైతులే పాల్గొనాలి

### హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పాదయాత్రలో అనుమతినిచ్చిన 600 మంది రైతులు,నాలుగు వాహనాలు మాత్రమే ఉండాలని స్పష్టీకరించింది.సంఘీభావం పేరుతో ఎవ్వరు ఈ యాత్రలో వచ్చి చేరకుండా చూసుకోవాలని పోలీసులను ఆదేశించింది. యాత్రకు మద్దతు తెలిపే వారు ప్రదర్శనకు అటు ఇటువైపు మాత్రమే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో అమరావతి పరిరక్షణ సమితి కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది.తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.అమరావతి ≫2

## ఉత్తరాంధ్ర కోసం రాజీనామాకు సిద్ధమైన మంత్రి ధర్మాన

### వారించిన సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్ర అభివృద్ధి, విశాఖలో పరిపాలన కోసం రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజీనామాకు సిద్ధమయ్యారు.విశాఖ రాజధాని ఉద్యమం చురుగ్గా, చైతన్యవంతంగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. సీఎం జగన్‌తో ధర్మాన ప్రసాదరావు శుక్రవారం భేటీ అయ్యారు. సీఎం జగన్ పరిపాలన వికేంద్రీ కరణ అన్నిప్రాంతాల అభివృద్ధికి నిర్దేశించిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల అభిలాషను నెరవేర్చడం కన్నా మంత్రి పదవి గొప్పది కాదన్నారు.తన రాజీనామాను అనుమతిచాలని ముఖ్యమంత్రిని కోరారు.అయితే రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ధర్మానకు పునరు ≫2



శుక్రవారం పోలీసు అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# శాంతిభద్రతలకు ప్రాధాన్యం

## వీక్లీఆఫ్ విధానంలో జాప్యం, కొత్తగా 6,511 ఖాళీల భర్తీకి అనుమతి

### పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు.గత మూడేన్నర ఏళ్ళ కాలంలో రాష్ట్రంలో పోలీసుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు. మహిళలపై నేరాలు జరిగితే తక్షణ విచారణ చేసి నేరస్తులను శిక్షించే కార్యక్రమం చాలా వేగవంతంగా జరుగుందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్ద క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఉదయం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఉదయం 8గంటలకు క్రీడా మైదానానికి చేరుకున్న సీఎం జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(ఐ/సి) విజయానంద్,డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి,ఇతర పోలీసు అధికారులకు పోలీసు సంద్రాయక విధానంలో ఘనస్వాగతం లభించిందన్నారు.వేదికకు సమీపంలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల స్థూపానికి సీఎం జగన్ హోంమంత్రి,పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నివాళిని అర్పించారు.పోలీసు శాఖ అమరులైన పోలీసుల త్యాగాల ప్రచురితం చేసిన ప్రత్యేక చిరుపొత్తాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు, అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీసుల పనిభారం తగ్గించేందుకు ఈఏడాదికొత్తగా 6,511ఖాళీల ≫2

## కొండపై ఇక ఉచిత విద్యుత్ బస్సులు!

### ఒలెక్ట్రా సంస్థతో ఒప్పందం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం....నిత్యం లక్షమంది భక్తులు వస్తున్న తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులను ఒక చోట నుంచి మరోచోటుకు ఉచితంగా చేరవేసే ధర్మరథాలు(ఉచిత బస్సులు) స్థానంలో విద్యుత్‌తో నడిచేవి తీసుకురావడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఒలెక్ట్రా సంస్థతో టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. దాతల సహకారంతో, టిటిడి కొనుగోలుచేసిన ఉచిత బస్సుల స్థానంలో తొలుత 15కోట్ల రూపాయలు విలువ చేసే 10బస్సులను ఒలెక్ట్రా సంస్థ విరాళంగా అందించనుంది. ఈ ఒప్పందం విషయంపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో ఒలెక్ట్రా సంస్థ ప్రతినిధులు, టిటిడి, ఆర్‌టిసి అధికారులు సంయుక్తంగా చర్చించారు. తిరుమలలో ప్రస్తుతం 12 ఉచిత బస్సులు (ధర్మరథాలు) నడుపుతున్నారు. ఇవన్నీ టిటిడి రవాణావిభాగం ఆధ్వర్యంలో ≫2

## జోడో యాత్రకు బ్రేక్

### ఢిల్లీ వెళ్లనున్న రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ప్రస్తుతం కర్ణాటకలో కొనసాగుతున్న ఈ యాత్ర మూడు రోజుల పాటు ఆగిపోనుంది. పార్టీ మాజీ అధ్యక్షుడు, ఈ యాత్రను చేపట్టిన ఎంపి రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనుండటంతో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు యాత్రను నిలిపివేయనున్నట్లు సమాచారం. దీపావళి పండుగతో పాటు మల్లిఖార్జున ఖర్గే పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనుండడంతో రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో ఖర్గే బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాహుల్ హాజరవుతారు. అనంతరం ఈ నెల27న భారత్ జోడో యాత్రను తిరిగి ≫2



22-10Pg2exHMNWJQE:Layout 1 10/22/22 12:24 AM Page 1





పోలీసుల అమరవీరులపై ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్

## శాంతిభద్రతలకు ప్రాధాన్యం

≫శ్రేకి అనుమతినిచ్చినట్లు తెలిపారు.తమ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థలో మార్పులు వచ్చాయన్నారు.దిశ యాప్,పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇప్పటి దాకా 1.33 కోట్లు అక్కచెల్లెమ్మలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.పోలీసు శాఖలో 16వేల మంది మహిళా పోలీసులను నియమించామన్నారు.మహిళలకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చా మన్నారు. హోంమంత్రిగా దళిత మహిళలను నియమించామన్నారు. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వాహణలో అమరులైతే. మన రాష్ట్రానికి చెందిన వారు 11మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతున్నాను.వారికి వీక్లీ ఆఫ్ ప్రకటించడం అన్నది తన కోరిక అన్నారు.అయితే కోవిడ్ కారణంగా కొంత,సిబ్బంది కారణంగా కొంత దీనిని అమలు చేయలేకపోయాం. త్వరలోనే ఈ విధానం అమలులోకి వస్తోందన్నారు.. శాంతి భద్రతల విషయంలో పోలీసులు రాజీ పడాల్సిన అవసరంలేదన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు సంపూర్ణ న్యాయం చేస్తామన్న మాట ఇస్తున్నానన్నారు.సీఎం జగన్ ప్రసంగానికి ముందు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు.వారు మొత్తం పోలీసు వ్యవస్థలోని వారం దరికి ఆదర్శంగా నిలిచారన్నారు. కరోనాతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు రూ.50లక్షలపరిహారాన్ని సీఎం జగన్ ప్రకటించారన్నారు.హోంగార్డులకు జీతాల పెంపు, పోలీసులకు వారాంతపు సెలవులు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు.టెక్నాలజీని ఉపయోగించడంలో ఏపీ పోలీసులు జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయన్నారు. హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రతి ఏడాది అక్టోబరు21 అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పోలీసులకు వీక్లీ ఆఫ్‌ను ప్రకటించా రన్నారు. కొంత మంది నాయకులు నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి జగన్ హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచారన్నారు. గత ప్రభుత్వం పోలీసుశాఖకు బకాయిపెట్టిన నిధులను విడుదల చేసామన్నారు.అధికారం కోసం కులాలు,మతాలు మధ్య చిచ్చు పెట్టేదుస్సి తితివిపక్షం దిగజారిందన్నారు.సీఎం జగన్మోహనరెడ్డిపై రాజ్యాంగా విరుద్ధంగా ఆరోపణలు చేసిన పట్టాభిని వదిలిపెట్టమన్నారు.పోలీసు శాఖలో మహిళా రక్షణ కోసం దిశ చట్టం.మహిళా మిత్ర, జీరో ఎఫ్ఐఆర్‌ను సీఎం జగన్ తీసుకొని వచ్చారన్నారు.

## జూడాలకు భారీగా స్టయిఫండ్

**విజయవాడ,అక్టోబర్21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం స్టైఫండ్ పెంచుతూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు పీజీ ఫస్టియర్ విద్యార్థులకు రూ.44 వేల నుంచి రూ.50,686కు. సెకండియర్ విద్యార్థులకు రూ.46వేల నుంచి రూ.53 వేలకు,థర్డ్ ఇయర్ విద్యా ర్థులకు రూ.48.973నుంచి రూ.56,319కు, ఎంబీబీఎస్ విద్యార్థులకు రూ.19.589 నుంచి రూ.22.527 స్టైఫండ్ పెంచింది.విధి క్యాటగిరీలు.చదువుతున్న సంవత్సరాలను బట్టి స్టైఫండ్‌లో పెంపుదల ఉంటుందని ఉత్తర్వులు జారీ చేసింది.తమకు వెల్లివే స్టైఫండ్‌ను 42శాతం పెంచాల్సిందేనని జూనియర్ డాక్టర్లు కొంత కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడబతో శుక్రవారం వారు ప్రభుత్వానికి సమ్మె నోటీసును ఇచ్చారు.ఈ నెల 25వ తేది వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని తెలిపారు.26వ తేది నుంచి ఓపి నిధులకు హాజరు కాబోమని స్పష్టం చేసారు.ప్రభుత్వం అప్పటికి స్పందించకుంటే 27వతేది నుంచి అత్యవసర సేవలు తప్ప మిగతా వైద్యసేవలన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపకార వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.దీంతో జూనియర్ డాక్టర్లు సమ్మె నోటీసును వెనక్కు తీసుకునే అవకాశం ఉంది.

## ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రణాళిక

≫తారక రామ తీర్థసాగర్ పనులు నవంబర్‌లో ప్రారంభిస్తామని అధికారులు వెల్లడిం చారు. సీఎం జగన్ ఆదేశించినట్లుగానే మహేంద్ర తనయ పనులు పునరుద్ధరణకు అన్ని రకాల చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. రూ.852 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేట్స్ చేసి త్వరలో టెండర్ ప్రక్రియను ఖరారు చేస్తామన్నారు.అవుకు టన్నెల్ పనులు కూడా పూర్తికావస్తున్నాయని పేర్కొన్నారు. ఏళ్ళ తరబడి నిర్మాణ సరిగ్గా లేక వాటా ఎత్తిపోతల పథకాల మూలన పడుతున్నాయని సమావేశంలో అధికా రులు సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్ళ వచ్చారు. అయితే వీటి నిర్వహణపై ఒక ఎస్‌ఓపిని రూపొం దించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.సంబంధిత ఎత్తిపోతల పథకాల పరిధిలో రైతులను కమిటీలు వేయాలని అధికారులకు సూచించారు.వారి పర్యవేక్షణలో ఈ ఎత్తిపోతల పథకాలు నడిచేలా తగిన ఆలోచన చేయాలన్నారు.వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మంచి విధానాలను గురించి వాటిపై కసరత్తు చేయాలన్నారు.ప్రభుత్వం నుంచి ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటుద్వారా చూడాలన్నారు.కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, నిర్వహణ రైతుల పర్యవేక్షణలో సమర్థవంతంగా నడిచేలా తగిన అవగాహన,వారికి శిక్షణ ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గోదావరి నదికి1990 తరువాత అత్యధిక వరద నీరు ఈ ఏడాది వచ్చిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.దీని వలన 136 రోజుల్లో వరద ప్రవాహం ద్వారా 6,010 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిందన్నారు.కృష్ణానది ద్వారా 1164.10 టీఎంసీల నీరు సముద్రంలోకి చేరిం దన్నారు.వంశధార ద్వారా 119.2 టీఎంసీలు, నాగావళి ద్వారా 34.8 టీఎంసీలు,పెన్నా నుంచి 92.41 టీఎంసీలు నీరు సముద్రంలోకి చేరింద న్నారు.ఫ్లగ్ కుషన్ పెట్టుకోగా రిజర్వాయర్లు అన్నింటిలో 90శాతం నీటి నిల్వను ఉంచాలన్నారు.ఈ సమావేశానికి జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు,జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశి భూ షణ్‌కుమార్, నీటి పారుదల ఈఎన్‌సి సీ నా రాయణరెడ్డితదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పాదయాత్రలో అనుమతించిన రైతులే పాల్గొనాలి

≫ పాదయాత్రను అడ్డుకుంటున్నారని,ప్రదర్శనకు పోలీసు ఇతరుల నిరసన లేకుండా అడ్డుకోవాలని కోరుతూ రైతులు హైకోర్టులో రైతులు లంచ్‌మోషన్ వేసారు.దీనిపై హైకోర్టు రెండురోజులు విచారణ జరిపింది.పిటిషనర్లు తరుపున న్యాయవాది ఉన్నం మురళీధర్ హైకోర్టులో వాదిస్తూ పాదయాత్ర రాజమహేంద్రవరంలోకి ప్రవేశించగానే అధికార పార్టీ నాయకులు అక్కడి ఎంపీ భరత్ ఆధ్వర్యంలో నిరసన తెలపాలని వివరించారు. రాళ్ళు,వాటర్ బాటిళ్ళు విసిరారని తెలిపారు.అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ప్రభుత్వం తరుపున వాదనలు వినిపిస్తూ హైకోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నవారు అడుగడుగునా న్యాయస్థానం విధించిన నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి వ్యతిరేకంగా రాజకీయంగా నినాదాలు చేస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో రైతులకన్నా బయట వారే అధికంగా ఉంటున్నారని తెలిపారు. వారంతా సంఘీభావం తెలిపేందుకు వస్తున్నారని పిర్యాదు తరుపు న్యాయవాది చేసిన వాదనతో కోర్టు ఏకీభవించలేదు.ఎందుకు అలా చేస్తున్నారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. అనుమతినిచ్చిన రైతులే పాదయాత్రలో పాల్గొనాలని ఆదేశించింది.రైతుల పాదయాత్రలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అనుమతి లేకుండా ధర్నాలు,నిరసన ప్రదర్శనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ఉత్తరాంధ్ర కోసం రాజీనామాకు సిద్ధమైన ధర్మాన

≫ద్యాటించారు. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు పంచుతూ,వికేంద్రీకరణ-సమగ్రాభివృద్దే విధానమని స్పష్టం చేసారు.మూడు ప్రాంతాలకు సమ న్యాయమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం జగన్ మంత్రి ధర్మానతో వ్యాఖ్యా నించారు.మూడు పాలనా వికేంద్రీకరణ పట్ల ఉత్తరాంధ్రాలో ప్రజల్లో మంచి ఆదరణ ఉందని సీఎం జగన్ తెలిపారు.తీవ్ర వానలో లక్ష మంది గర్జన వచ్చిన అంశాన్ని గమనిస్తే ప్రజలకు ఈ విషయంపై మరింత అవగాహన కల్పించాలని సీఎం జగన్ ధర్మానను ఆదేశించారు.మనకు ప్రజల మద్దతు ఉంది.మనం చేస్తున్న మంచి పనులకు ఆమ్మయ్యాం మొత్తం కల్పిస్తే ఉందన్నారు.సీఎం జగన్ మాట్లాడటంతో ధర్మాన రాజీనామ విషయంలో వెనక్కు తగ్గారు.

## తెలంగాణలో కొత్తగా 81 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్21:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 81 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,493 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8573 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,52,761మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,839 మంది కోలుకోగా (99.45 శాతం) శుక్రవారం 87 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 543కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 39 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 167238
2nd Prize Rs.7000/- 23592
3rd Prize Rs.3500/-
11043 17652 26942 34957 41347
45439 54802 59376 60172 70677
4th Prize Rs.200/-
1590 2469 4078 4736 4763 4776 5272
7449 7886 8481
5th Prize Rs.100/-
1873 4192 4425 5003 5232 7950 9035
9594 9669 9723
6th Prize Rs.50/-
0041 1236 2933 4614 6062 7235 8995
0065 1341 2973 4624 6100 7246 9062
0196 1636 2993 4682 6110 7405 9088
0251 1763 3078 4921 6159 7442 9243
0297 1836 3250 4955 6203 7540 9582
0387 1876 3284 4968 6251 7589 9634
0613 1938 3554 4984 6327 7632 9710
0627 2079 3609 5252 6697 7775 9771
0687 2179 3620 5284 6751 7831 9837
0710 2222 3653 5338 6804 8014 9926
0759 2281 3705 5448 6981 8226
0942 2292 3707 5496 7020 8236
1048 2468 4102 5616 7093 8278
1052 2524 4265 5647 7179 8483
1081 2697 4274 5822 7190 8837

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 292874
2nd Prize Rs.7000/- 96768
3rd Prize Rs.3500/-
19742 25346 33029 35561 46244
48265 49703 74717 96142 97446
4th Prize Rs.200/-
0050 0321 1097 1120 1991 3184 4606
5144 5657 6479
5th Prize Rs.100/-
1063 2773 3418 4265 7005 7960 7996
8473 9412 9459
6th Prize Rs.50/-
0038 1269 3051 5363 6528 7861 9321
0055 1341 3096 5364 6580 7936 9371
0061 1534 3408 5552 6697 8065 9421
0106 1579 3459 5630 6713 8100 9586
0245 2073 3639 5708 6733 8116 9738
0271 2211 4011 5863 7275 8147 9747
0425 2383 4184 6032 7322 8386 9842
0575 2425 4291 6080 7388 8606 9860
0637 2485 4435 6113 7608 8700 9917
0780 2506 4485 6131 7651 8795 9989
0792 2521 4615 6150 7761 8922
0820 2587 4906 6162 7763 8956
0989 2855 4952 6209 7765 8961
1149 2864 5126 6337 7797 9093
1175 2883 5350 6489 7839 9184

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:21/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 398769
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
08146 10053 19325 35750 48776
48800 61751 79036 86646 98664
4th Prize Rs.200/-
0996 1616 2968 3604 4666 5823 5877
7617 9683 9997
5th Prize Rs.100/-
1513 2122 3415 4565 5406 6120 6938
7010 7123 7559
6th Prize Rs.50/-
0043 1305 2429 4693 6031 7412 9104
0115 1509 2527 4771 6176 7511 9189
0383 1575 2666 4807 6291 7561 9302
0557 1589 2778 4852 6300 7780 9338
0666 1604 2977 4873 6395 7791 9394
0708 1679 3021 4880 6446 7856 9675
0788 1690 3437 4901 6520 8207 9710
0791 1836 3602 5053 6555 8213 9742
0876 1999 3948 5598 6758 8251 9833
0938 2072 3955 5627 6803 8406 9841
0986 2136 4124 5799 6805 8429
1015 2281 4157 5817 7005 8443
1135 2285 4238 5866 7077 8466
1143 2363 4449 5985 7091 8568
1267 2426 4660 6022 7229 8986

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 915826
2nd Prize Rs.7000/- 76258
3rd Prize Rs.3500/-
07765 13860 14467 34883 58136
58372 58542 82279 91816 94103
4th Prize Rs.200/-
0043 2573 3550 4852 6086 6873 6921
7911 9564 9988
5th Prize Rs.100/-
1329 2967 4740 4945 5185 5240 6271
6758 8010 8545
6th Prize Rs.50/-
0033 1801 3468 4855 6429 7510 9115
0084 1979 3557 4856 6440 7526 9170
0175 2002 3564 4890 6622 7587 9214
0300 2210 3595 4980 6754 7881 9383
0669 2366 3619 5002 6776 8105 9436
0670 2377 3824 5104 6798 8115 9530
0834 2600 3995 5310 6814 8193 9741
0971 2841 4133 5370 6874 8337 9812
0973 2935 4262 5481 6949 8409 9817
1078 3124 4339 5591 7083 8490 9847
1242 3194 4518 5961 7127 8540
1323 3292 4744 6000 7285 8770
1333 3382 4770 6119 7307 8834
1739 3418 4828 6209 7338 8905
1744 3421 4846 6294 7357 9076

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 588183
2nd Prize Rs.7000/- 82752
3rd Prize Rs.3500/-
06568 22861 34958 42097 55640
59292 74663 82265 83075 99671
4th Prize Rs.200/-
0070 0451 1308 2051 2360 2457 2518
4054 5677 9336
5th Prize Rs.100/-
0297 0376 1352 3469 3931 6347 6434
6439 8319 8644
6th Prize Rs.50/-
0151 1433 2904 4189 5436 7195 8848
0264 1567 3028 4254 5573 7354 8927
0293 1834 3138 4296 5608 7431 9023
0444 1871 3271 4448 5645 7749 9107
0523 1925 3301 4496 6037 7750 9166
0666 2020 3332 4600 6048 7766 9658
0687 2064 3401 4701 6050 8005 9732
0717 2190 3491 4729 6243 8279 9782
0905 2384 3551 4747 6376 8341 9849
0943 2414 3627 4757 6684 8481 9939
1160 2420 3682 4791 6695 8512
1235 2483 4006 4825 6866 8601
1346 2739 4084 5224 6948 8818
1347 2841 4100 5374 7036 8828
1395 2901 4122 5415 7147 8840

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 549612
2nd Prize Rs.7000/- 47865
3rd Prize Rs.3500/-
05857 07095 15947 44646 46001
47384 67030 74418 85683 93859
4th Prize Rs.200/-
0420 3973 4543 5377 5775 5911 5968
6020 6818 9743
5th Prize Rs.100/-
1618 2181 2664 3208 3921 4186 4793
6623 6794 7601
6th Prize Rs.50/-
0037 2058 3355 4324 5747 7050 8564
0096 2107 3404 4447 5805 7105 9124
0257 2126 3494 4453 5818 7220 9400
0770 2273 3571 4465 6063 7266 9410
0858 2353 3653 4503 6070 7349 9502
1081 2504 3705 4667 6077 7391 9686
1136 2541 3726 4768 6214 7409 9699
1428 2602 3742 4855 6228 7447 9738
1514 2749 3744 5040 6237 7524 9786
1552 2865 3778 5124 6419 7554 9873
1634 2881 3780 5266 6444 7690
1732 3159 3962 5336 6538 7886
1817 3165 4133 5387 6588 7980
1832 3197 4252 5582 6944 7991
2012 3213 4273 5595 7011 8366

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 759803
2nd Prize Rs.7000/- 87967
3rd Prize Rs.3500/-
13956 14579 21715 31716 41107
54763 76398 82175 97772 98049
4th Prize Rs.200/-
0258 2552 4267 5344 6785 7275 7992
8140 8570 9564
5th Prize Rs.100/-
0271 1492 3151 4576 4718 4902 4930
5730 7437 9608
6th Prize Rs.50/-
0247 1276 3176 4334 5492 7124 8230
0461 1289 3441 4361 5602 7246 8709
0531 1293 3445 4627 5731 7367 8734
0622 1339 3497 4658 5959 7491 8962
0632 1361 3515 4667 6067 7539 9482
0641 1387 3571 4805 6140 7559 9535
0669 1480 3639 4814 6249 7605 9707
0713 1530 3709 4828 6285 7687 9760
0720 1791 3749 4903 6323 7709 9862
0782 1891 3840 4967 6412 7780 9866
0965 2017 3970 5087 6476 7798
1082 2627 4085 5176 6561 7813
1120 2737 4127 5263 6587 7840
1240 2941 4227 5268 6687 7877
1264 3155 4330 5417 6699 8081

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 921109
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
18703 28805 37530 44852 47077
55748 75156 89807 89903 98716
4th Prize Rs.200/-
1136 1470 1957 2746 2823 2854 4083
5503 6831 8951
5th Prize Rs.100/-
0811 2832 3755 3824 6768 7422 7598
7730 8374 9561
6th Prize Rs.50/-
0132 1616 3137 4618 5876 7431 9492
0272 1624 3243 4637 5913 7516 9548
0349 1712 3411 4686 5929 7593 9813
0533 1854 3453 4739 5979 7613 9823
0536 2035 3574 4763 6104 7746 9917
0548 2355 3657 4946 6207 7828 9921
0589 2433 3742 5022 6358 7919 9923
0596 2519 3830 5146 6374 7999 9977
0684 2535 3984 5205 6447 8077 9979
0732 2562 4181 5296 7016 8334 9992
0819 2608 4195 5370 7196 8561
0959 2646 4256 5401 7250 8685
1016 2730 4263 5500 7306 8697
1063 2812 4386 5675 7338 9448
1164 2870 4421 5805 7362 9450

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 524311
2nd Prize Rs.7000/- 43719
3rd Prize Rs.3500/-
02128 14952 22216 35679 36065
45345 45819 53466 92250 96747
4th Prize Rs.200/-
1260 2041 2108 2387 2828 2872 4963
5878 7076 7671
5th Prize Rs.100/-
1264 1403 1559 1809 1850 4401 4517
4755 5834 6767
6th Prize Rs.50/-
0013 1492 2502 3404 4980 6588 8945
0149 1514 2528 3499 5332 7066 9003
0233 1612 2562 3537 5565 7085 9152
0264 1726 2586 3645 5643 7499 9228
0534 1763 2595 3856 5674 7522 9245
0703 1830 2601 3874 5707 7556 9634
0713 1838 2621 3928 5715 7598 9747
1003 1956 2623 4173 5717 7610 9902
1084 1962 2714 4338 5850 7825 9907
1108 1997 2915 4363 6071 7868 9919
1338 2182 2943 4440 6255 8068
1417 2206 3111 4628 6357 8273
1448 2283 3162 4728 6429 8409
1456 2391 3271 4777 6548 8653
1487 2396 3304 4842 6584 8658

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 635609
2nd Prize Rs.7000/- 75111
3rd Prize Rs.3500/-
03579 07119 27892 41357 44101
50314 57698 61553 81570 84276
4th Prize Rs.200/-
0661 0675 2133 4405 4557 5772 6002
7947 8458 9768
5th Prize Rs.100/-
0392 1096 3383 4973 6550 6867 7466
7696 8599 8829
6th Prize Rs.50/-
0086 1735 3279 4466 6327 7838 9303
0234 1930 3394 4471 6398 7896 9480
0529 1936 3415 4865 6526 7976 9548
0758 1995 3421 5100 6960 8081 9561
1141 2356 3465 5151 6990 8342 9653
1300 2375 3494 5190 7093 8433 9697
1329 2600 3511 5543 7157 8580 9716
1399 2629 3529 5592 7210 8709 9762
1454 2669 3575 5696 7216 8784 9933
1530 3134 3626 5815 7246 8828 9983
1580 3188 3772 5832 7439 8849
1596 3232 3849 6065 7448 8877
1684 3238 4155 6067 7598 9084
1692 3246 4242 6120 7622 9140
1733 3258 4255 6197 7688 9300

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 843928
2nd Prize Rs.7000/- 54626
3rd Prize Rs.3500/-
19637 21346 21522 32225 43427
54101 65326 76528 87704 98902
4th Prize Rs.200/-
1741 2028 2307 2738 4028 4396 4723
5856 7014 8869
5th Prize Rs.100/-
0562 0573 3066 3742 4011 4269 4783
5233 5905 7072
6th Prize Rs.50/-
0201 2254 3644 4990 6044 7573 9043
0280 2262 3655 5143 6070 7766 9406
0452 2316 3872 5172 6112 7793 9429
0609 2449 3900 5203 6443 7929 9477
0631 2830 3938 5371 6481 8002 9502
0703 2887 3993 5392 6564 8042 9716
0772 2917 3997 5476 6645 8065 9735
0842 3185 4043 5501 7062 8146 9750
0994 3188 4231 5589 7110 8383 9950
1393 3224 4420 5732 7194 8495 9987
1636 3279 4559 5754 7248 8531
1641 3448 4602 5761 7370 8578
1845 3451 4624 5787 7372 8811
1986 3534 4695 5842 7376 8915
2110 3541 4969 5989 7526 9024

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 697684
2nd Prize Rs.7000/- 31595
3rd Prize Rs.3500/-
18740 29471 31103 42302 53177
53861 64780 75600 86231 97249
4th Prize Rs.200/-
1424 2155 2261 2309 3712 5075 6038
7094 8178 9909
5th Prize Rs.100/-
1892 2981 3138 3237 3612 4063 4837
7688 7821 8886
6th Prize Rs.50/-
0072 1504 2856 4883 6049 7820 9308
0098 1769 2944 4932 6066 7931 9338
0626 1878 2965 5125 6087 7938 9346
0726 1911 3277 5218 6478 7942 9359
0772 1926 3408 5336 6526 7961 9511
0969 1950 3514 5342 6963 8082 9579
1036 2163 3729 5465 6975 8259 9672
1041 2203 3971 5513 7036 8279 9890
1091 2222 3977 5586 7070 8572 9925
1219 2325 4125 5686 7275 8666 9984
1240 2346 4312 5722 7384 8840
1304 2553 4325 5789 7437 8917
1322 2819 4681 5832 7589 8920
1361 2826 4765 5966 7614 9021
1450 2828 4866 5993 7670 9027



## సిఎం జగన్‌ను కలిసిన తూర్పు నావికా దళాధికారులు

**విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. అనంతరం సీఎంకు వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు జ్ఞాపికను అందజేశారు. వైస్ అడ్మిరల్‌తో పాటు సీఎం జగన్‌ను కలిసిన వారిలో పలువురు నావికా దళ అధికారులు కూడా వున్నారు.

## దేవ భూమిలో ప్రధాని మోడీ

≫ఆహ్వానించారు. తర్వాత ఆయన కేదార్‌నాథ్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిగురు శంకరాచార్యుల సమాధి స్థల్‌ను సందర్శించారు. 9.7 కిలోమీటర్ల పొడవైన గౌరీకుండ్, కేదార్‌నాథ్ రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అక్కడ కూలీలతో ముచ్చటించారు. మధ్యాహ్నం కల్లా బద్రినాథ్‌కు చేరుకోనున్నారు.

**శంకరాచార్య సమాధి సందర్శన**

ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ రాక సందర్భంగా కేదార్ నాథ్ ఆలయంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లోని ఆదిగురువు శంకరాచార్య సమాధిని సందర్శించారు. ఇక్కడ శంకరాచార్యుడి భారీ ప్రతిమ ఉంది. దాని ముందు నిలబడి ప్రధాని ప్రార్థన చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో కేదార్‌నాథ్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోడీ, శంకరాచార్య సమాధి వద్ద ఉన్న ప్రత్యేక దుస్తుల్లోనే కనిపించారు. మోడీ తన టూర్‌లో కేవలం ఒక్కరే ఆలయాలను సందర్శిస్తున్నారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పథకాల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించారు. స్వయంగా వాహనం నడుపుతూ మందాకిని అష్థపథ్, సరస్వతీ అష్థపథ్ పనుల్ని పరిశీలించారు. అధికారులు అక్కడ పనులు జరుగుతున్న తీరును ప్రధానికి వివరించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రధాని మోడీ ఆదేశాలు ఇచ్చారు.

## జోడో యాత్రకు బ్రేక్

≫ కొనసాగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 96 కిలో మీటర్లకు పైగా కొనసాగిన భారత్ జోడో యాత్ర శుక్రవారం తిరిగి రాయచూర్ వద్ద కర్ణాటక లోకి అడుగుపెట్టింది. మూడు రోజులపాటు ఎపిలో కొనసాగిన యాత్రలో స్థానిక నేతలు రాహుల్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాహుల్ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలోని రాయచూరు జిల్లాలో ప్రజలు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డికె శివకుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. కాగా, భారత్ జోడో యాత్ర ఈ నెల 23న తెలంగాణలోకి ప్రవేశిస్తుం దని పార్టీ వర్గాల సమాచారం.

**26న అధ్యక్షుడిగా ఖర్గే ప్రమాణం**

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున్‌ఖర్గే ఈ నెల 26న బాధ్యతలు చేపట్ట నున్నారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొననున్నట్లు సమాచారం. భారత్ జోడో యాత్రను మధ్యలో వదిలేసి మొదటిసారిగా రాహుల్ బయటకు వెళ్లనున్నారు.

## వారం - వర్జ్యం

**22-10-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
ద్వాదశి మ.03-43; పుబ్బ మ.12-40
వర్జ్యం రా.08-13 ల 09-53
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాల సమస్యలు పరిష్కారం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సాహస నిర్ణయాలు తీసుకుం టారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. ఊహించని సంఘటనలు ఎదురవుతాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. వృధా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**ధనుస్సు:** ఉద్యోగంలో పనివత్తిడి అధికం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. వాహన యోగం.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. పెట్టుబడులు వాయిదా వేయటం ఉత్తమం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## మూడు రాజధానులతోనే అభివృద్ధి

≫ కోరారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ గత నెలలో సెప్టెంబర్ 27న నాన్ పొలిటికల్ జేఏసీ మీటింగ్లో ప్రకటించిన ఆదేశాల మేరకు ఈ సమావేశం జరుగుతుందని ఎలక్షన్లో రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలని సీఎం అన్నారని, అమరావతిలో పెట్టుబడులు పెట్టిన పెత్తందారులు ఆటలు సాగవని ఈ ప్రాంత ప్రజలు తరిమితరిమి కొడతారని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ని ప్రజలను రెచ్చగొట్టే విధంగా అక్కడ నాయకుడు మాట్లాడుతున్నాడని కాళ్ళు విరిగిపోయాయని విమర్శించారని జాయింట్ యాక్షన్ కమిటీ వేదిక చెబుతున్నాను, పాదయాత్ర ఆపివేసి వెనక్కి వెళ్ళిపోవాలని రైతులను కోరుకుంటున్నానని అన్నారు. దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా ఐదు సంవత్సరాలు పరిపాలిస్తుందని ఆ సమయంలో కొంతమంది చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని మరి కొంతమంది కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు తీసుకుంటారని చారిత్రాత్మక నిర్ణయాలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటే కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు చంద్రబాబు నాయుడు తీసుకున్నడని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 13 జిల్లాలు 26 జిల్లాలు చేశారని అమరావతి పాదయాత్రకు వస్తున్న రైతులను జిల్లా ఎంట్రన్సలో శాంతియుతంగా బ్లాక్ బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేయాలని పాదయాత్ర జరుగుతున్న ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంధు ప్రకటించాలని స్కూల్, ఆఫీసులు, షాపులు మూసివేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ త్వరలో జిల్లా అంతా ప్రణాళిక రూపొందిస్తామని, మానవహారం, మీటింగులు, రూట్ వ్యాప్ తయారు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## కొండపై ఇక ఉచిత విద్యుత్ బస్సులు!

≫ ప్రతిరోజూ తెల్లవారు జామున 2గంటల నుంచి రాత్రి 11గంటల వరకు కొండపై పలు ప్రాంతాలకు "ఎ","బి"రూట్‌ల ప్రకా రం నడుస్తున్నాయి. రోజుకు సరాసరి 40వేలమంది వరకు భక్తులను అన్నిచోట్లకు చేరవేస్తున్నాయి. ముఖ్యంగా సిఆర్ఓ కార్యాలయం వద్ద నుంచి ఎఎన్‌సి, జిఎన్‌సి, హెచ్‌విసి, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్ఎంసి, గోకులం అతిథిగృహం, ఎంబిసి, ఏటిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, పాపవినాశనం మార్గం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, శ్రీవారి ఆలయం సమీపంలోని రాంభగీచా అతిథి గృహాల ప్రాంతం, నందకం, కౌస్తుభం తదితర ప్రాంతాలకు భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. కాలుష్యనివారణ చర్యలు కూడా ఈ బస్సులు పాటించేలా టిటిడి చర్యలు తీసుకుంది. దేశంలోనే మరే ఇతర ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో భక్తులకు కల్పించని విధంగా ఏడుకొండలపై తిరుమలక్షేత్రంలో భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తుండటంలో టిటిడి అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇందుకు ధర్మరథాలు ఉపయోగం ఎంతైనా ఉంది. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ ఉచిత బస్సులను పూర్తిగా విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురావడానికి టిటిడి పాలకమండలి కార్యాచరణ రూపొందించింది. దీనికి తగ్గట్లు అవసరమైన ప్రణాళికలు కూడా రూపొందించారు.

-కాలుష్యరహిత ఏడుకొండలకే ప్రాధాన్యత!:

శేషాచలంఅటవీప్రాంతంలో ఏడుకొండల్లో వెలసిన తిరుమలక్షేత్రం కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పదేళ్ళ క్రిందటే ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగానే కొండపై వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారీ, ప్లాస్టిక్ వినియోగం నిషేధంవంటివి అమలుచేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రంగా తిరుమల ఉండటం, రోజువారీగా దేశవిదేశాల నుంచి లక్షమందివరకు భక్తులు వస్తుండటంతో కాలుష్యరహితంగా ఉండేలా చూడాలని పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా సూచించారు. ఇందుకోసం ఇప్పటికే టిటిడి డీజిల్‌తో నడిచే వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి ప్రవేశపెట్టారు. ఆర్టీసి కూడా తిరుమల-తిరుపతి మధ్య తొలుత 10బస్సులను విద్యుత్‌వి తీసుకువచ్చి విజయవంతంగా ప్రయాణీకులతో తిరుగుతున్నాయి. ఇప్పుడు కొండపై ఉచిత ధర్మరథాల బస్సులను పూర్తిగా విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ విషయంపై శుక్రవారం ఒలెక్ట్రా సంస్థ అధినేత కృష్ణారెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సిఎండి ప్రదీప్, ఆర్టీసి ఇడి గోపీనాథరెడ్డి,తిరుమల ఆర్టీసి డిపో మేనేజర్ విశ్వనాథ్ సుదీర్ఘంగా చర్చించారు. 10బస్సులు విరాళంగా ఇచ్చేందుకు, ప్రయాణీకులైన భక్తులను తరలించేందుకు సహకారం అందిస్తున్నారు. ప్రయోగాత్మకంగా ఉచిత విద్యుత్ బస్సును తిరుమలలో అన్నమయ్యభవనం నుంచి లేపాక్షి కూడలి వరకు నడిపి అధికారులు,టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రయాణించారు. త్వరలోనే ఏడుకొంలపై ధర్మరథాలు స్థానంలో ఉచిత విద్యుత్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. అంతేగాక తిరుమల-తిరుపతి మధ్యనడిచే ట్యాక్సీ వాహనాలు, అద్దె వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి తీసుకురావడానికి ఆయా వాహనాల యజమానులకు అవసరమైన బ్యాంకు రుణాలు ఇప్పించి మార్పులు చేసే దిశగా కూడా టిటిడి చర్యలకు ఉపక్రమించనుంది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.21 కోట్లు
మరణాలు-65.80 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2114
మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 81
మృతులు -0






శుక్రవారం రాహుల్‌గాంధీకి వినతిపత్రం అందిస్తున్న ఆర్‌ఏవిఎఫ్ నాయకులు, మహిళా అభిమానులతో రాహుల్

# జోడో యాత్రకు ప్రజల నీరాజనాలు

## ● మహిళా అభిమానుల గృహంలో అల్పాహారం ● తుంగభద్ర నది మీదుగా కర్ణాటకలోకి ప్రవేశం

**మంత్రాలయం,అక్టోబర్ 21,ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర శుక్రవారం మంత్రాలయం మండలంలో కొనసాగింది. మంత్రాలయం నుండి చెట్నహళ్ళి,మాధవరం మీదుగా కర్ణాటకలోకి ప్రవేశించారు. ఈ పాదయాత్రలో రాహుల్ గాంధీకి స్థానిక ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు,పురుషులు,యువకులు రాహుల్‌గాంధీతో కలిసి పాదయాత్ర చేశారు.రాహుల్‌గాంధీ పాదయాత్ర సం దర్భంగా ఆర్‌ఏవిఎఫ్ నాయకలు విభజన హామీలు, శ్రీబాగ్ ఒప్పందంపై కర్నూలులో పూర్తిస్తాయి రాజధానిని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహంలో రాహుల్‌గాంధీ అల్పాహారం సేవించారు.

మాధవరంలోని తుంగభద్ర నదివంతెనపై నుండి రాహుల్‌గాంధీని పాదయాత్రతో కర్ణాటకలోకి వెళ్ళారు.రాహుల్‌గాంధీని తిలకించడానికి ప్రజలు మేడలు, మిద్దెలపై ఎక్కి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరాం రమేష్, తులసిరెడ్డి,ఏపిసిసి అధ్యక్షులు శైలజానాథ్,మంత్రాలయం ఇంఛార్జ్ బాబురావు, జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు తదితరులు ఉన్నారు.



## తిరుపతిలో డేటా కేంద్రం, అధునాతన ప్లానిటోరియం

### కేంద్రమంత్రి నిర్మలకు తిరుపతి ఎంపి గురుమూర్తి వినతి

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం, స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో ఖగోళ గమనం, ఖగోళ అధ్యయనం సంబంధిత ప్రయోజనాలు వాటి శిక్షణకు తిరుపతిలో అధునాతన సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం ప్లానిటోరియం ఏర్పాటు చేయాలని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి కోరారు. ప్రపంచం డిజిటల్ పరివర్తనలో ఉన్న ఈ సమయంలో, దాదాపు అన్ని రంగాల్లో డిజిటల్ సాంకేతికతను సమగ్రపరచడం, సేవలను నవీకరించడంలో ,కొత్త పద్ధతులు ప్రవేశ పెట్టే సమయంలో త్వరితగతిన చర్య తీసుకోవడంలో డిజిటల్ డేటా ప్రధాన పాత్ర పోషిస్తుందని ఎంపి గురుమూర్తి వివరించారు. మూడురోజుల తిరుమల పర్యటనలో భాగంగా తిరుమలలో ఉన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను శుక్రవారం ఉదయం తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కలిశారు. తిరుపతినగరంలో ఇది వరకే ఉన్న ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్లానిటోరియంను సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం అధునిక సాంకేతికతతో ఆధునీకరించడం, ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలోనే అందుబాటులో ఉన్న స్థలంలో కొత్త ప్లానిటోరియం ఏర్పాటు చేయవచ్చని కేంద్రమంత్రికి వివరించారు. ఆర్థికమంత్రిత్వ శాఖకు మద్దతునివ్వడానికి ,మన దేశంలో జరుగుతున్న మార్పులకు మద్దతు ఇవ్వడానికి కీలకమైన ఎకనామిక్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌ను అమలుచేయడానికి భారతదేశానికి డేటా ఆధారిత ఇన్‌స్టిట్యూట్ అవసరం ఉందని అన్నారు. రెండు అత్యంత ముఖ్యమైన రంగాలకు సంబంధించిన డేటా సెంటర్, ప్లానిటోరి యం తిరుపతిలో స్థాపించి తిరుపతి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించా లని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.

# దీపాల వెలిగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు: ఇఒ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ప్రముఖ శైవ క్షేత్రంగాను, పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తిక మాసం మహిళ మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుటకు ప్రత్యేక స్థానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు శుక్రవారం తెలిపారు.ఈ మేరకు గతంలో దీపాలు వెలిగించుటకు కేటాయించిన శివయ్య గోపురం, రంగుల గోపురం మధ్య స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ కార్తీక మాసం శివయ్య సన్నిధిలో దీపాలు వెలిగిస్తే శుభం అనే భావం ఉంది.ఈ మేరకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దీపాల వెలిగింపు సమస్యగా మారింది. నాలుగైదు సంవత్సరాల ముందు వరకు దీపాలను ఆలయం ప్రాకారం లోపల వెలిగించే వారు.అయితే కాలుష్యం ఆలయం మసిబారిపోతుందనే భావంతో దీపాలను ప్రాకారం బయట ఏర్పాటు చేస్తున్నారు. కొంత కాలం



ఇఓ వికె సాగర్‌బాబు

ప్రస్తుతం సప్త గోకులం ఏర్పాటు చేసిన చోట వెలిగించేవారని రికార్డుల్లో ఉందని ఇఓ వివరించారు.

**ప్రత్యేక స్థలం:** కార్తీక మాసం ప్రతి రోజూ, ప్రత్యేకంగా సోమవారం దీపాలు వెలిగించాలనే లక్ష్యం మహిళల్లో ఉంటుందని వివరించారు. ఈ మేరకు స్థానిక భక్తులతో పాటు, చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన మహిళలు వస్తుంటారు. కాబట్టి మహిళ మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు.స్థానిక మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.అంతేకాక నేతిని ఏర్పాటు చేస్తామని మంచినూనెను అనుమతించే విధంగా ధర్మకర్తల మండలితోనూ, స్థానిక శాసనసభ్యునితో చర్చిస్తామని ఇఓ వివరించారు. కార్తీక మాసం ఏ ఒక్కరు అసంతృప్తి చెందకుండా దర్శనం చేసుకునేందుకు స్థానిక మహిళా భక్తులకు అవకాశం కల్పిస్తామని ఇఓ వివరించారు.

**పార్కింగ్ అప్పగిస్తాం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొంత కాలంగా దేవస్థానమే పార్కింగ్‌ను నిర్వహిస్తుంది. కరోనా కాలంలో పాడుకున్న కాంట్రాక్టర్ తనకు నష్టం వచ్చిందని కోర్టును ఆశ్రయించటం వల్ల ఈ సమస్యను పరిష్కరించి ఇటీవల కార్‌పార్కింగ్‌కు టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్‌ను ఫిక్స్ చేసామన్నారు. అయితే దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి అనుమతి లభించిన వెంటనే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామని ఇఓ వివరించారు. కార్‌పార్కింగ్‌ను రూ.1.06కోట్లు దేవస్థానంకు ఆదాయం వచ్చిందన్నారు.

**మున్సిపాలిటికి ఎందుకివ్వాలి?:** శ్రీకాళహస్తీశ్వరాలయం, మున్సి పాలిటి గతంలో కలసి పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారని దేవస్థానంకు స్థలాలు లేనందువల్ల మున్సిపల్ స్థలాల్లో పార్కింగ్ చేయటం వల్ల 2004 నుంచి వారికి దేవస్థానం రూ.30లక్షలు చెల్లించే వారని ఇఓ సాగర్‌బాబు తెలిపారు.అయితే 2017లో అప్పటి ఇఓ భ్రమరాంబ ఇక్కడ దేవస్థానం మాస్టర్‌ప్లాన్ అమలుకు రూ.100కోట్లు వెచ్చించి స్థలం సేకరించారని తమ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసుకుంటున్నాము కాబట్టి ఎందుకు చెల్లించాలని నివేదికలు సిద్ధం చేసి దేవాదాయశాఖ కమిషనర్‌కు పంపారని కాబట్టి చెల్లించలేదని వివరించారు.



## 24న దీపావళి ఆస్థానం: ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 24వతేదీ (ఎల్లుండి)సోమవారం"దీపావళి ఆస్థానం"శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళిరోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీదేవి భూదేవిలతో కలసి మలయప్పస్వామి ఘంటామండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాలత వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతారు. దీపావళి ఆస్థానం సందర్భంగా 24న ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దుచేసింది.

## 25న తిరుమల ఆలయం 12గంటలు మూసివేత

### 24,25న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యాన్ని ఈనెల 25వతేదీ మంగళవారం 12గంటలు పాటు నిరవధికంగా మూసి వేస్తున్నారు. 25వ తేదీ అమవాస్య సూర్యగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేస్తున్న టిటిడి ఆ రోజు అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, ఆర్జితసేవలను రదుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతించనున్నారు.



25వతేదీ మంగళవారం సాయంత్రం 5.11గంటల నుంచి రాత్రి 6.27 గంటల వరకు సూర్యగ్రహణం ప్రభావం ఉం టుంది. ఈ కారణంగా ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయ తలుపులు మూసివేస్తారు. సాధారణంగా గ్రహణం రోజు ల్లో గ్రహణం తొలగిపోయే వరకు వంట చేయరు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొం డ వెంగమాంబ అన్నప్రసాద భవనం,వైకుంఠం క్యూకాంప్లెక్స్, ఇతర ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణఉండదు. భక్తులు 25వతేదీ గ్రహణం సమయంలో ఆలయాన్ని మూసివేస్తున్న విషయం తెలుసుకుని తిరుమలయాత్రను రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఈ కారణంగా సోమవారం విఐపి బ్రేక్ దర్శనం రద్దు చేయ డంతో 23వతేదీ ఆదివారం సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. 25న సూర్యగ్రహణం కారణంగా విఐపి దర్శనాలు రద్దుతో 24న కూడా సిపార్సులేఖలు తీసుకో బడవని టిటిడి తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని తెలుసుకుని తమ తిరుమల యాత్రను బుక్ చేసుకోవాలని కోరారు.

## ఎఎన్‌యులో అతిథి అధ్యాపకులకు వరాలు




మాట్లాడుతున్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు21, ప్రభాత వార్త:** వర్సి టీలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు వర్సిటీ త్వరలో తీపికబురు చెప్పనుంది. ఎన్నో ఏళ్ళుగా అతిథి అధ్యాపకుడు అనే హోదా మార్చాలని చేస్తున్న అభ్యర్థనలను ప్రస్తుత వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పరిగణ లోకి తీసుకున్నారు. త్వరలోనే అతిథి అధ్యాపకుల హోదాను మార్చేందుకు చర్యలు తీసుకుంటామని వీసి హామీ ఇచ్చారు. శుక్రవారం వర్సిటీలోని అతిథి అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వీరు ఇతర యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అతిథి అధ్యాపకుడు అనే పదానికి గుర్తింపు ఇవ్వడంలేదని పలువురు తనదృష్టికి తెచ్చారని, వారి భవిష్యత్ దృష్ట్యా వర్సిటీ నిర్ణయం తీసుకుం టుందన్నారు. అలాగే వారికి తగిన వేతనాలు కూడా పెంచే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేశారు. పెద్దపెద్ద యూనివర్సిటీలలో పోస్టులకు దరఖా స్తులు చేసుకోవచ్చునని, కేంద్రీయ యూనివర్సిటీలలో జరుగబోతున్న టీచింగ్ పోస్టులకు కూడా సిద్ధపడాలని సూచించారు. ముఖ్యంగా అతిథి అధ్యాపకులు అనవసర విషయాలజోలికి వెళ్ళకుండ బోదనపై దృష్టి సారించాలని, ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలని అందుకు తగిన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరు విద్యార్థులతో తత్స బంధాలు కలిగి స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వర్సిటీ నియమ నిబంధనల ప్రకారం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోదని హెచ్చరికలు జారీచేశారు. వర్సిటీ త్వరలో నాక్ రీఅక్రిడిటేషన్‌కు వెళ్ళనుందని దానికి అతిథి అధ్యాపకులంతా తమవంతు సహకారం అందించాలన్నారు. వర్సిటీకి ఉన్నత స్థానం వస్తే అది వర్సిటీ కుటుంబం మొత్తానికి వచ్చే గుర్తింపుగా పేర్కొన్నారు. అటువంటి గుర్తింపులతో సమాజంలో వర్సిటీపై మంచి ప్రభావం చూపుతాయని అన్నారు. ముందుగా రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి మాట్లాడుతూ చాలా మంది అతిథి అధ్యాపకులు సమయపాలన పాటించ డంలేదని ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఆర్ట్స్, సైన్స్,ఇంజనీరింగ్ ఆర్కిటెక్చర్ కళాశాలల అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

## గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్లమధ్య పూర్తైన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కీలకమైన సెక్షన్‌లో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేరాయలసీమ, తీర ప్రాంతంతోపాటు దక్షిణాధి ప్రాంతాలను కలిపి అత్యంత కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గజ్జెలకొండ-తర్లపాడు రైల్వే స్టేషన్ల మధ్య 25 కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గంలో పనులు పూర్తయ్యాయి. ప్రారంభంలో మీటర్ గేజ్ రైలు మార్గంలో రైలు రవాణా వ్యవస్థ ఉండగా, యూనిగేజీ ప్రాజెక్టులో భాగంగా 1997 జులై 05 నుంచి ఈ రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చారు. 405 కిలోమీటర్ల ఈ మార్గంలో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం పనులను చేపట్టేందుకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3,887 కోట్ల రూపాయల నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది. దీంతో ఇప్పటి వరకు నల్లప్పాడు-సాతలూరుల మధ్య 32 కిలోమీటర్లు , మద్దికెర-పెండేకల్లు-ద్రోణాచలంల మధ్య 58 కి.మీలు, గజ్జెలకొండ-గుండ్లకమ్మల మధ్య 37



గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్ల మధ్య పూర్తైన డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం

కి.మీ.లు వెరసి ఈ మార్గంలో ఇప్పటి వరకు మొత్తం 152 కిలోమీటర్ల మేరా డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాం పనులు పూర్తయ్యాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గజ్జెలకొండలో 51 రూట్లతో కూడిన ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ విధానంతో, మర్కాపురంలో 42 రూట్లలో, తర్లుపాడులో 40 రూట్లతోపాటు గజ్జెలకొండలో యార్డు పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో ఈ వర్గంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్‌రాయ్ ఈ మార్గంలో ప్రారంభంలో 90 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేందుకు అనుమతించారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

### డిఆర్‌సి సమావేశంలో పురపాలక శాఖ మంత్రి ఆది మూలపు సురేష్

**కడప, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటి వని పురపాలక శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్ పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో కలెక్టర్ విజయరామరాజు అధ్యక్షతన అన్ని శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో జిల్లా స్థాయి సమీక్ష కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్, ఉప ముఖ్య మంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ ఒక వైపు సంక్షేమ పథకాలను, మరోవైపు అభివృద్ధిని సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందిస్తూ ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని రెండు సంవత్సరాల పాటు కరోనా సమయంలో విపత్తును అధిగమించి భవిష్యత్‌లో



ముఖ్యమంత్రి ఆలోచన విధానాన్ని అందుకొని జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందేల చర్యలు తీసుకున్నామన్నారు. జడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన, ప్రభుత్వ ఉద్దేశాలను అర్ధం చేసుకొని ప్రజల సమస్యల పట్ల అవగాహన కల్పించుకొని వాటిని పరిష్కరిస్తే ప్రజలకు మేలు చేయగలుగుతామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాదరణ వర్షపాతం నమోదైందని, పై ప్రాంతాల్లో కురిన వర్షాలకు జిల్లాలో నీటి మట్టం పూర్తి స్థాయిలో పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీలు, రామచంద్రయ్య, శివనాథరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సుధా, రవీంద్రనాథరెడ్డి, ఆపా ్కబ్ చైర్ పర్సన్ మల్లేల ఝాన్సిరాణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ శివప్రసాద్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ సాయి కాంత్ వర్మ, నగర కమిషనర్ జిఎస్ఎస్ ప్రవీన్ చంద్, డిఆర్ఓ గంగాధర్‌గౌడు, కడప, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నాడు-నేడు పనుల నిర్వహణపై హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మురళి

## నాడు-నేడు పనులపై రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ మురళి అసంతృప్తి

**ఎ కొండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త :**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నాడునేడు మనబడి ప్రోగ్రాంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ.39 లక్షల నిధులతో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల డొల్లతనంపై ఫిర్యాదులు అందడంతో

# పామాయిల్ టన్నుకు రూ.19,500లు ధర నిర్ణయించాలి

### జిల్లా పామాయిల్ రైతుల డిమాండ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:**రాష్ట్రంలో ప్రధాన వాణిజ్య పంట అయిన పామాయిల్ పంటకు టన్నుకు ధర నెల నెలకు దారుణంగా తగ్గిపోవడంతో రాష్ట్రంలోని పామాయిల్ రైతాంగం ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పూర్వపు 13 జిల్లాల్లో 1.75లక్షల హెక్టార్లలో పామాయిల్ పంట పండుతుంది. ఇందులో ప్రధానంగా పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోనే 75 వేల హెక్టార్లలో పంటను పండిస్తున్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలోని నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీలో టన్నుకు రూ.13వేలకు మించి ధర రావడం లేదని ఆందోళణ చెందుతున్నారు. నవంబరు 21 నుంఇచ అక్టోబరు 22వ తేది వరకు ల పామాయిల్ పంట ధరను పరిశీలిస్తే రైతు ఎంత నష్టపోతున్నారో తెలుస్తోంది. గత ఏడాది నవంబరులో టన్నుకు రూ.17,832లు ఉంటే, డిసెంబరు, జనవరి వరకు రూ.17,467లు ధర పలికింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రూ.19,713లతో పెరుగుతూ మే 22వ తేటి నాటికి రూ.23,369లకు చేరుకుంది. తిరిగి జూన్ నుంచి ధర తగ్గుముఖం పట్టింది. జూన్‌లో రూ.20,453లు ఉండగా, సెప్టెంబరు నాటికి రూ.13,060లకు దారుణంగా పడిపోవడంతో రైతులు



ఆందోళన చెందుతున్నారు. మే నెలలో అత్యధిక ధర రూ.23,369లు ఉండగా, సెప్టెంబరు నెలాఖరుకు రూ.13,060లకు దారుణంగా పడిపోవడంతో రైతాంగానికి టన్నుకు రూ.10,309లు నష్టపోతున్నారు. అక్టోబరు నెలలో కూడా ఇదే ధర కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో సరాసరి ధర రూ.18,856లు, తెలంగాణలో రూ.19,238లు ఉంది. దీంతో పామాయిల్ రైతాంగం ధర విపరీతంగా పడిపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో విలవిల్లాడిపోతున్నారు. దీంతో ఏలూరు జిల్లా టి.నర్సాపురంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నవభారత్ జోన్‌లోని తొమ్మిది మండలాల పామాయిల్ రైతులు సమావేశాన్ని ఏర్పాటు చేశాఉ. ప్రధానంగా టన్నుకు కనీస మద్దతు ధర రూ.19,500లకు తగ్గకుండా ఫ్యాక్టరీ కొనుగోలు చేసేలా దిశా నిర్దేశం చేయాలనే డిమాండ్‌తో ఈ సమావేశం జరగనున్నది. పామాయిల్ రైతాంగానికి కనీస మద్దతు ధరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరుతున్నారు. దీంతో పాటు తెలంగాణా పామాయిల్ కంపెనీల ధరలతో సమానంగా ఆంధ్ర పామాయిల్ కంపెనీలు ధరలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పామాయిల్ కంపెనీలు ఐదు కిలో మీటర్లు దాటిన రైతుల పొలాల నుంచి ఫ్యాక్టరీలకు పామాయిల్ గెలలు రవాణా చేయడానికి అయ్యే రవాణా ఖర్చులు కంపెనీల ద్వారా ఇప్పించేలా సహకరించాలని, ఏ నెల రేటు ఆ నెలలో మొదటి వారంలో నిర్ణయించాలని, రైతులకు పంట నగదు జమలు నాలుగైదు రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని, నవభారత్ జోన్‌లోని తొమ్మిది మండలాలైన కొవ్వూరు, తాళ్ళపూడి, గోపాలపురం, పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, టి.నర్సాపురం రైతులు డైరెక్టు పంపింగ్ బోర్లపై ఆధారిత పంటలు పండించడంతో వారికి డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పించాలని, వే బ్రిడ్జి కాటాల సంఖ్యను పెంచాలని, సన్న, చిన్నకారు, ఎస్సీ ఎస్టీ, బీసీ, రైతాంగానికి నూతనంగా పంట వేయడానికి పామాయిల్ మొక్కలకు అధిక డిమాండ్ ఉన్నప్పటికీ మొక్కను 300 నుంచి 500 రూపాయల వరకు కొనుగోలు చేసి, వేసుకోవలసి వస్తుందని, గత నాలుగైదేళ్ళుగా నర్సరీ మొక్కలు లభించకపోవడంతో కేవలం ఒక్క పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోనే సుమారు 25వేల హెక్టార్ల పంటను రైతాంగం వేయలేకపోయారని, ఫ్యాక్టరీ వారు పామాయిల్ నర్సరీ మొక్కలను సరఫరా చేయకపోవడంతో ప్రభుత్వం వారే రైతులకు మొక్కలు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో ఉన్న నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ క్రషింగ్ పరిమాణం సరిపోకపోవడంతో రైతులకు జీలుగుమిల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మరొక ఫ్యార్టరీని స్థాపించి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ విభాగము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నం. 11-12/0.50%QC చార్జీలు, APRRP/AIIB గ్రాంట్, తేది: 18.10.2022
విశాఖపట్నం జిల్లా కె.కోటపాడు మరియు మాడుగుల మండలంలో సుమారు అంచనా విలువ రూ. 8.10 లక్షల వ్యయంతో 2నం. పనులకుగాను సమగ్ర డిపిఆర్ తయారీతో సహా సవివర సర్వే, మట్టి నమూనాల పరిశీలన మరియు వంతెనల డిజైన్ల పనులు. బిడ్ డౌన్‌లోడ్ తేది: 26.10.2022 తదుపరి. పూర్తి వివరములకు ఈ మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in చూడగలరు. ఫోన్ నం. 0891-2706950.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PIU డివిజను, విశాఖపట్నం.
DIPR.No. 6397/CL/Advt/1/1/2022-23 తేది: 21.10.2022

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
MECHANICAL DIVISION
Request for proposal (REP)
REP Tender Notice No : 41/2022-23/CE/SE(Mech)/EE(Mech)/DB, Dt. 19-10-20022
Name of the Work : Bio-Mining Process for 4.35 Lakhs MTs in 20.75 Acres in Kapuluppada Dump Site.
Tender Downloading Starting Dt : 19-10-2022, Closing Dt : 02-11-2022
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
EE (Mech) Cell No. 8187897589, SE (Mech) Cell No : 8187897562
CE, GVMC Cell No. 9966000294
- Commssioner, GVMC

22-10Pg4:Layout 1 10/22/22 12:25 AM Page 1



వార్త

ప్రకటనను విశ్లేషించి చూస్తే అది వార్త కావాలి. అలా కాకపోతే అది నిరుపయోగం.

-అడాల్ఫ్ సైమన్

# పెరిగిన ఫీజుల భారం

ఒళ్లిఒళ్లివారుపోతారు వండుకతిని మనం పోదాం అన్నట్టుగా ఉంది విద్యాఫీజుల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ప్రస్తుతం ఉన్న ఫీజులే చెల్లించలేమని, తగ్గించాలని తల్లిదండ్రులు ఎంతోకాలంగా విజ్ఞప్తులు, నిరసనలతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లుతుంటే తాజాగా ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇంజినీరింగ్ కాలేజీల్లో పదిశాతం నుంచి ముప్పై శాతం వరకు ప్రభుత్వం ఫీజులు పెంచింది. ఈ కొత్త ఫీజులు ఈ విద్యాసంవత్సరం నుంచే అమలులోకి వచ్చి మూడేళ్ల పాటు కొనసాగుతాయని అందులో పేర్కొన్నారు. అయితే ఈ ఫీజులు పెంచే విషయంలో ఒక్కొక్క కాలేజీ ఒక్కో రకంగా పెంచారు. తెలంగాణ అడ్మిషన్అండ్ ఫీరెగ్యులేటరీ కమిటీ సిఫారసుల మేరకు ఈ కొత్త ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్కు సంబంధించి ఇప్పటికే రెండువిడతల కౌన్సిలింగ్ పూర్తికాగా మూడోదశ చివరి కౌన్సిలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రెండు విడతల కౌన్సిలింగ్ ద్వారా గతంలో ఉన్న ఫీజు చెల్లించి ఇప్పటికే కాలేజీల్లో చేరిన విద్యార్థులు పెరిగిన మేరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇటు తల్లిదండ్రుల మీదనే కాదు ఈ భారం అటు ప్రభుత్వంపై కూడా పడు తున్నది. ఫీజురీయింబర్స్మెంట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ వర్గాలతోపాటు మెరుగైన ర్యాంకులు తెచ్చుకున్న వెనుకబడిన వర్గాలకు కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు మొత్తం ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుండగా వెనుక బడిన వర్గాలకు పదివేలలోపు ర్యాంకులు ఉన్న విద్యార్థులకు మొత్తం ఫీజును మిగిలిన వారికి కనీస ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తున్నారు. అలాగే ఎంటెక్,ఎంబిఏ, ఎంసిఏ తదితర కోర్సుల ఫీజులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇకపోతే మెడికల్ విద్య సామాన్యులకు అందని ద్రాక్షపండుగా తయారవుతున్నది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న కొన్ని పిజి సీట్లకు రెండు కోట్లనుంచి మూడు కోట్లవరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజురీయింబర్స్మెంటు కింద సంబంధిత కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్మెంటు కింది బకాయిలు దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలకు చేరుకొంది. ప్రభుత్వం తాజాగ పెంచిన ఫీజులతో అదనంగా మరో వందకోట్ల భారం పడనుంది. ఉన్నతవిద్యే కాదు ప్రాథమిక విద్యనుంచి కూడా ఫీజుల వసూళ్లు ఇష్టానుసారంగా కొన్ని యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. ఎల్కెజికే లక్షలాది రూపాయలకుపైగా వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను ఇంటర్వ్యూచేసి ఆర్థికస్తోమత అంచనా వేసి సీట్లు కేటాయిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేశారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టాలుకానీ, నిబంధనలను కానీ అలాంటి వారినిఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా ఏనాటి నుంచో ఉన్నా అవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్కండిషన్ బస్సులు, రూమ్లు,డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణులు కన్పిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నాయంటే అదికూడా లేదు. తనిఖీలు కరవైపోయాయి. సైన్స్ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి కనీస వసతులుకూడా లేకపోయినా పట్టించుకునే పరిస్థితులు లేవు. ఇదంతా ఒక్క ఎత్తుఅయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంటుంది. పోనీఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవికాదు. ఇక ఇంటర్మీడియేట్ విద్యకూడా రానురాను సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు రెండేళ్లకు కలిపి పదిలక్షల రూపాయలకుపైగా వసూలు చేస్తున్నాయి. ఒకపక్క ఇంజినీరింగ్ విద్య పరిస్థితిఅగమ్యగోచరంగా ఉన్నా గతంలో ఉన్న అవకాశాలు తగ్గినా ఇలా ప్రభుత్వం ఫీజులు పెంచడంపట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంమీద లక్ష్మీప్రసన్నులకు మాత్రమే నాణ్యమైన విద్య లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలు రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### పారదర్శకత లేని తపాలా శాఖ

కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న తపాలా శాఖవారు గతంలో కేవలం ఉత్తరాలు, మనీఆర్డర్లు, పార్సిల్స్ బట్వాడా చేసేవారు. ప్రస్తుతం పై సేవలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అభివృద్ధిపరిచే దిశలోభాగంగా 'ఇండియా పోస్ట్పేమెంట్ బ్యాంక్' స్థాపించారు. ఈ బ్యాంక్లో ఖాతా తెరిస్తే బ్యాంక్ పాస్బుక్ ఇవ్వకపోవడం విచిత్రం. కేవలం ఒక వర్చువల్ కార్డు చేతిలో పెట్టిచేతులు దులుపుకోవడం జరుగుతుంది. ఈబ్యాంక్ ద్వారానే పొదుపు ఖాతాలు,ఫిక్స్డ్ డిపాజిట్లు సేకరించడం జరుగుతుంది. నూతనంగా ఇట్టి పేమెంట్ బ్యాంక్ టాటా ఎఐజి బీమా సంస్థతో ఒప్పందంచేసుకొని బ్యాంక్ఖాతాదారులు399 రూపాయలు కడితే 10లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### ఇదేం ప్రజాస్వామ్యం?

పాలకుల దుర్నీతితో రాష్ట్రంలోపాదయాత్రలకు కూడా న్యాయస్థానాన్నిఆశ్రయించాల్సిన దుస్థితిదాపురించింది. న్యాయస్థానం అనుమతి ఇచ్చినా మంత్రుల బెదిరింపులు, యాత్ర చేస్తున్న వారిపై దాడులు, వెకిలి, వ్యంగ్య వ్యాఖ్యలతో పాలకులు ఒక జుగుప్సాకర వాతావరణం సృష్టించారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతంకాదు. రేపు అధికారంలోకి వచ్చిన వారు ఇదే ఒరవడి కొనసాగిస్తే ప్రజాస్వామ్యం మనుగడ అసాధ్యం. గతంలో ప్రతి చిన్న విషయానికి మేధావి ముసుగుతో మీడియా ముందుకు వచ్చే మేధావులు సైతం ఇటువంటి నిరంకుశ విధానాలపై పెదవి విప్పడం లేదు. ఇది చాలా దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజలకు చేరువగా ఉచిత వైద్యం

ఎపిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రభుత్వ ఉచిత వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇద్దరు వైద్యులలో ఒకరు హాస్పిటల్లో ఉంటూ సేవలందిస్తే మరొకరు 104 వాహనాల్లో గ్రామాల్లోకి వెళ్లిక్షేత్రస్థాయిలో సేవలు అందిస్తారు. వైద్యులతో పాటుఎఎన్ఎం, ఆశ, ఆరోగ్య సంచార సిబ్బంది ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులోఉంటారు. ఓపి సేవలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తారు. 14 రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులిస్తారు.

-చల్లాచంద్రశేఖర్రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పాత డి.ఏలు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవు భత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏది కొన్నాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్రప్రభుత్వం ఇప్పటికే డి.ఏ.లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసినది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి మూడు డియేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు.

-కామిడి సతీష్రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కాడెత్తుకున్న ఖర్గే

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికయ్యారు. అధిష్టానం ఆశీస్సులతో బరిలోకి దిగినఆయన ఎన్నిక లాంఛన ప్రాయమే అయింది. 23ఏళ్ల తర్వాత ఆపార్టీ పగ్గాలు చేపడుతున్న గాంధీయేతర నేత ఆయనే. గాంధీ కుటుంబం తరపున కాంగ్రెస్ పార్టీకాడి భుజానకెత్తుకుంటున్న నేత ఆయన. బాధ్యతలు ఆయనవి. భుజకీర్తులు, ఏమైనా దక్కితే అవి గాంధీలవి. పార్టీ అంతర్గత ఎన్నికలు ఏదో రూపంలో జరగడం అభినందనీయమే. దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పరిణత నేత ఖర్గే కాంగ్రెస్ పార్టీని గెలుపు మార్గం పట్టించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ పార్టీ కేవలం రెండు రాష్ట్రాల్లో అధికారంలోఉంది. అందులో రాజస్థాన్లో ముఖ్యమంత్రి గెహ్లాట్కి, సచిన్ పైలట్కి నడుమ ఎడం పెరిగింది. అయితే జీ23గా పేరొందిన అసంతృప్తి నేతలు అధిష్టానం అభ్యర్థిగా ముద్రపడ్డ ఖర్గేకు వ్యతిరేకంగా ఓటేయ్యకపోవడం పరోక్షంగా మద్దతు తెలిపినట్లయింది. ఆయనకిది సానుకూలాంశం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దీపాలు వెలిగించండి

బాణాసంచా ఉపయోగించడంవలన డబ్బు ఖర్చు అవడమే కాకుండా ప్రమాదాలు జరుగుతాయి. పర్యావరణం కాలుష్యం అవుతుంది. వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వలన ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం టపాసుల విక్రయాలు, వినియోగంపై నిషేధం విధించాలి. ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా బాణాసంచా కాల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియచేయాలి. ప్రతి ఒక్కరూ చక్కగా మట్టి ప్రమిదల్లో నూనెదీపాలు వెలిగించి పండగను జరుపుకోవాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటిపోరుతో కాంగ్రెస్కు బీటలు!

*క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకిరానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్ నేతలు స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు.*

దామెర్ల సాయిబాబ

త్రివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చునేమోకానీ...కాంగ్రెస్ వాదులు ఐక్యంగా, క్రమశిక్షణతో ఉండడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులు అందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, అనుసరించాల్సిన రీతిలో వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలు, ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టర్ల కోసమో, వ్యాపారాల కోసమో, వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదియేడాదికి ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల ప్రకారం ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కన్పించడం లేదు. ఆ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్పార్టీకి ఒక్కస్థానం కూడా లేదంటే పార్టీ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులు అనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లు దాటిపోయినా ఏదోఒక సాకుతోనో, సమస్యతోనో ప్రజల్లోకి వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. ప్రత్యేకహోదా విషయంలో అటు బిజెపిని, ఇటు తెలుగుదేశాన్ని, వైఎస్సార్సిపిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు కాంగ్రెసు చేసిన ప్రయత్నాలు ఫలించడంలేదని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. అపారవిశ్వాసం, నమ్మకం ఉంటేనే అది ఏర్పడుతుంది. ఒకసారి నాయకులు తమ కోసం పనిచేయడం లేదనే భావన,దగా చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభం కాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం కోల్పోయి అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజనాథ్ ఒంటరిపోరే చేస్తున్నారు. గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెసుపార్టీ ద్వారా పదవులు అనుభవించి,కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపుముఖం చూపించడానికి కూడా ఇష్టపడడం లేదు. తప్పదనుకున్న వారు ముఖం చూపెట్టి హాజరువేయించుకొని వెళుతున్నారు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలు వంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి కాంగ్రెస్ ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా కొందరు సీనియర్ నేతలు వ్యవహరిస్తున్న తీరు,ప్రవర్తన పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. పార్టీ సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. మొన్న అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు జరిగిన పోలింగ్ సమయంలో సీనియర్ నేతలు నేరుగా గాంధీభవన్ మెట్లపై కూర్చొని నిరసన తెలిపారు. అభిప్రాయభేదాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపై ఒకరికి ఉక్రోషాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి వివాదం లేదు. కానీ ప్రస్తుతం జరుగుతున్న వాదోపవాదాలు,తోపులాటలు కొన్ని ప్రాంతాల్లో ముష్టియుద్ధాలు ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగ పత్రికా ప్రకటనల వరకుపోయి నానా రభస చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలా పెద్దది కనుక, సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో పూర్తి ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా, ప్రజలముందు ముష్టియుద్ధాలు చేస్తున్నా, ఇదంతా పత్రికా ముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యం అంటూ పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు మనస్సు పెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు ప్రజాభిమానానికి దూరం అవుతున్న కాంగ్రెస్పార్టీ ఇప్పుడు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నిక విషయంలో కూడా నాయకులందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తున్నట్టు కన్పించడం లేదు. కొందరునేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలిపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టుబట్టి టిక్కెట్టు ఇప్పించిన పెద్దల్లో కొందరు ముఖం చాటేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెసును పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీనిపణంగా పెడుతున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. దీనికి హస్తిన పెద్దలు కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. మరో పదిరోజుల్లో జరగబోతున్న ఉప ఎన్నికల ప్రాంతంలో అంతోఇంతో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసలు ప్రచారానికే వెళ్లనని బహిరంగంగానే ప్రకటించారు. పైగా ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్ క్యాంపియిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఆయనను పిలిపించి ఎందుకు వెళ్లలేకపోతున్నారో తెలుసుకొని సమస్య ఏదైనా ఉంటే పరిష్కరించి ఎన్నికల యుద్ధంలోకి దించాల్సిన అధిష్టానవర్గం పట్టించు కోకపోవడం పట్ల కాంగ్రెస్వాదుల్లో ఆవేదన వ్యక్తం అవుతున్నది. ఇక టక్కుటమార గజకర్ణగోకర్ణ లాంటివిద్యల్లో ఆరితేరిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమాలి, భంగపడి దారికి తెచ్చుకోవడంలోనే చిక్కిశల్యం అయిపోతున్నారు. ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచి పోతున్నది. రేవంత్రెడ్డి కూడా తన ఉపన్యా సాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుతున్నారే కాని పార్టీలోని నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గ పెద్దలు ఏమాత్రం స్పందించరు, ఎవరిది తప్పు అనిచెప్పరు. అలాగని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా ఢిల్లీపెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. అందుకే పార్టీనికానీ, రాష్ట్రాల్లోని నేతలనుకానీ ఎంత విమర్శించినా,వ్యక్తిగత ఆరోపణలకు దిగినా ఏమీకాదనే అభిప్రాయం పెరిగిపోతున్నది. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకు పోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించిన ఈ నాయకులు గెలిచిన తర్వాత పార్టీకి గుడ్బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడిపోతున్నది. ఇతర పార్టీల్లో కూడా ఈ సంప్రదాయం ఉన్నా కాంగ్రెస్లో బాగా ఎక్కువగా ఉంది. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్కు కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆవర్గాలు కూడా నేటి కాంగ్రెస్నేతల ప్రవర్తనతో పునరాలోచనలో పడ్డాయి, పడుతున్నాయి. ఇప్పుడవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలు ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదిలేని ఇండ్లు ఎంతోకాలం నిలవవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదన్నది వాస్తవం. అపార అనుభవం ఉన్ననేతలకు ఈవిషయం తెలియందికాదు. కేవలం కొందరు నాయకుల ప్రవర్తనవల్ల ప్రజల దృష్టిలో పార్టీచులకన అయిపోతున్నది. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టాన వర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్నేతలు స్వస్తిచెప్పాలి. ఇందులో ఏ మాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజురాబాద్ ఉపఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు. ●

## ఒక్క మాట

# శక్తిని పెంచే యుక్తి కావాలి

ఐ.ప్రసాదరావు

ప్రపంచ ప్రజల్లో ఎనర్జీ ఉపయోగించుటలో అవగాహన కల్పించాలి అనే ఉద్దేశ్యంతో 2012 నుంచి వరల్డ్ ఎనర్జీ ఫోరం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం అక్టోబరు 22వ తేదీన 'ప్రపంచ శక్తి దినోత్సవం' జరుపుతున్నారు. ఈ భూమి మీద సర్వ జీవరాశులకు వెలుగు, వెలుతురు, వేడిని ఇచ్చేది సూర్యుడు మాత్రమే. దీన్ని ఆధారంగానే సకల మానవులు, జీవులు తమ జీవితాలను గడిపే పరిస్థితి. అయితే ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కనిపెట్టి, సరఫరా చేయుట ద్వారా మానవ జీవితంలో అతిపెద్ద పరిణామాలు చోటు చేసుకున్నాయి. అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ నేడురాత్రి,పగలు తేడా లేని స్థితిలో మానవుడు తన జీవితాన్ని గడుపుతున్నాడు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు బొగ్గు, పెట్రోల్, గ్యాస్, వంట చెరకు ద్వారా థర్మల్ విద్యుత్, నీటి ద్వారా హైడ్రో ఎలక్ట్రిసిటీ తయారు చేస్తూ అనేకరంగాల్లో విరివిగా వాడుతూ అనేక వస్తువులను తయారు చేసి సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుతున్నారు. అయితే జనాభా పెరుగుదల, అవసరతలు ఎక్కువై సాంప్రదాయ పద్ధతిలో ఉత్పత్తి చేసే విద్యుత్ సరిపడని స్థితిలో ఉండగా, మానవుడు తన మేథస్సుతో సోలార్ ఎనర్జీ, పవన విద్యుత్' కనుగొని తన జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు. అయితే నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 13శాతం జనాభాకు విద్యుత్ సరఫరా అందుబాటులో లేదు. ముఖ్యంగా సబ్ సహారా ప్రాంతంలో ఎక్కువగా విద్యుత్ సౌకర్యం లేదు. మనదేశంలో కూడా నేటికీ వందశాతం అన్ని గ్రామాల్లో విద్యుత్ అందుబాటులో లేదు. సాక్షాత్తు మన ప్రస్తుత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గ్రామానికి కూడా ఇటీవలే విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు వార్తాపత్రికల ద్వారా చూశాం. దేశంలో ప్రతీ గృహానికి విద్యుత్సరఫరా చేయాలని, సౌభాగ్య యోజన పథకం ప్రవేశపెట్టారు. పరిశ్రమలు నడవడానికి, ఆఫీసులు, సంస్థలు పనిచేయడానికి చివరకు సెల్ఫోన్ ఛార్జింగ్, టివి చూడటానికి కూడా శక్తి అవసరం అనే అంశం మరువరాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'శక్తిని వృధా చేయకుండా' అందరూ శ్రద్ధ వహించాలి. శక్తిని ఉత్పత్తి చేయడం ఎంత కష్టమో, దానిని సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అందరూ గుర్తెరగాలి. లేకపోతే భవిష్యత్తులో చీకటిలో బతుకులు బిక్కుబిక్కుమంటూ గడిపే పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికే వేసవి కాలంలో 'పవర్కట్' చూస్తేనే ఉన్నాం. వినియోగానికి సరిపడా ఉత్పత్తి లేక, పవర్ హాలిడే, క్రాప్ హాలిడే ప్రకటిస్తూ పరిశ్రమలు, వ్యవసాయం మూతపడే పరిస్థితి ఏర్పడింది. కావున శక్తి (విద్యుత్) వృధాను అరికట్టాలి. అవసరం మేరకు ఫ్యాన్లు, లైట్లు వాడాలి. యల్ఈడి బల్బులు వాడాలి. ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లు,బైక్లు వాడకం ముమ్మరం అవుతుంది. భవిష్యత్తులో ఛార్జింగ్ నిమిత్తం ఎక్కువ విద్యుత్ అవసరం కనబడుతుంది. చాలా జాగ్రత్తగా విద్యుత్ వినియోగం చేయాలి. ఇండ్లలోనూ, ఆఫీస్, సంస్థల్లో విద్యుత్ వృధాను అరికట్టాలి. వైరింగ్ నాణ్యత ఉండేవిధంగా చూసుకోవాలి. ప్రత్యామ్నాయ వనరులు వినియోగం ద్వారా శక్తిని ఉత్పత్తి చేయడం అత్యావశ్యకం. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ఒడిదుడుకులు చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా ముడిచమురు ధరలు, గ్యాస్ సరఫరా,ఆయిల్,గోధుమలు,ఆహార ధాన్యాల లభ్యత వంటి విషయాలు తీవ్రంగానే ప్రభావితం అవుతున్నాయి. శిలాజ ఇంధనాలు బొగ్గు ద్వారా థర్మల్ విద్యుత్ చేసే పరిస్థితి తిరిగికనపడుతుంది. దీంతో కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ఉద్గారాలు పెరిగి పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. అడవులు నరికివేతతో విపరీతమైన వాతావరణం మార్పులు చోటు చేసుకుంటాయి. ఇప్పటికే క్లయిమేట్ ఛేంజ్లు విపరీతంగా ఉంటున్నాయి. ప్రజలు తల్లడిల్లుతున్న పరిస్థితి నెలకొంది. కావున రెనెవబుల్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధన వనరులు)పై దృష్టి కేంద్రీకరించాలి. క్లీన్ఎనర్జీ అందించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచ దేశాలు అన్ని శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలుచేయాలి. ప్రజలందరికీ 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ' అందుబాటులోకి తేవాలి. సరైన గ్రిడ్లు, కార్పొరేషన్లు, సంస్థలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు స్మార్ట్మీటర్లు బిగించి, ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారు. తక్కువ శక్తిని వాడే గృహోపకరణాలు కొనాలి. గీజర్ వినియోగం తగ్గించాలి. ప్రభుత్వాలు ఎనర్జీ శాఖకు కావలసిన నిధులు మంజూరు చేయాలి. భారీ ప్రాజెక్టులు నిర్మించాలి. ●

# పామ్ ఆయిల్ రైతుల గోడు పట్టించుకోరా?

కె.శ్రీనివాస్

ఆయిల్పామ్ గెలల ధర ప్రతినెలా తగ్గించి వేస్తున్నారు. ఈ సంవత్సరం మే నెలలో టన్ను గెలలు ధర రూ. 23,365లుగా ఉంటే సెప్టెంబర్లో రూ.13,058కి పడిపోయింది. రూ.10207లు తగ్గించి వేశారు. మే నెలలో ఆయిల్ పామ్ గెలల ధర పెరిగిపోవడంతో ఆనందంగా ఉన్న రైతులకు నేడు కంట కన్నీరు వస్తోంది. గెలలు సేకరణ ధర పెరగడంతో కౌలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ఎకరాకు రూ. 50వేలు నుండి రూ.60వేలు కౌలు రేట్లు ఉంటే ప్రస్తుతం రూ. లక్ష నుండి రూ.లక్షా20వేలకు పెరిగాయి. గెలలు సేకరణ ధర మరింత తగ్గుతున్నట్లు అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెబుతున్నాయి. అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అన్న చందంగానే ఆయిల్ పామ్ రైతుల పరిస్థితిఉంది. వంట నూనె ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల నుండి ఆయిల్పామ్ గెలల సేకరణ తగ్గించి వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న లక్షా50వేల మంది ఆయిల్ పామ్ రైతులు తీవ్రఆందోళనతో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ రైతుల గోడు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారునాలుగు లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దిగుబడి 17.22 లక్షల టన్నులు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 21 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేశారు. రాష్ట్రంలో గంటకు 450 టన్నులు ఆయిల్ తీసే సామర్థ్యం కలిగిన కంపెనీలు 13 ఉన్నాయి. పెరుగుతున్న విస్తీర్ణాలకు అనుగుణంగా ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కంపెనీల సామర్థ్యం పెరగడం లేదు. కొత్తగా ఫ్యాక్టరీల నిర్మాణం జరగడం లేదు. ఏలూరుజిల్లా పెదవేగిలో ఉన్న ఏకైక ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించడం లేదు. ఆయిల్ పామ్ విస్తీర్ణం రోజురోజుకీ పెరుగుతోంది. మిషన్ ఆయిల్ పామ్ పథకానికి కేంద్రప్రభుత్వం రూ. 11,040 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. అయినా ఆయిల్ పామ్రైతులకు ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేదు. గతంలో ఆయిల్ పామ్ గెలలకు సరైన ధర లేకపోవడం వలన పెంచిన చేతులతోనే రైతులు తోటలు తొలగించేవారు. ప్రస్తుతం ఇతర పంటలలో తగిన ఆదాయం లేక నష్టాలు వస్తున్న క్రమంలో స్థిరమైన ఆదాయం ఉంటుందని మరలా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. రైతుల అవసరాల మేరకు మొక్కలను అందించేందుకు తగిన ప్రణాళికలు,చర్యలు లేవు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికితెలంగాణ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికి రెండు శాతం వ్యత్యాసం ఉండడంతో ఐదు సంవత్సరాల పాటు మన రాష్ట్ర రైతులు నష్టపోయారు. ఆ



నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతుల ఆందోళనల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సమానంగా ధర ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.22 ఆయిల్ రికవరీని నిర్ణయిస్తూ జీవో జారీ చేసింది. అయినా ప్రతినెల తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్కు ధరల వ్యత్యాసం ఉంటున్నది. తెలంగాణలో ఆయిల్ఫెడ్ ప్రతినెలా మొదటి వారంలోనే ఆనెల ధర ప్రకటిస్తూ అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల ఆఖరున ధర ప్రకటిస్తున్నారు. ధర ముందుగా నిర్ణయించకపోవడం వలన ఏ ధర ఉంటుందో రైతులకు అర్థంకావడం లేదు. తెలంగాణ మాదిరిగా నెల మొదటిలోనే ధర నిర్ణయించాలని రైతులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ పెదవేగి కర్మాగారాన్ని ఆధునీకరిస్తామని రైతులకు మేలు చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకాలేదు. గెలల సేకరణలో ప్రైవేట్ ఆయిల్ పామ్కంపెనీల మోసాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఫ్యాక్టరీల పరిధిలో ఉన్న రైతుల నుండి గెలలు సేకరించకుండా ఇతర ప్రాంతాలు, జిల్లాల నుండి తమ జోన్ పరిధి దాటి గెలలు సేకరిస్తున్నారు. తమ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న కాటాలను మూసి వేస్తున్నారు. రైతుల తోటల్లో పక్వానికి వచ్చిన గెలలు నరికివేత ఆగిపోవడంతో ఫ్రూట్ రాలిపోయి రైతులు నష్టపోతున్నారు. రాలిపోయిన ఫ్రూట్ సేకరణకు అదనంగా కూలీ ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. పక్వానికి వచ్చిన ఫ్రూట్ మాత్రమే సేకరణ పేరుతో కాటాలు వద్ద గెలల ఏరివేత పేరుతో రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో లేని కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. ప్రైవేట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఇష్టారాజ్యంగా తయారైంది. రైతులు మాత్రం ఫ్యాక్టరీ జోన్పరిధి దాటి గెలలు అమ్ముకోవడానికి ఫ్యాక్టరీ యాజమాన్యాలు అభ్యంతరం చెబుతున్నాయి. గతంలో కొన్ని ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతులపై పోలీసుకేసులు కూడా బనాయించాయి. తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో ఇటీవల ఏలూరు జిల్లా పరిధిలోని చింతలపూడి మండలం చింతంపల్లి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద, జంగారెడ్డిగూడెంలోని నవభారత్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీవద్ద రైతులు ఆందోళనకు దిగారు. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇందుకు ప్రైవేట్ కంపెనీల మోసాలపై ప్రభుత్వాల జోక్యం లేకపోవడమే కారణంగా ఉంది. ఎప్పుడైనా రైతులు రోడ్డెక్కి, ఆందోళనలు చేస్తే అప్పుడు మాత్రమే ఫ్యాక్టరీ యాజమాన్యాలు, రైతులతో జాయింట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు ఉండడం లేదు. మరోవైపు ప్రభుత్వాలు వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యాలు నిర్దేశిస్తుంటాయి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ఉండడం లేదు. తెలంగాణలో వలె ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహాలు అందించాలి. పెరుగుతున్న ఆయిల్ పామ్ విస్తీర్ణానికి అనుగుణంగా కొత్తగా కర్మాగారాల నిర్మాణం చేయాలి. ●



## సీఎం జగన్‌ను కలిసిన
# తూర్పు నావికా దళాధికారులు

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. అనంతరం సీఎంకు వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు జ్ఞాపికను అందజేశారు. వైస్ అడ్మిరల్‌తో పాటు సీఎం జగన్‌ను కలిసిన వారిలో పలువురు నావికా దళ అధికారులు కూడా వున్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రామాటాకీస్‌కు వెళ్లే మార్గంలో..
# కుంగిపోయిన రోడ్డు!

- భూగర్భ విద్యుత్ కేబుల్ పునరుద్ధరణ పనుల లోపంతోనే కుంగిన కల్వర్టు
- ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- రెండు, మూడు రోజుల్లో రోడ్డు పునరుద్ధరణ పనులు చేపడతాం : జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు వెల్లడి



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రామాటాకీస్‌కు వెళ్లే బీఆర్‌టీఎస్ రోడ్డు ఉపరితల భాగం శు క్రవారం కుంగిపోయింది. కల్వర్టుపై శ్లాబ్‌లుండడంతో.. హఠాత్తుగా రోడ్డు ఉపరితల భాగం కుంగిపోయింది. ఆ రోడ్డు మార్గం మీదుగా వెళ్లేందుకు ఎటువంటి అస్కారం లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలావుండగా... కుంగిన ఉపరితల భాగాన్ని జేసీబీతో తవ్వి జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించగా.. ఏపీఈపీడీసీఎల్ అధికారులు కేబుల్ కోసం తవ్వి పునరుద్ధరణ పనులు సరిగ్గా చేయకపోవడంతో మిగతా7లో




# పోలీసు లేని సమాజాన్ని ఊహించలేం

## పోలీసుల త్యాగాలు మరువలేం-పోలీస్ అమరవీరుల సంస్మరణ-సభలో మంత్రి అమర్నాథ్







అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పోలీసుల త్యాగాలు మరువలేనివని, శాంతి భద్రతల పరిరక్షణకు ఆహర్నిశలు శ్రమిస్తున్న పోలీసు సిబ్బంది సేవలు శ్లాఘనీయమని, పోలీసు లేని సమాజాన్ని ఊహించుకోలేమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బీచ్ రోడ్డులోని పోలీస్ మెస్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొని అమరవీరులకు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లడ్వాక్‌లో 63 సంవత్సరాల కిందట ఆసువులు బాసిన 10 మంది పోలీసుల బలిదానాన్ని స్మరించుకుని ఈ అమరవీరుల దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని చెప్పారు. అమరవీరుల స్ఫూర్తితో పోలీసులు ప్రభుత్వంలోని మిగిలిన ఉద్యోగుల కన్నా, అధికంగా శ్రమిస్తున్నారని సమాజంలో వారి పాత్ర వారి యూనిఫామ్‌కు వున్న గౌరవం ఎంతో గొప్పదని మంత్రి అమర్నాథ్ అన్నారు. పోలీసు వ్యవస్థలో ఉన్నత స్థాయి నుంచి కిందస్థాయి వరకు పనిచేస్తున్న సిబ్బంది అందరినీ ప్రజలు ఎల్లప్పుడూ గౌరవిస్తూనే ఉన్నారని ఆయన చెప్పారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం పెన్‌డౌన్ చేసిన సంఘటనలు ఉన్నాయి. అదే పోలీస్ వ్యవస్థలో పనిచేసే ఉద్యోగులకు సమస్యలు ఉన్నా, ఎప్పుడు గన్ డౌన్ చేయలేదని అదే ఈ శాఖ గొప్పతనం అని అమర్నాథ్ కొనియాడారు. కోవిడ్ సమయంలో ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితుల్లో కూడా పోలీసులు నిరంతర సేవలు అందించారని ఈ సందర్భంలోనే జిల్లాలో 8మంది పోలీసులు కరోనా బారిన పడి చనిపోయారని అని చెప్పారు. పోలీసుల సేవలకు 130 కోట్ల మంది ప్రజలు రుణపడి ఉంటారని అమర్నాథ్ అన్నారు. కోవిడ్‌తో చనిపోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలను మిగతా7లో

# ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున




ప్రభాతవార్త, విశాఖపట్నం

జిల్లాలో ప్రభుత్వ భూములను కాపాడడానికి జిల్లా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక వీఎంఆర్‌డిఎ బాలల ప్రాంగణంలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రశంగించారు. బ్రిటీష్ కాలం నుంచి నేటివరకూ రెవెన్యూశాఖ ప్రాముఖ్యత ఎంతో పెరిగిందని, చట్టాలు రూపొందించి అమలు చేయడంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. అందుకు తగినవిధంగా సిబ్బందిలో మార్పులు రావాలని, ఈ క్రమంలో భాగంగా కొత్తగా సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాల అనుగుణంగా కొత్త చట్టాలు రూపొందించడం జరుగుతుందని, అటువంటి చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడ తాయన్నారు. ప్రభుత్వ అంచనాలకు ఏమాత్రం దగ్గకుండా రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మిగతా7లో

## రక్తదానం చేయండి..
# మరొకప్రాణాన్ని రక్షించండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్

ప్రభాతవార్త, విశాఖపట్నం

రక్తదానం చేయడం ద్వారా మరొక ప్రాణాన్ని రక్షించిన వారవుతారని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక విఎంఆర్‌డిఎ., బాలల ప్రాంగణంలో రెవెన్యూ ఉద్యోగులు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేశారు. అనంతరం పలువురు రెవెన్యూ ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓలు, హుసేన్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, ఐఆర్‌సిఎస్ చైర్మన్ వై.శివనాగేంద్రరెడ్డి, ఐఆర్‌సిఎస్ కార్యదర్శి పి.రవికుమార్, ఐఆర్‌సిఎస్ అడ్మిన్, ఎస్‌కెఎల్.రావు, ఎస్‌డిసిలు తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## మాతృశ్రీ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీపై వచ్చిన
# ఆరోపణలు అవాస్తవం

## సొసైటీ అధ్యక్షుడు దామా సుబ్బారావు







గాజువాక, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మాతృశ్రీ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీపై వచ్చిన ఆరోపణలను అవాస్తమని సొసైటీ అధ్యక్షుడు దామా సుబ్బారావు ఖండించారు. సొసైటీలో ఉన్న 480 ప్లాట్స్‌లో 360 ప్లాట్స్ కొనుగోలు దారులకు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన 120 మంది మిగిలిన సభ్యులకు సంబంధించిన ప్లాట్స్‌పై ప్రభుత్వానికి సొసైటీకి మధ్యున్న న్యాయ వివాదం పెండింగ్‌లో ఉన్న కారణంగా అందజేయడం జరగలేదని స్పష్టం చేశారు. అయితే తాను అధికారపార్టీలో క్రియాశీలా కార్యకర్తలగా ఉన్నందుకే తనపై బురద జల్లుతున్నారని తెలిపారు. నిన్న తనపై గీతా అనే 360 ప్లాట్లలో వున్న సంస్థ సభ్యురాలు హైకోరర్టు లాయర్ రజనీ మరికొంతమంది సంస్థ సభ్యులను వెంటబెట్టుకొని తనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు మిగతా7లో

# వైద్య సేవల్లో విప్లవాత్మకం ఏపీ విధానం

## వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు వైద్యపరమైన సేవలందించడంతో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలందించనుందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం వైద్య సేవల్లో విప్లవాత్మకం అని వివరించారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఏపీలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నారని అన్నారు. శుక్రవారం నుంచి ట్రయల్ రన్ ప్రారంభమైందని తెలిపారు. ట్రయల్ రన్ ప్రక్రియలో గుర్తించిన చిన్నచిన్న సమస్యలు పరిష్కరించి త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందన్నారు. పల్లె మిగతా7లో

# మరో విప్లవాత్మక మార్పుకు జగన్ శ్రీకారం



అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయం వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అమలు పాలన గడప గడపకు ఎలా తీసుకువచ్చిందో అలాగే ఇంటింటికి వైద్యసేవకై డాక్టర్ కుటుంబ డాక్టర్ వైద్య విధానం ప్రతీ గ్రామానికి తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆనందపురం మండలం వెల్లింకి పంచాయితీలో విలేజ్ ఆరోగ్య కేంద్రంను విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విధానం ద్వారా అంగన్వాడి కార్యాలయంలో గ్రామ పరిధిలో ఉండే పాఠశాలలో చదివే విద్యార్థులు, గ్రామంలో దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి వారందరికి వైద్యం అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. వైద్యసేవలలో విప్లవాత్మకమైన మార్పు అని ఆ రోజుల్లో దివంగత నేత రాజన్న వైద్యుడు కావడం వలన ఆరోగ్యశ్రీని పెట్టి ఎంతోమంది పేదవారికి వైద్యం అందించి ఎన్నో ప్రాణాలు కాపాడటం జరిగింది. ఈరోజు ఆయన కుమారుడైన ముఖ్యమంత్రి ఆరోగ్య మిగతా7లో




# వికేంద్రీకరణకే ప్రజా మద్దతు

## పరిపాలనా రాజధాని విశాఖనే - రాష్ట్రాభివృద్ధి మూడు రాజధానులతో సాధ్యం రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి వెల్లడి







అనకాపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

వికేంద్రీకరణకే ప్రజా మద్దతు, పరిపాలనా రాజధాని విశాఖనే అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. అనకాపల్లి, పెంటాకోట ఫంక్షన్ హాల్‌లో వికేంద్రీకరణకు మద్దతుగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జేపిసి చైర్మన్ ప్రొఫెసర్ లాజపతిరాయ్, మంత్రులు బొత్స మిగతా7లో

## రోటరీ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో
# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రోటరీ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సాగర్‌నగర్ సమీపంలోని గుడ్లవానిపాలెం ఎంపీపీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్సిల్ కిట్‌లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ అధికారి, రోటరియన్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కఠోర శ్రమతో.. ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. వైద్యులు, ఇంజనీర్లే కాదు... ఉన్నత పదవులను కూడా పొందుతారని వివరించారు. రోటరీ వైజాగ్ డైమండ్స్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు వివరించారు. వారిని ప్రోత్సహించడం మిగతా7లో





## 86వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి
# కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి శుక్రవారం 86వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూర్మన్నపాలెం నుంచి ఫకీర్ తకియాకు వెళ్ళే రోడ్డు మార్గం ఆధునిక రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. పలు సిసిరోడ్లు నీటి బోర్లు శంకుస్థాపన, ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జ్ దామా సుబ్బారావు, వార్డు ప్రెసిడెంట్ మెడికల్ బాబు, చేగొండి శ్రీను, చిట్టి దేవుడు, రామచ ంద్రరాజు, పట్నాయక్, మాటూరి శ్రీనివాసరావు, పెంటారావు, యోహాను, నిర్మలమ్మ మోహన్, వర్మ, పరదేశి, బాల, దేవా, మేస్త్రి శ్రీను, ప్రసాదు, మూర్తి రెడ్డి, ఆర్మీ రుజు, పండు, అల్లావుద్దీన్, కాశీం సజీం, లారా, మహిళలు, వార్డు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# న్యాయ సమీక్షకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

## ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) పరిధి లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ల పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు టెండర్లను పిలవడానికి మిగతా7లో

## ఘనంగా సత్యసాయి మందిరం వార్షికోత్సవ వేడుకలు

నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



నక్కపల్లి స్థానిక కొత్తతాళ్ళ రాజు కాంప్లెక్సు ఆవరణలో సత్యసాయి సేవామందిరం నిర్మించిఏక సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వ ర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కొత్తభగవాన్, విశ్వేశ్వరరావు, కక్కిరాల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో ఉదయం నగర సంకీర్తన అనంతరం స్వామివారికి తండులార్చన భజనకార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ వేదపండితురాలు గాయత్రీ దేవిచే బాలవికాశ్ విద్యార్ధులకు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి అధికసంఖ్యలో హాజరైన బాలవికాశ్ విద్యార్ధులకు వివిధపోటీలు నిర్వహించి బహుమతులు అందచేసారు.



ఉదయం నుంచి ఆధ్యాత్మిక భావాలు పరిఢవిల్లేలా అనేక కార్యక్రమాల చేపట్టి వక్తలచే సత్యసాయిబాబా వారి వైశిష్ట్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తతాళ్ళరాజు, దొండ పాటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఇటీవల పలు పాఠశాలల్లో నిర్వహించిన పోటీలలో ప్రథ మ,ద్వి తీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు బహు మతు లు అందచేనినట్లు సేవాసమితిసభ్యులు నున్నవిశ్వేశ్వరరావు, కక్కిరాలసురేష్, కొత్తభగవాన్‌లు తెలియచేసారు. దీనిలో భాగంగానక్కపల్లి హైస్కూలులో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు విద్యార్ధులకు ప్రత్యేకశిక్షణనందించారని వారు పేర్కొన్నారు. త్వరలో విజేతలకు ప్రశంసాపత్రాలు కూడా సేవాసమితితరుపున అందచేయనున్నట్లు వారు తెలిపారు. కళాశాలలో తెలుగు అధ్యాపకుడు వైభీమసేనబాలికోన్నత పాఠశాలలో మదీనావళిబీబీ తదితర ఉపాధ్యాయులు ఈ పోటీలను నిర్వహించారని విజేతలైన వారందరికీ బహుమతులు అందచేసామన్నారు.

## వ్యవసాయ సిబ్బందికి రైతులకు పొలంబడి కార్యక్రమం

నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉద్దండ పురం గ్రామంలో వ్యవ సాయ సిబ్బందికి రైతులకు పొలం బడికార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ వరిపంటపై వచ్చే చీడపీ డలు తెగుళ్ళు క్షేత్ర పర్యటనలో గుర్తించి నివా రణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వరిలో ఆకు ముడత పురుగు దాని నివారణ కొరకు క్లోరోపైరిపస్2.5ఎంఎల్ లీటర్‌నీటికి అలాగే సుడాదోమ నివారణకుగాను ఇమీడ క్లోప్రిడ్ 2.5ఎంఎల్ లీటర్‌పాము పొడతెగులు నివారణ కొరకు హెక్సా కొనజోల్ 5శాతం అలాగే 2.5ఎంఎల్ లీటర్‌నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు పొలంబడి శిక్షణ కార్యక్రమంలో అవగాహన కలుగచేసారు.రైతులకు రాయితీపై వేపనూనె ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బందిరైతులు పాల్గొన్నారు.

## పేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే

పాయకరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ పిహెచ్‌సి ఆధ్వ ర్యంలో శుక్ర వారం ఫ్రైడే,, డ్రైడే కార్య క్రమం చేపట్టారు. పట్టణంలో పలు వీధు ల్లో లార్వాలు ఏవి ధంగా వ్యాపి స్థాయన్న అంశాలపై ఆయా ప్రాంత ప్రజల కు అవగాహన కలుగజేశారు. ఇళ్ళల్లోనికి స్వయంగా వెళ్ళి నీరునిల్వ ఉండేచోట్ల పరిశీలించి వాటిని శుభ్రపరచే కార్యక్రమం చేశారు. తటస్థంగా బురదమయంగా ఉన్న ప ండరీపురం వీధి ప్రాంతం వద్ద లార్వాలు నశించేవిధంగా అబెట్ ద్రావణాన్ని వెదజల్లారు. దోమలు దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల నివాసీయులకు సూచించారు. ఇళ్ళముంగిట పరిశుభ్ర వాతావరణంగా ఉంచుకోవాలనిదీనివల్ల వ్యాదులు ప్రబలే అవకాశం ఉండదని జాగ్రత్తలు నూరిపోసారు. జ్వరం, వాంతులు దగ్గువంటి అనారోగ్య లక్షణాలు ఉన్నట్లైతే తక్షణం పిహెచ్‌సిలో చికిత్సలు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ కెశాంతరత్నం, ఏఎన్ఎం భారతి, హెల్తుఅసిస్టెంట్ చక్రవర్తి, ఆశా వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అంకంపేట గ్రామంలో నమూనా ఫ్యామిలీ

### ఫిజీషియన్ కాన్సెప్టు ప్రారంభం

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామవరం పిహెచ్‌సి పరిధి అంకంపేట గ్రామం (పాల్తేరు-2) సచివాలయం రామాలయం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టు క్లినిక్‌లో భాగంగా నమూనా క్లినిక్ ప్రారంభించారు. మంచానికి పరిమితమైన వృద్దులనుఅనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వైద్యాధికారులు స్వయంగా వారి ఇళ్ళకు వెళ్ళిపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు, బిపి, మధుమేహం, ఫిట్సు, గుండెజబ్బులు పక్షవాతం వచ్చినవారు జ్వరపీడితులు గర్భిణీస్త్రీలు బాలింతలు కొత్తగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టు క్లినిక్‌కు వచ్చి వారిఅనారోగ్య సమస్యలుతెలుసుకుని రక్తపరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారని వైద్యాధికారిణివైతులసి నవీన తెలిపారు. కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ మలేరియా ఇంచార్జి నోడల్ అధికారి పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలియచేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అంతా ఎంతగానో సహకరించారన్నారు. ప్రతినెలా జరిగే ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టు క్లినిక్‌లో అంతా భాగస్వామ్యులై మీ కుటుంబంలో ఉన్న ఆరగ్యసమస్యలకు డాక్టర్ సలహాలు సూచనలు పాటించడం ద్వారా మంచి పరిష్కారం లభిస్తుందని అలాగే మంచంపై లేవలేని పరిస్థితిలో ఉన్న పేషెంట్‌లను చూసేందుకుడాక్టర్ స్వయంగా ఇంటికి వెళతారని చెప్పారు. ఈ అవకాశాన్ని అంతా వినియోగించుకోవాలనిఎన్‌విఎస్ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో 108 వైద్యాధికారి బత్తుల రత్నశేఖర్, గ్రామసర్పంచ్ గోసలకృష్ణ, ఎంపీటీసి ఇసరపు సత్యనారాయణ, పంచాయితీకార్యదర్శి హుస్సేన్, ఆరోగ్య విస్తరణాధికారి కెబాలాజీసింగ్ పర్యవేక్షణలో హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, హెల్తువిజిటర్ ఎస్‌రాజ్యలక్ష్మి, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ సిహెచ్ ఉమామహేశ్వరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ వాలంటీర్లు, గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

## వైసీపీ సంక్షేమ పాలనతో పార్టీలోకి భారీ చేరికలు

### అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసీపీ సంక్షేమ పాలనతో పార్టీలోకి బారీ చేరికలు జరుగుతున్నాయని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారన్నారు. అలాగే అల్లూరి ఏజెన్సీలో వైసీపీ పట్ల గిరిజనులు మొగ్గు చూపుతున్నారని, దీనిలో బాగంగానే పార్టీలోకి బారీ చేరికలు జరగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అరకులోయ నియోజకవర్గం పరిదిలో ఇటీవల కాలంలో ఇప్పటికే వందల కుటుంబాలు వైసీపీలో చేరారని, అనంతగిరి మండలంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండలంలోని కాశీపట్నం పంచాయతీ సీతం పేట, తట్టమను, తాటిమనువలస, మేడపర్తి గ్రామాలకు చెందిన 184 మంది టీడీపీ కార్యకర్తలు పార్టీలోకి చేరినట్లు తెలియపరిచారు. గతం లో ఎన్నడూ లేని విదంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పధకాలను అమలు పరుస్తూ, ప్రజల చెంతకు చేరుస్తున్నారని చెప్పారు. నవ రత్నాలు తో ప్రజలు కష్టాలు తీయారన్నారు. గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చాయని, ముఖ్యంగా విధ్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి సమస్యలు పరిష్కారం అయినట్లు చెప్పారు. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ పాలన సాగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చురుగ్గా పాల్గొంటున్నారు. మారుమూల గిరిజన గ్రామాలను సైతం ఎమ్మెల్యే సందర్శిస్తుండడంతో గిరిజనులు జననేతకు ఘన స్వాగతం పలుకుతున్నారు. కాగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అదికారులు పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సూచించారు.

## బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్పించాలనుకోవడం తగదు

### రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం

అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం తగదని రా ష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చర్యల చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ లబ్ధికోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ప్రయత్నాలను చేస్తుందన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ లో చేర్చాలనే ప్రతిపాదనతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమీషన్ ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే ఉద్యమిస్తామని చెప్పారు. గిరిజనులందరూ ఏక తాటిపైకి వచ్చి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని ఈ సందర్భంగా సివేరి అబ్రహం పిలుపు నిచ్చారు.

## శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీస్ సేవలు మరువలేనివి

### అమరులైన పోలీసుల ప్రాణత్యాగాలు వెలకట్టలేనివి

### అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:



సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీసులు మరువలేని సేవలు అందిస్తున్నారని అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో అల్లూరి జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన పోలీస్ అమరవీరుల స ంస్మరణ దినోత్సవానికి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా పోలీస్ అమరులన స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్, ఐటిడిఎ ఇన్‌చారి జ పిఒ, పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్, అదనపు ఎస్పీ పరిపాలన తుహిన్‌సిన్హా, చింతపల్లి అదనపు ఎస్పి కెపిఎస్ కిషోర్ పూల గుఛ్చాలను పెట్టి పోలీస్ అమరులవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ విధినిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలు భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తారని అటువంటి పోలీసులను గౌరవించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. అంతేకాకుండా పోలీసుల ప్రాణత్యాగాలను వెలకట్టలేనివని పోలీసుల సేవలను సమాజంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సభలో అల్లూరి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ మాట్లాడుతూ పోలీసులు దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తారని ఎస్పీ సతీష్‌కు మార్ తెలిపారు. 2021264 మంది పోలీసులు వీరమరణం పొందాలన్నారు. 2022లో 38 మంది గ్రేహౌండ్స్ పోలీసులు విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయారని ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల దినోత్స వరంలో అడిషనల్





ఎస్పీ(ఎఆర్)వి. సత్తి బాబు, డిఎస్‌పిలుఎ. వెంకట రావు, మూర్తి, సిఐలు బి. సుధాకర్, డిజిబాబు, అప్పన్న, స్వామినాయుడు, పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు, రంజిత్, వివిద స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ విధానం ట్రయల్ రన్ ప్రారంభించిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### అంబులెన్స్‌లో 60 రకాలు మందులు,14 రకాల వైద్య పరీక్షలు

పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం ట్రయల్ రన్ భాగంగా అంబులెన్స్ లను అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం పాడేరు ఐటిడిఎ కార్యాలయం వద్ద జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అంబులెన్స్ వాహనంలోకి వెళ్లి పూర్తిగా పరిశీలించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో అందించనున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు వాహనంలో ఉన్న మందుల వివరాలను వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్‌లో 60 రకాల మందులు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వైద్యులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గర్భవతులకు, బాలింతలకు యాంటీనేటర్ పరీక్షలు, పోస్టునెటల్ఎ నరీక్షలు నిర్వహిస్తారని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. నవజాత శిశు సంరక్షణ సేవలు అందిస్తారని అన్నారు. అంగన్‌వాడీలను సందర్శించి రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. గ్రామాల్లో మంచాన పడిఉన్న వృద్ధులకు, వికలంగులకు, ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు ఈ అంబులెన్స్ సిబ్బంది ద్వారా అం దిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. ట్రయల్‌రన్ ప్రారం భోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడి కల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, జిల్లా వైద్యాధికారి జమాల్‌భాషా, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవి, రీజనల్ శిక్షనా కేంద్రం ప్రిన్స్‌పాల్ డాక్టర్. బి. సుజాత, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. లీలాప్రసాద్, డిటిసిఒ డాక్టర్ తమర్భ విశ్వేశ్వరనాయుడు,



## ఘనంగా అమృతరావు 102వ జయంతి

### నివాళులర్పించిన కెఎన్ఆర్

గాజువాక, అక్టోబర్21, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే ఉక్కు సంకల్ప నినా దం సృష్టికర్త విశాఖ ఉక్కు ఆవిర్భావానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమనంపల్లి అమృతరావు 102వ జయంతి గాంధీ మిషన్ అధ్యక్షులు ఏవి రమణారావు అధ్యక్షతన స్టీల్‌ప్లాంట్ స్మృత్యాంజలి పార్కు వద్ద గల అమృతరావు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు హాజరయి మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం కొరకు సర్వస్వము త్యాగం చేసిన స్వర్గీయ అమృతరావుని స్మరించుకొనే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని అమృతరావు త్యాగం వృధా కానివ్వం అని ఇటీవలే కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కలిసి ఉక్కు కర్మాగారానికి మూలధనం, బొగ్గు సొంత గనులు కేటాయించాలని కోరారని భూనిర్వాశితులకు ఉద్యోగాల్లో 50శాతం ఇవ్వడానికి లిఖిత పూర్వకంగా హామీ కూడా తీసుకున్న జీవీఎల్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అమృతరావు మనమడు మోహన్‌గాంధీ, నాయకులు నాగేశ్వరరావు, భువనేశ్వరి, లక్కరాజు, సోంబాబు, గీతాసింగ్, కార్మిక నాయకులు కెఎస్ఎన్, వైటి దాస్, నీరుకొండ రామచంద్రరావు, బొండా యల్లాజీరావు, పట్టా రామప్పారావు, గోలకోటి సోమన్న, గంగవరం గోపి, జెర్రిపోతుల మోహన్‌కుమార్, కోరాడ వెంకటరావు, బలిరెడ్డి సత్యనారాయణ, రాధాకృష్ణ, రాంకుమార్, సత్యనారాయణ, దళిత నాయకులు మాటూరి శ్రీనివాసరావు, పాళ్లేటి పెంటారావు, జీలకర్ర రమణ, పెద్ద ఎత్తున కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## 75వ వార్డులో ఎమ్మెల్సీ ఓటరు నమోదు

గాజువాక, అక్టోబర్21, ప్రభాతవార్త



జీవీఎంసీ 75వ వార్డు నడుపూరు హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు శ్రీని వాసరావు సమక్షం లో మండల అధ్యక్షులు కిలాని ముసలయ్య ఆధ్వ ర్యంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఎమ్మెల్సీ ఓటరు నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ డిగ్రీ చదువుకున్న వారందరూ వెంటనే ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. పార్టీ పెద్దల సూచనల మేరకు గాజువాకలో భ్యారీగా ఓటరు నమోదు చేస్తున్నామని ప్రధాని మోదీ సంక్షేమ కార్యక్రమాలను వివరించి బీజెపి బలపరిచిన కార్యక్రమాలను వివరించి బీజెపి బలపరిచిన అభ్యర్ధి పీవీఎన్ మాదవ్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వివేకానంద హత్య కేసులో జగన్మోహన్‌రెడ్డి పాత్ర ఉంది : పల్లా శ్రీనివాసరావు

గాజువాక, అక్టోబర్21, ప్రభాతవార్త



వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాత్ర ఉన్నదని ఆరోపణ దృశ్య బేషరతుగా జగన్మోహన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని విశాఖ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు డిమాండు చేశారు. శుక్రవారం గాజువాక టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్లతో సమావేశమయిన ఆయన మాట్లాడుతూ సీబీఐ సుప్రీంకోర్టు వేసిన చార్జిషీట్లు కడప ఎంపీ అవినాష్‌రెడ్డి 50కోట్ల సుఫారీ ఇచ్చి తన అనుచరుడైనటువంటి దేవిరెడ్డి శంకర్‌రెడ్డితో మాజీ మంత్రి వివేకానందరెడ్డిని అతి దారుణంగా చంపించారని అన్నారు. నాలుగు సంవత్సరాలు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ధర్యాప్తు సంస్థలకు సహకరించకుండా ముఖ్యమంత్రి నిందితులను కాపాడటం అత్యంత దౌర్భాగ్యమని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం సొంత చిన్నాన్నని కడప ఎంపీ అవినాష్‌రెడ్డితో కలిసి హత్య చేయించిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తప్పుపట్టక ముందే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, 85వ వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడుతాం

గాజువాక, అక్టోబర్21, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు తుంగ్లాం గ్రామం సర్వే నెంబరు 25లో 5ఎకరాల 42సెంట్లు భూమిని కబ్జాకు గురవుతున్నట్లు ప్రైవేటు వ్యక్తులు ప్లాట్లుగా వేసి అమ్మినట్లు గత నెల రోజులుగా పత్రిక ల్లోనూ, టీవీల్లోనూ, సోషల్ మీడియాలోనూ విస్తృతంగా వార్తలు వస్తున్నాయని తమ గ్రామ పరిధిలో గల ఈ భూమిని 1981 నుండి 1983వరుకు స్టీల్‌ప్లాంట్ రైల్వే నిర్మానం నిమిత్తం రైతులుకు నష్టపరిహారం చెల్లించి లాండ్ అక్విజైషన్ చేసిఉన్నారని ఇప్పుడు ఆ భూమి కోట్లు విలువ చేస్తుంది కాబట్టి కబ్జాకు గురవుతున్న దృష్ట్యా తక్షణమే సమగ్ర విచారణ క్షేత్రస్థాయిలో జరిపి కబ్జాదారుల పైకఠిన చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వ భూమిని కాపాడమని గాజువాక తహశీల్దార్‌ను వినతి రూపంలో ఆ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలుతో సహా కోరారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ కబ్జా అయిన విషయం కూడా తాను పత్రికల్లో చదివి తెలుసుకున్నానని కానీ కొన్ని కొన్ని పత్రికలు తనను కబ్జాదారుడిగా సృష్టిస్తూ వార్తలు రాస్తున్నారని తానే కబ్జా చేసినట్లు నిరూపిస్తే తన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తానని చెప్పారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా తాను ప్రజా సేవలో ఉన్నానని ఎన్టీఆర్, చంద్ర బాబులు తనకు రాజకీయాంగా జీవితాన్ని ఇచ్చారని కొన్ని అనివార్య కారణాల వలన పార్టీ నుండి సస్పెండ్ చేసిన తానూ ఏ పార్టీ లోనూ చేరలేదని తన సేవలు ఎవరికి అవసర మైతే ఆ పార్టీలో ఉంటానని లేదంటే ప్రజా సేవ లోనే ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన గణబాబు

గోపాలపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త



స్థానిక 30 పడకల ప్రభుత్వాసుపత్రిని పశ్చిమ శాసనసభ్యుడు పి. గణబాబు శుక్రవారం సందర్శించారు. ఇటీవల సంకేతిక కారణాలతో పాడయిన ఎక్స్ రే మిషన్‌కు మరమ్మత్తులు చేయడంతో దానిని గణబాబు తిరిగి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామన్నారు. పరిసర గ్రామాల ప్రజలతో పాటు సుదూర గిరిజన ప్రాంతాలు, విజయనగరం, శ్రీకాకుళంకు చెందిన ప్రజలు ఆసుపత్రి సేవలు వినియోగించుకోవడం హర్షనీయమన్నారు. ఆయనతో పాటు ఆసుపత్రి మాజీ ఛైర్మన్ చింతల భాస్కరరావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాపేటి గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరి మహోత్సవాలు

గాజువాక, అక్టోబర్21, ప్రభాతవార్త



పశ్చిమనియోజ కవర్గం 60వ వార్డు అశోక్‌నగర్‌లో జరగనున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయ సంఘ అధ్యక్షులు శరగడ పత్నీ రావు చేతుల మీదుగా ముహూర్తపు రాటను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా కార్తీకమాసంలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని నెల రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలు మరింత వైభవంగా జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి దొడ్డి సతీరాం, శరగడం రాము, శరగడం సూరిబాబు, బుద్ద ఈశ్వరరావు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలు నిర్మాణంపై సమీక్ష

గొలుగొండ అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండలంలో జగనన్న కాలనీలు నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టేలా అబ్ధిదారులను ప్రోత్సహించాలని మండల ప్రత్యేకాధికారి కూర్మినాయుడు అన్నారు. అధికారులతో నిర్వహించిన సమీక్షలో ప్రధానంగా జగనన్న కాలనీలు నిర్మాణంపై దిశానిర్దేశం చేసారు. ఇంటి స్థలం పోందిన ప్రతీ అబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా భాధ్యత అధికారులదే అన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా గడులోపు ఇల్లు నిర్మాణం చేపట్టాన్నారు. అలాగే ఏటువంటి కుంటుషాకులు చెప్పినా అధికారిక చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే చాలా పంచాయితీల్లో ఇంటి పనులు ప్రారంభించక పోవడానికి గల కారణాలపై అరాతీసారు. ప్రారంభమైన ఇంటి నిర్మాణాలకు సకాంలో పేమెంట్లు అందిస్తున్నామని అన్నారు. ఏందకు అబ్ధిదారులు ముందకు రాలేదో ప్రభుత్వానికి కారణాలు చెప్పి కాలయాపన చేయవద్దన్నారు. అనతరం ప్లాస్టిక్ నిషేదం అమలుపై అధికారులే విసృత ప్రచారం చేయాలని సున్నిత కవర్లు,బ్యానర్లు పూర్తి నిషేదించి వాటి స్ధానంలో గుడ్డతో బ్యానర్లు ముద్రన చేసాలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ దేవిడ్‌రాజ్,ఇఓపిఅర్‌డి రఘురాం,హౌసింగ్ ఎయి మధు,కార్యదర్సులు,సచివాయం సిబ్బంది పాల్గోన్నారు.

# కాళీమాత ఆలయంకు 20వేలు విరాళం

గొలుగొండ అక్టోబర్ 21, ప్రభాతవార్త

సిహెచ్ ఏర్రవరం- చీడిగుమ్మలకు మద్యగా నూతనంగా వెలసిన కాళీమాత అలయంకు భక్తులు విరాళాలు అందిస్తున్నారు. సమీప కొండ వద్ద నూతనంగా నిర్మాణం చేస్తున్న కాళీమాత అలయంకు చీడిగుమ్మల టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షడు కామిరెడ్డి గోవింద 20వేలు విరాళం అధించారు. ఈమేరకు శుక్రవారం అలయ కమిటీ సభ్యులకు ఈ మెత్తాని నూతనంగా వెలసిన కాళీమాత విగ్రహం వద్దే అదజేసారు. అమ్మవారి అలమం అబివృద్ధికి విరివిగా విరాళాలు అందించాలని అలయ కమిటీ కోరుతున్నారు.

# మండల స్ధాయి స్కూలు గేమ్స్ ప్రారంభం

గొలుగొండ అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఎఎల్ పురం హైస్కూల్లో మండల స్ధాయి స్కూలు గేమ్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్)అధ్వర్యంలో అటలపోటీలు ప్రారంభమయ్యాయి. ఈ అటల పోటీల్లో మండలంలో ఉన్న 8హైస్కూళ్ళు,ఎపిఅర్‌జెసి,కస్తూరీ పాఠశాల నుండి విద్యార్ధులను హాజరుపర్చారు. అయా పాఠశాల పిఇటి ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్ధులను ఎఎల్‌పురం హస్కూలుకు తీసుకోని వెళ్ళారు. రెండు రోజులు పాటు కాబ్బాడీ,షెటిల్, టెన్నీకోట్, వాలీబాల్, రన్నింగ్ 100,200,400 మీటర్లు పోటీలు వివిద విబాగాల్లో మండల స్ధాయిలో నిర్వహించి విజేతలను ఏంపిక ప్రక్రయ పూర్తి అవుతుందని అన్నారు. మండల స్ధాయిలో ఏంపికైన జట్లును డివిజన్ అక్కడ ఏంపికైన జట్లు జిల్లా స్ధాయిలో అడతారిని క్రీడా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ అటను అయా పాఠశాల నుండి వచ్చిన క్రీడా ఉపాధ్యాయులు రమణ,రమేష్,నూకరాజు,నర్సింగరావు,లోవరాజు టలను పర్యవేక్షిస్తున్నారు.

# ఎక్సైజ్ శాఖలో పట్టుబడిన వాహనం బహిరంగ వేలం

గొలుగొండ అక్టోబర్ 21, ప్రభాతవార్త

గొలుగొండ కేంద్రంగా స్పెషల్ ఎన్ఫర్స్మెంట్ ఏర్పాటు చేసి స్టేషన్‌లో అనధికార మద్యం నాటుసారా కేసులో పట్టబడిన స్కూటీ వేలాం ద్వారా అమ్మకానికి సిద్ధం చేసినట్లు సిఐ రాజారావు ఒక ప్రకటనలో తెలియజేసారు. కేసు నెంబర్ 432/2020లో 26జూన్20220 నందు పట్టుబడిన హోండా డ్రైయె వైట్ అండ్ భ్ల్యూ కల్గిన ఎపి39బియు9601 నుంబర్ గల స్కూటీని వేలాం వేస్తున్నామన్నారు. ఈనెల 26తేదీన బహిరంగ వేలాంగా అమ్మకం చేసేందకు అధికారిక అనుమతుల ఇచ్చారన్నారు. వేలాంలో పాల్గోనే వారు గొలుగొండ ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించి వేలాంలో పాల్గోనవచ్చన్నారు. పూర్తి వివరాలకు స్టేషన్ పంప్రదించాలన్నారు.

# పట్టబద్రులు ఎన్నికలపై మాధవ్ సమావేశం

పాయకరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పట్టబద్రుల ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించాలని బీజేపీ మద్దతుతో పోటీచేస్తున్న గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ పిలుపుఇచ్చారు. బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు తోటనగేష్ ఆధ్వర్యంలో శుకృవారం రాత్రి గ్యాడ్యుయేట్ ఓటర్లతో నగేష్ ఇంటి ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఈప్రాంతంనుండి భారీఎత్తున గ్యాడ్యుయేట్ ఓటర్లు తనకు ఓటువేసారని అదేవిధంగా ఈసారికూడా తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. బీజేపీరాష్ట్రకార్యవర్గసభ్యులు తోటనగేష్ మాట్లాడుతూ మాధవ్ మంచి వ్యక్తిత్వంగల మనిషని అలాంటి వ్యక్తిని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్మెల్సీ మాధవ్‌ను గెలిపించి ఆయన సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి మల్లేశ్వరి, బీజేపీనాయకులు ప్రకాష్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఇంజరపుసూరిబాబు, మూర్తి, పెంకేశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారాపై ఎన్‌ఫోర్సుమెంట్ పంజా

## 9 కేసులకు సంబంధించి ఐదుగురు అరెస్టు

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

నాటుసారాపై ఎడతెరపి లేకుండా దాడులు నిర్వహిస్తున్న ఎస్‌హెచ్‌ఓ ఎస్‌ఇబి సిఐ తేజోవెంకటకుమార్ 9కేసులకు సంబంధించి 5గురు వ్యక్తులను అరెస్టులు చేసి 49లీటర్ల సారాస్వాధీనంతో పాటుగా 3వేల 900లీటర్ల సారాపులుపు ధ్వంసంచేసారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఈదటం, ఉపమాక, రాజవరం, వినికోత్మోర్, బంగారమ్మపాలెం, జగన్నాధపురం, ధారకొండ, దేవవరం ప్రాంతాలలో నాటుసారాపై చేపట్టిన వరుసదాడుల్లో 9కేసులకు సంబంధించి 5గురు వ్యక్తులను అరెస్టులు చేసారు. అలాగే పల్లెగ్రామాల్లో నాటుసారా తయారీ అమ్మకాలు చేపట్టడం వల్ల పలు కేసుల్లో ఇరుక్కుని జీవితాలు పాడుచేసుకోవద్దంటూ అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి ఈతరహా వ్యక్తుల్లో చైతన్యం నింపేవిధంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు.

# ఆఖరి నిమిషంలో లభించే డీల్స్‌తో అలంకరించండి

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పండుగ ఉల్లాసాన్ని జోడించడానికి మీ ఇంటిని అలంకరించడానికి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌తో కొన్ని చివరి నిముషంలో చేసే షాపింగ్‌తో పండుగ కోసం పూర్తి సిద్ధంగా ఉండండి మీ ఇంటిని దేదీప్యమానం చేయండి. అమెజాన్.ఇన్‌లో లభించే వ్యవస్థాపకతకు కాని సృజనాత్మకత ప్రదర్శించండి పరదాలు, కుషన్స్ వాల్ హ్యాంగింగ్స్, శిల్పాలు, క్యాండిల్ స్టాండ్స్, సౌకర్యవంతమైన ఫర్నిచర్ వంటి సోఫా సెట్, ఫిట్ నెస్ క్రీడలు సామాగ్రి, ఇంకా ఎన్నో వాటితో మీ చివరి నిముషం అవసరాలు కోసం నెరవేర్చుకోండి. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో షాపింగ్ చేసే కస్టమర్స్ సిటీ, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్, రుపే క్రెడిట్ కార్డ్స్, ఈఎంఐ క్రెడిట్‌ను ఉపయోగించి తక్షణ డిస్కౌంట్‌తో 10 శాతం ఆదా చేయవచ్చు బజాజ్ ఫిన్ సర్వ్ ఈఎంఐ కార్డుకు ఉపయోగించినచో నో-కాస్ట్ ఈఎంఐ అమెజాన్ పే ఐసీఐసీఐ కార్డు, అమెజాన్ పే లేటర్, ఎంపిక చేసిన డెబిట్ క్రెడిట్ కార్డ్స్‌ను 23 అక్టోబర్ 2022 వరకు ఉపయోగించండి. అదనంగా కస్టమర్స్ ఇవి కూడా ఆదా చేయవచ్చు 10 లక్షలు ప్లస్ ఉత్పత్తులలో ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి ఆఫర్స్ .కూపన్స్ ద్వారా 10శాతం అదనంగా ఆదా చేయవచ్చు ఇంకా 4వేల ప్లస్ ఉత్పత్తులపై కస్టమర్స్ ఆరోజు డెలివరీ కూడా పొందవచ్చు, రెండువందల వరకు 15శాతం క్యాష్ బ్యాక్ పొందండి, హోమ్, కిచెన్ అవుట్ డోర్స్‌లో మీ మొదటి ఆర్డర్‌పై అన్ని యూపీఐ చెల్లింపులు పై రూ. వేయి 7ఎక్కువ ఆర్డర్స్‌పై రూ. వంద వరకు క్యాష్ బ్యాక్ పొందండి.

# జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి ఆనందంగా చేసుకోండి

## ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య నిపుణులు

ఆరిలోవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ మీ కుటుంబసభ్యులతో ఆనందంగా దీపావళి చేసుకోవాలని ఎల్వీ ప్రసాద్ కార్నియా వైద్య నిపుణులు డా॥ శిల్పా తరణి, రెటీనా కన్సల్టెంట్ డా॥ భావిక్ పాంచల్, కార్నియా యాంటీరియర్ సెగ్మెంట్ కన్సల్టెంట్ డా॥ ముగుందన్ రాజారాజన్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ గత ఏడాది దీపావళి రోజున గాయాలతో అనేక మంది చూపు కోల్పోయారని, గత ఏడాది పదేళ్ల బాలుడి రెండు కళ్లకు తీవ్ర గాయాలవడంతో ఒక కంటి చూపును మాత్రమే తిరిగి చూపుతీసుకు రాగలిగామన్నారు. టపాకాయలు కాల్చే సమయంలో చిన్నారుల తల్లిదండ్రులు తప్పని సరిగా తమ పిల్లలను పర్యవేక్షించాలని, ఏవైనా కాలిన గాయాలు, ఉపద్రవాలను నివారించడానికి మనమందరం ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టపాకులు కాల్చేటప్పుడు రక్షిత కళ్లజోడును ఉపయోగించండి. టపాకాయలు వెలిగించే సమయంలో సింథటిక్ బట్టలు లేదా వదులుగా ఉన్న దుస్తులు వేసుకోకండి, కేవలం మందంగా ఉన్న నూలు దుస్తులు ధరించాలన్నారు. 24 గంటలు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి అందుబాటులో ఉంటుందని, అత్యవసర సమయంలో ఈ నెంబర్ 09346132020కు ఫోన్ చేసి సహాయం పొందగలరని కోరారు.

# భారతి స్కూల్‌లో యాపిల్ డే

ఆరిలోవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో ఉన్న భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో.. స్కూల్ కరస్పాండెంట్ ఎంవి రావు ఆధ్వర్యంలో ఘనంగా యాపిల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు యాపిల్ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. యాపిల్ వేషధారణలో వారి వారి చిన్నారులను చూసి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎంవి రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రామాటాకీస్‌కు వెళ్లే మార్గంలో.. కుంగిపోయిన రోడ్డు!

5వపేజీ తరువాయి

పాటు ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు ప్రవేశించి మట్టి కరిగిపోవడంతో... కల్వర్ట్ కారణంగా రోడ్డు ఉపరితల భాగం కుంగిపోయిందని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు ఒక ప్రకటనలో వివరించారు. బీఆర్‌టీఎస్ రోడ్డును ఏర్పాటు చేసి దాదాపు తొమ్మిదేళ్ళు అవుతుందని జీవీఎంసీ అధికారులు వివరిస్తున్నారు. రోడ్డు నిరా ్మణంలో లోపాలు కారణంగా ఈ ప్రమాదం జరగలేదని, కేవలం భూగర్భ విద్యుత్ కేబుల్ వేసిన అనంతరం.. వాటి పునరుద్ధరణలో జరిగిన లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు గుర్తించినట్టు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.

**ప్రత్యామ్నాయ మార్గం వైపు వాహనాలు మళ్లింపు**

ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రామాటాకీస్‌కు వెళ్లే బీఆర్‌టీఎస్ రోడ్డు ఉపరితల భాగం కుంగిపోవడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా... ప్రతామ్నాయ రోడ్డు మార్గం వైపు వాహనాలను మళ్లించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా వుండేందుకు ప్రజలు అప్రమత్తమయ్యేందుకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు బారికేడ్లు కూడా ఏర్పాటు చేశారు. రెండు, మూడు రోజుల్లో రోడ్డు పునరుద్ధరణ పనులు చేపడతామని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు ఒక ప్రకటనలో వివరించారు.

# మాతృశ్రీ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

5వపేజీ తరువాయి

చెయ్యడం వెనుక రాజకీయ హస్తం ఉందన్నారు. ఫిర్యాదు చేసిన లాయర్ హైకోర్టు లాయర్ రజనీ తనతప్పు తెలుసుకొని మీడియా సాక్షిగా బహిరంగ క్షామాపన చెప్పారు. అంతేకాకుండా నిన్న అమె వెంటవెళ్లిన మాతృశ్రీ సంస్థ సభ్యులు సైతం శుక్రవారం ఉదయం మీడియా ముందుకు వచ్చి దామా సుబ్బారావు తమ సొసైటీ అధ్యక్షులు మాత్రమేనని ఆయన తప్పు ఏంలేదని తాము తెలియక వెళ్లామని వెల్లడించి వివరణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి రామలక్ష్మీ, యు రామక్రృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు నోటు పుస్తకాల పంపిణీ

5వపేజీ తరువాయి

ద్వారా విద్యలో ప్రతిభ కనబరిచే విధంగా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నోటుపుస్తకాలకు పంపిణీ సహకారం అందించిన కామేశ్వరరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ కాళీప్రసాద్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, క్లబ్ సర్వీస్ డైరెక్టర్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణకే ప్రజా మద్దతు

5వపేజీ తరువాయి

సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణ ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, విద్యావేత్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉద్యోగులు మేధావులు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడు రాజధానుల వల్ల రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలో హైదరాబాద్ రాజధానిగా పెట్టుబడులన్నీ అక్కడే పెట్టడం వల్ల మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందలేదని కావున మూడు ప్రాంతాల్లో వికేంద్రీకరణ పెడితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి ఎంపీ బి సత్యవతి మాట్లాడుతూ ప్రజలు ఆకాంక్ష విశాఖ రాజధాని రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వినూత్నమైన పరిపాలన అందించాలన్న సద్దుదేశంతో సచివాలయాలు రైతు భరోసా లాంటి కార్యక్రమాలు పెట్టారని కొంతమంది ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయకుండా చూస్తున్నారని ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ కలిసికట్టుగా వుండాలని కోరారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ గత నెలలో సెప్టెంబర్ 27న నాన్ పొలిటికల్ జేఏసీ మీటింగ్లో ప్రకటించిన ఆదేశాల మేరకు ఈ సమావేశం జరుగుతుందని ఎలక్షన్లో రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలని సీఎం అన్నారని, అమరావతిలో పెట్టుబడులు పెట్టిన పెత్తందారులు ఆటలు సాగవని ఈ ప్రాంత ప్రజలు తరిమితరిమి కొడతారని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ని ప్రజలను రెచ్చగొట్టే విధంగా అక్కడ నాయకుడు మాట్లాడుతున్నాడని కాళ్ళు విరిగిపోయాయని విమర్శించారని జాయింట్ యాక్షన్ కమిటీ వేదిక చెబుతున్నాను, పాదయాత్ర ఆపివేసి వెనక్కి వెళ్ళిపోవాలని రైతులను కోరుకుంటున్నానని అన్నారు. దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా ఐదు సంవత్సరాలు పరిపాలిస్తుందని ఆ సమయంలో కొంతమంది చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని మరి కొంతమంది కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు తీసుకుంటారని చారిత్రాత్మక నిర్ణయాలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటే కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు చంద్రబాబు నాయుడు తీసుకున్నడని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 13 జిల్లాలు 26 జిల్లాలు చేశారని అమరావతి పాదయాత్రకు వస్తున్న రైతులను జిల్లా ఎంట్రన్సలో శాంతియుతంగా బ్లాక్ బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేయాలని పాదయాత్ర జరుగుతున్న ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంధు ప్రకటించాలని స్కూల్, ఆఫీసులు, షాపులు మూసివేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ త్వరలో జిల్లా అంతా ప్రణాళిక రూపొందిస్తామని, మానవహారం, మీటింగులు, రూట్ వ్యాప్ తయారు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# న్యాయ సమీక్షకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

5వపేజీ తరువాయి

ముందుగా సంబందిత డాక్యుమెంట్లను న్యాయస మీక్షకు పంపినట్టు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డిఎస్ఎస్)లో భాగంగా అడ్వాన్స్ మీటరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సర్వీస్ ప్రొవైడర్ (ఎఎంఐఎస్పీ) ద్వారా సంస్థ పరిధిలో 33కెవి 11కెవి ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పాత మీటర్లు చేసేందుకు అవసరమైన ప్రక్రియ కొనసాగుతోందన్నారు. వీటిని నిర్మాణం నిర్వహణ (టోటెక్స్) పద్ధతిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. స్మార్ ్ట మీటర్లకు సంబందించిన పనుల్లో పారదర్శకత కోసం వినియోగదారుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు వీలుగా ఈ డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్లు తెలియజేశారు. ఈ డాక్యుమెంట్లను జ్యుడిషియల్ కమిషన్ అధికారిక వెబ్సైట్ డబ్లు ్యడబ్ల్యుడబ్ల్యు.జ్యుడిషియల్‌ప్రివ్యూ.ఏపి.జీఓవి.ఇన్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. ఈ అంశంపై ప్రజలు వినియోగదారుల తమ సలహాలు, సూచనలు, అభ్యంతరాలను నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జ్యుడిషియల్ కమిషన్ వెబ్సైట్స్ పొందపరచాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీసు లేని సమాజాన్ని ఊహించలేం

5వపేజీ తరువాయి

ఆదుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉందని హామీ ఇచ్చారు. కోవిడ్‌తో చనిపోయిన పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐదు లక్షల రూపాయలు చెల్లించిన విషయాన్ని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేసి, సిబ్బందిపై ఒత్తిడి తగ్గించేందుకు కొత్తగా 6,511 పోస్టుల భర్తీకి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని అమర్‌నాథ్ తెలియజేశారు. దేశ సార్వభౌమాత్వాన్ని సూచించేది మూడు సింహాలు అయితే శాంతిభద్రతల కోసం పనిచేస్తున్న పోలీసు వ్యవస్థ నాలుగో సింహం అని అమర్నాథ్ ప్రస్తుతించారు. పోలీసు కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీస్ సిబ ్బంది శారీరక మానసిక ఒత్తిడిని తట్టుకుని కూడా విధులు నిర్వహిస్తున్నారని ఆధునిక జీవన శైలి పోలీసు వ్యవస్థపై అనేక సవాళ్లు విసురుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం ఎందుకు అంతా సిద్ధంగా ఉన్నామని కమిషనర్ తెలియజేశారు. ఇదిలా వుండగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పొయిన త్రీటౌన్ సీఐ కరణం ఈశ్వరరావు భార్యకు మంత్రి అమర్నాథ్ జ్ఞాపికను అందజేశారు. ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం ఎందుకు అంతా సిద్ధంగా ఉన్నామని కమిషనర్ తెలియజేశారు. ఇదిలావుండగా విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన త్రీటౌన్ సీఐ కరణం ఈశ్వరరావు భార్యకు మంత్రి అమర్నాథ్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి

5వపేజీ తరువాయి

పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురిగాకుండా కాపాడుకోవల్సిన బాధ్యత రెవెన్యూ ఉద్యోగులపై ఉందన్నారు. ఆర్‌టిఐ దరఖాస్తులు పరిష్కరించే సమయంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్ మాట్లాడుతూ గ్రామకరణం వ్యవస్థ ఉన్న పూర్వకాలంలో గ్రామంలో ఎంత భూమి ఉంది, అందులో ప్రభుత్వ భూములు ఎంత ఉన్నాయి, ప్రైవేటు వ్యక్తుల భూములు ఇనామి భూములు వివరాలు ఖచ్చితంగా ఉండేవన్నారు. అదే విధంగా సచివాలయ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములతో పాటు ఇతర భూములకు సంబంధించిన పూర్తి సమాచారం ఉండాలన్నారు. ప్రభుత్వ భూములతో పాటు ఇతర భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడవలసిన అవసరం ఉందన్నారు. ముందుగా రెవెన్యూ అంశాలపై సూచనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వులు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ రిలీజ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాధన్‌లను శాలువా కప్పి రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. అదే ప్రాంగణంలో సర్వ, రీ-సర్వే నిబంధనలకు సంబంధించి భూముల కొలతలకు ఉపయోగించే పాత పద్దతులు, అధునాతన పద్దతులు, పాత రికార్డులు, కొత్త రికార్డులకు సంబంధించి పుస్తకాల ఎగ్జిబిషన్ నిర్వహించారు. దీన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు పరిశీలించారు. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారులు హుసేన్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, మండల రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వయర్లు, గ్రేడ్-2 వీఆర్‌ఓలు తదితరులు సుమారు 450 మంది పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో విప్లవాత్మకం ఏపీ విధానం

5వపేజీ తరువాయి

ప్రజలకు ఇంటి వద్దే ఇంటివద్దే వైద్యసేవలందించడం జరుగుతుందని, వృద్ధులు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన వారికి స్వాంతన కల్గిండం ఫ్యామిలీ డాక్టర్ విధానం ఉద్దేశమని పేర్కొన్నారు.

**అమరవీరులకు సెల్యూట్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర ్భంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నట్లు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం తమ జీవితాలను త్యాగం చేసిన త్యాగధనులకు వందనాలు అర్పిస్తున్నానని అన్నారు. రేయింబవళ్ళు విధి నిర్వహణలో ఉంటూ ప్రజలకు భద్రత కల్పిస్తున్న సమాజ రక్షకులు పోలీసులకు, పోలీస్ అమరవీరులకు నా సెల్యూట్ అని ఆయన పేర్కొన్నారు.

# మరో విప్లవాత్మక మార్పుకు జగన్ శ్రీకారం

5వపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలనే లక్ష్యంగా చేపట్టిన ఈ విధానంని ఆశావర్కర్లు, ప్రజా ప్రతినిధులు, విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ఇంటింటికి వైద్యం అనేదిగా వారంలో ఒక రోజు ప్రతీ గ్రామానికి డాక్టర్ వచ్చి ఆరోగ్య పరిస్థితులు పర్యవేక్షించి వారికి కావలసిన వైద్యం అందించడంతో పాటు అత్యవసర వైద్యం అయితే సిఫారస్ చేస్తారు. కనుక ఈ వినూత్న కార్యక్రమంను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, విశాఖ జిల్లా అగ్రికల్చర్ ఎడ్వైజర్ చైర్మన్ పెదబాబు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, యంపిపి శారదా ప్రియాంక, జెడ్పిటిసి కోరాడ వెంకట్రావు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు డియం అండ్ హెచ్ ఓ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి సునీలా, వైస్ యంపిపిలు యంపిటిసిలు సర్పంచ్‌లు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు పాల్గొన్నారు.

# కార్యరూపందాల్చిన 'ఫ్యామిలీ ఫిజీషియన్' ప్రోగ్రాం

## బకులూరు, ఎం.మాకవరంలలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ

కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఏడాది ఆగస్టు 15న ప్రారంభించిన 'ఫ్యామిలీ ఫిజీషియన్' కార్యక్రమం మండలంలో తొలి సారిగా కంతాకం పిహెచ్‌సి పరిది లోని బకులూరు, రాజేంద్రపాలెం పిహెచ్‌సి పరిధిలోని ఎం.మాకవరంలలో కార్యరూపం దాల్చింది. కంతారం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డా.మాజిదాబేగం నేతృత్వంలో బకులూరు సర్పంచ్ పొట్టికశ్రీను ముఖ్యఅతిధిగా పాల్గొనగా నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్యచికిత్స శిబిర కార్యక్రమంలో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీచేశారు. ఈ సంధర్భంగా వైద్యాధికారిణి మాజిదా బేగం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 104 వాహనం ద్వారా గ్రామాల్లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో 14రకాల వైద్యపరీక్షలు నిర్వహించి, 67రకాల మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో ఆరోగ్యవిస్తరణాధికారి నేతలరమణ, మిడ్‌లెవెల్ హెల్త్‌ప్రొవైడర్ శోభారాణి, సచివాలయ ఎఎన్‌ఎం, రెగ్యులర్ ఎఎన్‌ఎం పార్వతి, మగ ఆరోగ్యకార్యకర్త వేణుగోపాల్, పలువురు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. రాజేంద్రపాలెంపిహెచ్‌సి వైద్యాధికారి డా.సంపత్‌బాబు, సిహెచ్‌ఓ ప్రశాంత్‌కుమార్, హెచ్‌వి డి.లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి, 104 సిబ్బంది ఆధ్వర్యంలో ఎం.మాకవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం నిర్వహించారు.

# బాలికలపై లైంగికవేధింపులకు పాల్పడితే కఠినచర్యలు

## రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ స్కూల్లో చట్టాలపై అవగాహన

కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త



బాలికలను లైంగికవేధింపుల నుండి కాపాడటం తదితర రక్షణ, సంరక్షణ అందరి బాధ్యత అని సీడ సంస్థ కార్య దర్శి వి.సన్యా సిరాజు, చైల్డ్‌లైన్1098 జిల్లాకోఆర్డినేటర్ జి.డేవిడ్‌రాజు అభిప్రాయపడ్డారు. చైల్డ్‌లైన్ 1098 మరియు సీడ్ ఆర్గనైజేషన్ విశాఖపట్నంవారు బాలలరక్షణ, సంరక్షణ మరియు బాలలహక్కుల పరిరక్షణపై విశేషంగా కృషిచేస్తున్న దరిమిలా ఇది గుర్తించిన పాడేరు ఐటిడిఎప్రాజెక్టు అధికారి రోణంగిగోపాలకృష్ణ ఆదేశాలమేరకు అన్ని ప్రభుత్వ గిరిజనసంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలల్లో బాలికలకు,తల్లిదండ్రులకు బాలలహక్కుల పరిరక్షణపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం మండలంలోని రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమపాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధులు గాపాల్గొన్న వారుమాట్లాడుతూ-ఎవరైనా బాలికలపై వేధింపులకు పాల్పడితే చట్టరీత్యా కఠినచర్యలకు గురికావాల్సిందేనని హెచ్చరించారు. చైల్డ్‌లైన్1098 బాలలకు రక్షణకవచంగా పనిచేస్తుందన్నారు. బాలికలను వేధించినా, మోసగించినా, లైంగికదాడులకు పాల్పడినా ఫోక్సోచట్టంప్రకారం కఠినశిక్షకు గురికావాల్సిందేనన్నారు. బాలికలకు ఎటువంటి విపత్కర పరిస్తితులు ఎదురైనా 1098కాల్ చేయాలని కోరారు. ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ మాట్లాడుతూ-పాఠశాలల్లోనేకాదు, సమాజంలోనైనా ఎక్కడైనా బాలికలపై వేధింపులకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకునేందుకు వెనకాడబోమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాలం, ఉపాధ్యాయులు, చైల్డ్‌లైన్‌టీం మీనాకుమారి, కనకమహాలక్ష్మి , ఈశ్వరమ్మ, సుమారు 300మంది బాలికలు పాల్గొన్నారు.

# బోయ, వాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చడం తగదు

## రాష్ట్రప్రభుత్వ 52 జిఓ ప్రతులను దగ్ధంచేసిన గిరిజన సంఘం

కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త



బోయ, వాల్మీకి, బేంతో ,ఒరియా కులస్థులను గిరిజనజాబితాలో చేర్చడం ఏమాత్రం తగదంటూ గిరిజన సంఘాలనేతలు హెచ్చరించారు. ఈ కుల స్థులను గిరిజనజాబితాలో చేర్చే ందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలించేందుకై రాష్ట్రప్రభుత్వం నియమించి ఏకసభ్యకమిషన్ రద్దుచేయాలంటూ శుక్రవారం మండలకేంద్రంలో సిపిఎం. గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా ఈ 52 జిఓ ప్రతులను దగ్ధంచేసారు. రాష్ట్రంలో ఉన్న 28 లక్షల మంది గిరిజనులకు ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తిగా అమలుకాక ఇబ్బందిపడుతుండగా, సుమారు 50 లక్షలు గల బోయ,వాల్మీకి, బెంతో, ఒరియా బిసి కులస్థులను ఎస్టీజాబితాలో చేర్చడం ఏమాత్రం సమంజసంకాదన్నారు. వెంటనే జీఓనెం52ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులు వ్యతిరేకించాలని, గిరిజనమేధావులు, ఉద్యోగులు, అనివర్గాలవారు ఏకతాటిపైకివచ్చి వైసిపిప్రభుత్వ కుయుక్తులను, ఓటుబ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సిఐటియునేత వై.అప్పలనాయుడు, గుంజిగడ్డ చిన్నబాబు, రీమెలశ్రీను, సత్తిబాబు, నాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు సమానంగా క్రీడల పట్ల ఆసక్తి అవసరం

మాకవరపాలె ం అక్టోబరు 21 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబరచి నైపుణ్యం పంపాదించే వారికి చదువుతో పాటు మరింత గుర్తింపు వస్తుందని వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి అన్నారు. ఈమేరకు శుక్రవారం మాకవరపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్లో మండల స్థాయి ఆటలు పోటీలు ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా క్రీడాకారులతో కరచాలనం చేసి వారిని మరింత ఉత్సాహపరిచారు. మండల విద్యాశాఖాధికారి కె.నగేష్ సమక్షంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ఎ.రామయ్య ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి ఆటలు పోటీలు అత్యంత ఉత్సాహబరితంగా సాగాయి. ఈ సందర్భంగా మండల వైసిపి నాయకులు తామరం పెద్దలు గొంతన హరిబాబు ఇటువంటి పోటీలు నిర్వహించడం పట్ల విద్యార్థుల్లో శారీరక దారుడ్యం వృద్దిచెందడంతో పాటు మానసిన ఉల్లాసం అభివృద్ధి చెందిన చదువు పట్ల మరింత ఆసక్తి కనబరచే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఇఓ కె.నగేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికచేయడం జరుగుతుందన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ఎ.రామయ్య మాట్లాడుతూ మండల స్థ ాయి క్రీడా పోటీలు మాకవరపాలెం హైస్కూల్లో జరిపించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని హైస్కూల్ నుంచి కలిసి 130 క్రీడాకారులు హాజరయినట్లు తెలిపారు. క్రీడల పోటీలను మాకవరపాలె ం హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాదరావు పర్యవేక్షణలో పోటీలు నిర్వహంచారు.

# ఎపిఆర్ గురుకుం పాఠశాల విద్యార్ధినులకు నాణ్యమైన భోజనం పెట్టని నిర్వాహకులు

## విద్యాకమిటీ చైర్మన్ గబ్బాడ సింహాచలం

పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త

విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాధు మేరకు స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ హోదాలో పాడేరు ఎపిఆర్ గురుకుల బాలికల వసతి గృహాన్ని శుక్రవారం సాయంత్రం సందర్శించడం జరిగిందని విద్యాకమిటీ చైర్మన్ గబ్బాడ సింహాచలం పేర్కోన్నారు.ఈ సందర్బంగా సాయంత్రం విద్యార్థులకు పెట్టి ఆహారాన్ని తనిఖీ చేయగా నాసిరకం భోజనం పెడుతున్నారని దీంతో ప్రిన్స్‌పాల్‌ని ప్రశ్నించడానికి ప్రయత్నించగా ప్రిన్స్‌పాల్ అందుబాటులో లేరని సింహాచలం తెలిపారు.దీంతో అక్కడే ఉన్న వసతి గృహం వార్డెన్ ను ప్రశ్నించగా తనకు సంబందం లేదని తెలిపారని సింహాచలం తెలిపారు.వైస్ ప్రిన్స్‌పాల్‌ను ప్రశ్నించగా బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ గబ్బాడ సింహాచలం ఆవేధన వ్యక్తం చేసారు.పిల్లలు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చైర్మన్ హోదాలో వెళితే ఇష్టం వచ్చినట్టు వసతి గృహం నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని విద్యార్ధులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టేలా ఉన్నతధికారులు చర్యలు తీసుకోవాలని విద్యాకమిటీ చైర్మన్ గబ్బాడ సింహాచలం డిమాండ్ చేసారు,విద్యార్ధులకు నాణ్యమైన భోజం పెట్టకుండా వ్యవహరిస్తున్న నార్వాహకులపై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేయనున్నామని చైర్మన్ గబ్బాడ సింహాచలం పేర్కోన్నారు.

## కాఫీ, మిరియాల మార్కెటింగ్‌పై రైతులకు శిక్షణ

జి.మాడుగుల, అక్టోబర్ 21 ప్రభాతవార్త



కాఫీ, మిరియాలు మార్కెటింగ్‌పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఐటిడిఏ కాఫీ హెచ్‌ఓ అప్పలనాయుడు, మండల వ్యవసాయ అధికారి రవీంద్రబాబు పాత్రుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయితీ పచ్చన పల్లి, విందుల పలుకు, గొంపం గ్రామాల్లో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాఫీ, మిరియాలు మార్కెటింగ్‌పై రైతులు అవగాహనతో గిట్టుబాటు ధరలు పొందాలని వారు కోరారు. సర్పంచ్ అప్పలమ్మ, కాఫీ లైన్ వర్కర్ బాబురావు ఎఫ్ సి జగదీష్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## భక్తి గీతాల భజన పాటల పోటీలు ప్రారంభం

జి.మాడుగుల, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలో శ్రీ హనుమ ఆశ్రమం పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో సద్గురు సేవాశ్రమం సాయిరాం స్వామీజీ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు భక్తి గీతాలు భజన పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని సాయిరాం స్వామీజీ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి భజన పోటీలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం భజన సాంప్రదాయ సంరక్షణ భజన సంఘాల కళాకారులను ప్రోత్సహించుట కొరకు జిల్లా స్థాయిలో భజనా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21 శుక్రవారం నుంచి 23వ తేదీ ఆదివారం వరకు ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు భజనా పోటీల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.15000, ద్వితీయ బహుమతిగా రూ.10000, తృతీయ బహుమతిగా రూ.5000, ఉత్తమ గాయకునికి రూ.5000, ఉత్తమ హార్మోనిస్టుకు రూ.5000, ఉత్తమ తబలాయిస్టుకు రూ.5000 ఆర్థిక ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భజనా పోటీలకు హాజరైన వివిధ పీఠాల గురువులకు మొమెంటోలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్య రాస బాలరాజు, స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు, పిఏసీఎస్ చైర్మన్ మర్మాని మత్స్యకొండం నాయుడు, ఎపిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మత్స్యరాజు, ఈఓపీఆర్డీ రమేష్, మత్స్య రాజు, వడ్డాది శ్రీనివాసరావు, ఆతవ శ్రీను, భజనా బృందాలు, భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్.వివేకరెడ్డి గొడ్డలివేటుని గుండెపోటుగా మార్చిన జగన్ రెడ్డి

### సొంత చెల్లెలికే న్యాయం చెయ్యలేనివాడు రాష్ట్ర ప్రజలకు ఇంకేం న్యాయం చేయగలడు :మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి

జి.మాడుగుల, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సొంత బాబాయ్ అయిన వైఎస్ వివేకరెడ్డి హత్య జరిగి నేటికి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికి సొంత చెల్లి సునీత రెడ్డికి నేటి వరకు న్యాయం చెయ్యలేని చేత కాని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఇంకేం న్యాయం చేకూరుస్తాడని ఆమె అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జి.మాడుగుల మండలంలో జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివేక రెడ్డిది హత్య అని తెలిసినప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గుండెపోటుగా మార్చి ఒక కట్టు కథ చెప్పారని ఆమె అన్నారు. హత్య చేసింది.. చేయించింది ఒకరైతే. ఆ హత్యను నారా చంద్రబాబు నాయుడు మీద నేరం మోపాలని ఎంతో ప్రయత్నం చేసి గతంలో నారా వారి రక్త చరిత్ర అంటూ తాటికాయ అంత అక్షరాలతో తప్పుడు రాతలు రాయించిన మీకు నేడు ఏమి జరిగింది. ఈ రోజు న్యాయం ఎవ్వరి వైపు చూపిస్తుంది జాగన్రెడ్డి అని ఆమె ప్రశ్నించారు. ఆ రోజు ఆంధ్ర రాష్ట్ర పోలీసుల మీద నాకు నమ్మకం లేదు పక్క రాష్ట్రానికి సంబంధించిన సీబీఐకి కేసు అప్పజెప్పాలని చెప్పిన మీకు ఈ రోజు తగిన శాస్తి జరిగి నేడు సుప్రీంకోర్టు పక్కరాష్ట్ర పోలీసులకు ఈ కేసు అప్పజెప్పుతూ ఇస్తున్న తీర్పుతో ఆంధ్ర రాష్ట్ర పోలీసులు దిగజారుడుతనం ఎంత వుందో అర్థమైంది జగన్ రెడ్డి అని ఆమె ప్రశ్నించారు. ఈ కేసులో అప్రోవల్‌గా మారిన దస్తగిరి లతోపాటు ఎర్రగంగిరెడ్డి, శివశంకర్ రెడ్డి మరో ఎంపీలను రిమాండుకు పంపడం కూడా జరిగిందన్నారు. అయితే కుక్కని చంపడం, గన్ మేన్లను మార్చడం, అన్నింటినీ పసిగట్టిన అత్యుత్తమ న్యాయస్థానం మంచి నిర్ణయం తీసుకొందని ఆమె అన్నారు. కావున ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చెయ్యాలని ఆమె డిమాండ్ చేశారు.

## మళ్ళీ వాయిదా పడిన భూ వేలం

మాడుగుల అక్టోబర్ 21, ప్రభాతవార్త



మాడుగుల వేణుగోపాల స్వామి వారి ఆలయానికి చెందిన భూములకు శుక్రవారం దేవాలయంలో నిర్వహించిన వేలం మరలా వాయిదా పడింది. గతంలో కూడా ఈ భూములకు వేలం నిర్వహిస్తే రైతులు రాకపోవడంతో వాయిదా వేసి శుక్రవారం నిర్వహించగా ఈ సారి రైతులు రాకపోవడంతో పాటు, వచ్చిన ఒకరిద్దరు కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పాడేందుకు ముందుకు రాలేదు. ఈ ఆలయానికి రావికమతం మండలం కానాడలో సర్వే నెం.3లో 29.60 ఎకరాలు భూ వసతి వుంది. ప్రతి మూడేళ్లకు ఒకసారి వేలం వేసి ఆ మొత్తాన్ని ఆలయ నిర్వాహణకు ఖర్చు చేస్తారు. ఈ సారి కూడా రైతులు ఆసక్తి చూపక పోవడం తో వాయిదా వేస్తున్నట్టు దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎస్‌వి బి.సత్యనారాయణ మూర్తి చెప్పారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల ఆటల పోటీలకు క్రీడాకారుల ఎంపిక

యలమంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



పట్టణంలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారంనాడు మండల స్థాయి అంతర్ పాఠశాలల బాలికల ఆటల పోటీలకు ఎంపికలను మండల, నియోజకవర్గ స్థాయి కో-ఆర్డినేటర్ పిడి మూర్తి ఆధ్వర్యంలో బాలుర, బాలికల ఎంపికలలో రెండో రోజు బాలికల ఎంపికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆర్.వి.అప్పారావు ప్రారంభించారు. అండర్ 14,17 కేటగిరీల లో తొమ్మిది క్రీడాంశాలలో బాలికలను ఎంపిక చేశారు. ఈ క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో జరగబోయే బాలికల ఎంపికలో యలమంచిలి మండలం తరపున ఎన్నికైన క్రీడాకారులు పాల్గొని జిల్లా స్థాయి పోటీ పడతారని తెలిపారు. మండల వ్యాయామ ఉపా ధ్యాయులు మూర్తి, షబ్బీర్, సుజాత, చంద్రరావు, సూర్యప్రభ, శారద, రమణబాబులు పాల్గొన్నారు.

## ఘనంగా అనంతుని పవిత్రోత్సవాలు ప్రారంభం

పద్మనాభం అక్టోబర్ 21 ప్రభాతవార్త



పద్మనాభం మండలం గోస్తని నది తీరాన వెలసియున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి పవిత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని పూలమాలలతో సుందరంగా శోభాయమానంగా అలంకరించి రామ తీర్థాలు విజయనగరం సింహాచలం తదితర ప్రాం తాల నుంచి వచ్చిన రిత్వికులు పవిత్రోత్సవాలను ప్రారంభించి వేద పండితులు పుట్టమన్ను తీసి అంకురార్పణ పూజలు చేశారు. శుక్రవారం ఉదయం ఉత్సవాలలో భాగంగా స్వామివారికి విశేష పూజలు చేసి వేద పండితులు ఆలయ ప్రదక్షణ చేసి అగ్ని మధనం నిర్వహించిన అనంతరం హెూమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల ఎంపీపీ కే రాంబాబు, వివిధ గ్రామాల ప్రజలు భక్తులు స్వామివారి పవిత్రోత్సవాలను తిలకించి ఆనందించారు.

## జీవో 52ను తక్షణమే రద్దు చేయాలి

చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 21 ప్రభాతవార్త



బోయ, బెంతు, ఒరియా కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 52ను, తక్షణమే రద్దు చేయాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా చింతపల్లి మండలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో జీవో నెం 52న, కళ్లను శుక్రవారం దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ, బెంతు, ఒరియా కులస్తులను గిరిజన జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనందంతో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికార పార్టీలో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులు వ్యతిరేకించాలని ఆయన తెలిపారు. గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చాలన్న నిర్ణయాన్ని గిరిజన ప్రజా సంఘాలు వ్యతిరేకించినా పట్టించకపోవడంతో 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు గిరిజన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయనన్నారు. ఇప్పుడు కూడా వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండి రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటు బ్యాంకు కోసం, రాజకీయ లబ్ధికోసం గిరిజన హక్కులు, చట్టాలపై నీరుగార్చే నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని ఆయనన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే మరో గిరిజన ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కె. సింహాచలం,ఎం రాంబాబు, సత్యనారాయణ, పి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మూడున్నర ఏళ్ల పాలనలో చేసిందేమీ లేదు

### తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్

చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబరు 21 ప్రభాతవార్త



గడచిన మూడున్నరేళ్లుగా వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ అన్నారు. శుక్రవారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ గత తెదేపా ప్రభు త్వంలో ఏకైక రాజధానిగా అమరా వతిని అభివృద్ధి చేస్తున్నప్పటికీ వైకా పా ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అమలు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధిని విస్మరించారన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ ఈ ప్రభుత్వం నియం తలా వ్యవహరిస్తుందన్నారు. ప్రతిపక్షాలు నిర్వహించవలసిన పాత్రను కూడా అధికారపక్షమే నిర్వ హిస్తూ ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకో, బంద్‌లు నిర్వహించడం ఆ ప్రభుత్వం యొక్క వైఫల్యం అన్నారు. గడచిన మూడున్నరేళ్ళలో వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాజ ధాని అమరావతిని అభివృద్ధి చేయలేని ఈ ప్రభుత్వం మూడు రాజధానులంటూ కొత్త పల్లవిని అందుకుని రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులను ఏ మార్చారన్నారు. నాటి పాదయాత్రలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమానికి పూనుకున్నారన్నారు. స్వచ్ఛందంగా పాదయాత్ర చేస్తున్న రైతులకు సంఘీభావం తెలపడాన్ని కూడా ఈ ప్రభుత్వం రాజకీయం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే అప్పటి తెదేపా ప్రభుత్వం, ప్రజలు స్వాగతించారని గుర్తు చేశారు. నేడు అమరావతి రాజధాని రైతులు స్వచ్ఛందంగా పాదయాత్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమించే ఎవరి కైనా ప్రతిపక్ష పార్టీలు సంఘీభావం తెలపడంలో తప్పు లేదన్నారు. సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరిని అధికార పార్టీ టార్గెట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రభుత్వ అసమర్థత వలన అరకు పార్లమెంటు పరిధిలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు అన్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఒక్క గృహాన్ని కూడా మంజూరు చేయలేదని గత ప్రభుత్వం మంజూరు చేసిన అనేక గృహాలకు బిల్లులు కూడా చెల్లించకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం అంటూ వైకాపా కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా రూపొందించుకొని ఈ పాలకులు అధికారులను వెంటేసుకొని తిరుగుతున్నారని ఆయన ఆక్షేపించారు. మూడువేల రూపాయల పెన్షన్ అందిస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చారన్నారు. అదే క్రమంలో అమ్మ ఒడి విషయంలోనూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారన్నారు. వివిధ కారణాలను సాకుగా చూపి రేషన్ కార్డులను తొలగించారాన్నారు. వైకాపా వైఫల్యాలే రాబోవు ఎన్నికలలో తెదేపాకు శ్రీరామరక్ష అవుతాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, నాయకులు బాకూరు కృష్ణంరాజు, కంకిపాటి పెద్దబ్బాయి, లకే చిన్నబ్బాయి, లోచల రాజారావు, జేవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక సూపరింటెండెంట్‌గా డా.కీర్తి

చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 21ప్రభాతవార్త



స్థానిక వైద్య విధాన పరిషత్ తాత్కాలిక సూపరింటెండెంట్‌గా ప్రసూతి వైద్య నిపుణులు కీర్తి, ప్రప్రథమ మత్తు వైద్య నిపుణులుగా కె రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి నుంచి బదిలీపై వచ్చిన ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించడాన్ని తోటి వైద్య సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటి సిబ్బంది సహకారంతో ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సుధాశారద, హిమబిందు, ప్రసన్న, లాబ్ టెక్నీషియన్ అనిల్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ సంస్మరణ దినోత్సవం

చింతపల్లి(నర్సీపట్నం)అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు సమీపంలో మావోయిస్టులకు వ్యతిరేక కార్యక్రమాల్లో భాగంగా గ్రేహౌండ్ పార్టీకి నాయకత్వం వహించిన స్వర్గీయ ఎస్ఐ కే.ప్రసాద్‌బాబు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఉండిపోతారని సీతారామరాజు జిల్లా కాపు సంక్షేమ అధ్యక్షులు, కంజుమర్ రైట్స్ కన్వీనర్ దూనబోయిన రమణ అన్నారు. పోలీస్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి తుని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2013లో దేశంలోనే అత్యంత ఉత్తమమైన శౌర్య పథకం అశోకచక్ర పురస్కారం ఆయన మరణానంతరం కేటాయించారని ఇది మనందరికీ గర్వకారణం అని తెలిపారు. విధుల్లో నిబద్ధత పాటిస్తూ మావోయిస్టులపై పోరాటంలో అనిర్వచనీయమైన నాయకత్వంతో త్యాగనిరతిని చాటుకొన్నారని గుర్తు చేశారు. వివిధ హెూదాలో ఉన్న ఆ యొక్క కుటుంబానికి ప్రత్యేకత ఉందని ఆయన తెలిపారు.

## ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎండిఓ దెందుకూరి


నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు లబ్ధిదారులకు సూచించడంతో పాటు సచివాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. శుక్రవారం మండలంలోని ఉపమాక సచివాలయ పరిధిలో నిర్మాణం అవుతున్న ఇండ్ల నిర్మాణాలను ఇంజనీరింగ్ సిబ్బందితో పరిశీలించారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఆయనతోపాటు హౌసింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా అమ్మవారి పూజా కార్యక్రమం

నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని కాగిత గ్రామంలో దుర్గమ్మ దేవి 13 ఆలయ వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాలు గత మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజులు ఏకధాటిగా భజన కార్యక్రమం జరుగుతుంది. శనివారం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరారు.

## అట్టహాసంగా మండల క్రీడల పోటీలు ప్రారంభం

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : వీసం

నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండల స్థాయిలో ప్రారంభమైన క్రీడలు పోటీలు అట్టహాసంగా నక్కపల్లి క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. పిడి కుందూరు రాజు ఆధ్వర్యంలో హెచ్ఎం లలిత కుమారి సారధ్యంలో శుక్రవారం పోటీలను ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీలకు సిద్ధమయ్యారు. ఈ పోటీలను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉల్లాసాన్ని ఇస్తుందని అన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చైర్మన్ కర్రి పద్మ, వైస్ చైర్మన్ లోవ కన్నబాబు, హాకీ సెక్రటరీ తాతాజీ, హాకీ కోచ్ రాంబాబు, ఉపాధ్యాయులు ఎన్.అప్పారావు, బాబూజీ, సత్యవతి, విమలా దేవి, శ్రీదేవి, రాంకుమార్, దేవుళ్ళు, కిషోర్, శ్యామ్, నాగమణి, నారాయణమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఫ్యామిలీ డాక్టర్

నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన మీ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మండలంలోని దేవవరం గ్రామంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సచివాలయంలో గోడిచెర్ల పీహెచ్సీ వైద్యులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ సుకన్య కీర్తి సారధ్యంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సర్పంచ్ గొర్ల రాఘవ్ కుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనారోగ్యంతో ఇంటి వద్ద ఉన్నవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించారు. 120 మంది వరకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్దకు వైద్యాన్ని పంపించిన కార్యక్రమం అద్భుతమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 104 వాహన నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ దండు బలరామరాజు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహ మూర్తి ఉప సర్పంచ్ వేగేసిన చంటి లతోపాటు వరలక్ష్మి ఉన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన

మాధవధార, అక్టోబర్ 21 ప్రభాతవార్త



అనిల్ నిరుకొండ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రవాణా శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాహన దారులకు, వెనుక కూర్చున్న వారికి హెల్మెట్ ధారణ కొరకు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం అనిల్ నిరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సమావేశ మందిరంలో రహదారి భద్రతకు సంబంధించి అవ గాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యాకమంలో ఎం.బుచ్చిరాజు మోటారు వాహన తనిఖీ దారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, నడిపేవ్యక్తి కాకుండా వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ముందునున్న వ్యక్తియే కాకుండా వెనుక వున్నా వ్యక్తి కూడా రక్షించబడతారని, అలాగే అతి వేగంగా వాహనాన్ని నడుపకూడదని, ప్రమాదం జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రుని ఆసుపత్రికి తీసుకుపోవు వ్యక్తికి ప్రభుత్వం రూ.5000 బహుమానం ప్రకటించారని తెలియజేశారు. నేడు సాయంత్రం రవాణా శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ద్వి చక్ర వాహనదారులకు వెనుక కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ ధారణ కొరకు మద్దిలపాలెం వద్ద అవగాహన కార్యక్రమం జరిగింది. ద్వి చక్ర వాహన దారులకు మద్దిలపాలెం వద్ద ప్లే కార్డులు ప్రదర్శన చేస్తూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చుని వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించాలని అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, అధిక వేగంతో వాహనం నడపరాదని, రహదారి భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆర్ సిఎచ్.శ్రీనివాస్, మోటార్ మోటార్ వాహన తనిఖీదారులు, బుచ్చిరాజు, గణేష్ రెడ్డి, సహాయక మోటార్ మోటార్ వాహన తనిఖీ దారులు శ్రీనివాస యాదవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం కొన సాగుతాయని, కనుక ద్వి చక్ర వాహనదారులు, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సహకరించాలని కోరడమైనదని తెలిపారు.

## అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

### పాడేరు ఎమ్మెల్యే కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మంగళగిరిలో సి.సి.ఎల్.ఎ వారి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద్ అధ్యక్షతన జరిగిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా అసైన్డ్ భూమి హక్కు దారుల హక్కులు - సమస్యలపై జరిగిన సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కమిటీ సభ్యులైన కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో భూమిలేని ప్రతి పేద గిరిజనుడికి భూమి కల్పించాలని తద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితం జీవించడానికి సహాయం చేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు. భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం తగు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని పకడ్బందిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి కోరారు.

## రూ.కోటితో కాలనీలో రహదారులు, కాలువలు నిర్మాణం

### హై స్కూల్ కాలనీలకు మహాదశ : ఉప ముఖ్యమంత్రి బూడి

మాడుగుల అక్టోబర్ 21 ప్రభాతవార్త



మాడుగుల హైస్కూల్ ప్రాంతంలో గల మూడు కాలనీలకు మహర్దశ పెట్టింది. ఆ కాలనీవాసులు ఎంతకాలంగా ఎదురు చూస్తున్న కాలువలు రహదారులు నిర్మాణానికి మార్గం సుగమం అయ్యింది. ఇందుకోసం కోటి మూడు లక్షల ఇరవై వేల రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఇక్కడ టీచర్స్ కాలనీ అర్బన్ కాలనీ, నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలు ఉన్నాయి. అయితే లోతట్టు ప్రాంతం కావడంతో మిగిలిన రోజుల కన్నా వర్షాకాలంలో అక్కడ ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. కేవలం కొన్ని చోట్ల మాత్రమే రహదారులు, కాలువలు ఉన్నాయి. దీంతో మూడు కాలనీలో పూర్తిస్థాయిలో రహదారులు కాలనీ నిర్మించాలని అక్కడి ప్రజలు కోరుతున్న నేపథ్యంలో స్పందించిన ఉప ముఖ్యమంత్రి శుక్రవారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీ.రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు విజయలక్ష్మి, మహేశ్వరి, వైసిపి నాయకులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు హేమంత్ మోదకొండ, అచ్యుతం ఉన్నిష, ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి

మాడుగుల అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శుక్రవారం సాయంత్రం మాడుగుల సెంట్ ఆన్స్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని పళ్ళు పంపిణీ చేశారు. అయితే వృద్ధాశ్రమానికి కలువ సమస్య ఉందని నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకురాగా పరిశీ లించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి వృద్ధాశ్రమాన్ని సందర్శించిన పట్ల నిర్వాహకులు వృద్ధులు ధన్యవాదాలు తెలిపారు.

# జాబ్‌మేళా ద్వారా యువతకు జీవనోపాధి

పాలకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త



జాబ్‌మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలతో జీవనోపాధి కలుగుతుందని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఎంఎల్‌సి విక్రాంత్ ఎంపికైన నిరుద్యోగ యువతీ యువకులకు నియామకపు ఉత్తర్వులు అందించి తదనంతరం మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించేందుకు జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత దగ్గరకు కంపెనీ ప్రతినిధులను తీసుకొచ్చి ఉపాధి కల్పించి వారి భవిష్యత్తుకు అవకాశం చూపించడం మంచి పరిణామమన్నారు. యువతకు ఉద్యోగాలు వస్తాయని వేచి చూడకుండా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు మంచి స్పందన రావడం సంతోషకరమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి నిరుద్యోగ సమస్యను పారద్రోలేందుకు చర్యలు తీసుకునే ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ జాబ్‌మేళాలో మొత్తం 12 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. సుమారు 1235 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 322 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. 109 మంది తుది జాబితాకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దనరావు, జిల్లా ఉపాధి కల్పనా సంస్థ అధికారి రవీంద్ర, బిటివాడ సర్పంచ్ నరసింహానాయుడు, కళాశాల అధ్యాపకులు పి.ప్రభాకరరావు, బి.రాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణాల్లో ప్రతి ఇంటికి ఫ్యామిలీ డాక్టర్

పాలకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల ప్రవేశపెట్టిన సరికొత్త కాన్సెప్ట్‌ను పాలకొండలో ప్రయోగించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ఫ్యామిలీ డాక్టర్లు వెళ్లి అనారోగ్యానికి గురైన వారికి వైద్యసేవలందించే కార్యక్రమం శుక్రవారం మండలం లోని దోమడ సచివాలయంలో ప్రారంభించారు. ఎం.సింగుపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, 104 సిబ్బంది కలిసి ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించి 42 మంది రోగులను సందర్శించి వారికి బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్ష, జీజీ వంటి వైద్యపరీక్షలు చేశారు. ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎం.సింగుపురం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవికుమార్, 104 వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీదేవి, డిఇఒ విస్సు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ పార్వతి, 104 జిల్లా మేనేజర్ రాజశేఖర్‌లు శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు సలహాలు అందించారు.

# పాలకొండ నియోజకవర్గంలో టిడిపి జయకేతనం

పాలకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గంలో ఎంఎల్‌సి ఎన్నికలతో పాటు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ జయకేతనం ఎగురవేయాలని, దీనికోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పనిచేసి టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడికి కానుకగా ఇవ్వాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి ఆకాంక్షను వ్యక్తం చేశారు. పాలకొండలో స్థానిక షిర్డిసాయి కళ్యాణమండపంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆమె సమావేశమై అభ్యర్థించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పట్టభద్రుల జాబితాను తయారు చేసి ఓటర్ల నమోదును వేగవంతం చేయాలన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న అక్రమాలు, వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజెప్పి తన గెలుపునకు అందరూ సమిష్టిగా కృషిచేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు కలమట సాగర్ మాట్లాడుతూ ఎంఎల్‌సిగా నిమ్మక జయకృష్ణను, ఎంఎల్‌సిగా కుమారి లక్ష్మిని గెలిపించి నియోజకవర్గంలో టిడిపి సత్తా చాటాలన్నారు. తనను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు టిడిపి పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ నాలుగు మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అధికార పార్టీ నాయకులు అక్రమాలపై గళం విప్పాలన్నారు. కార్యక్రమంలో దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మాజీ ఎంపిపి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్‌కుమార్, టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చెత్తపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సచివాలయం శానిటేషన్ కార్యదర్శులను కోరారు. స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆవరణలో జగనన్న స్వచ్ఛ సంకల్పం క్లీన్ ఏపీపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతే ధోరంగ్ కార్యక్రమంలో భాగంగా కమీషనర్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఇంటి వద్ద ఉన్న రంగుల బుట్టల్లో తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువులు పెంచి మొక్కలకు వినియోగించాలని, ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలు గురించి వివరించారు. స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి వీరిని అభినందించారు.

# సర్పంచ్ చెక్‌పవర్ ఎందుకు రద్దు చేయించారు

ఆమదాలవలస, అక్టోబర్ 21 ప్రభాతవార్త



జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి నీరు అందించే విధంగా జి.కె.వలస గ్రామంలో రూ.51లక్షలతో ఇంటింటికి కొళాయి కాలువలు గురువారం శాసనసభాపతి తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. చేసిన అభివృద్ధి గురించి సీతారాం వివరించే క్రమంలో గ్రామస్థులతో పాటు చెక్‌పవర్ రద్దు కాబడిన సర్పంచ్ పంగ సుగుణతో పాటు గ్రామస్థులు ఒక్కసారి స్పీకర్ చుట్టుముట్టడించారు. మా సర్పంచ్ సుగుణ్ని ఎటువంటి అవినీతి ఆరోపణలు లేనప్పటికీ వ్యక్తిగత కక్షతో చెక్‌పవర్ రద్దు చేయడం ఎమిటని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులకు సర్పంచ్ తీర్మానం లేకుండా బిల్లులు చెల్లించాలని పలుమార్లు (స్పీకర్) ఒత్తిడి చేశారని, స్పీకర్ మాట వినకుండు సర్పంచ్ చెక్‌పవర్ రద్దు చేస్తారా ఇది ఏమి న్యాయమని ప్రశ్నించారు. స్పీకర్ కలుగజేసుకుని ఏదైనా సమస్యలు ఉంటే కార్యాలయానికి రావాలని అక్కడ నుంచి వెనుదిరిగారు. వెంటనే గ్రామస్థులు కలుగజేసుకుని గడపగడపకు ఇంటింటి వస్తారు కదా అప్పుడు మా వద్ద ఏమిటో మాట్లాడాలని హెచ్చరించారు. అనంతరం నిమ్మతోడ్డ గ్రామంలో నాడునేడు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ నాడునేడు కార్యక్రమంలో భాగంగా ఈ నియోజకవర్గంలో రెండో విడతగాను 200పాఠశాలలను ఆధునీకరణకు అనుమతులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చిరంజీవినాగ్, వైఎస్ ఎంపిపి సోమరాజు జగన్నాధం, సర్పంచ్ ఎస్.శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుబిల్లి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంఆర్ దుప్పల రామారావు, ఉపాధ్యాయులు తమ్మినేని పాపారావు, ఆరోడ్బల్లు ఎఇ చంద్రమౌళి, ఎఇ అంజనేయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ రుణాలు విస్తరణ చేయడానికి హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ప్రణాళికలు

నరసన్నపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గృహ రుణాలు విస్తరణ చేయడానికి హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ప్రణాళికలు సిద్దం చేసింది. భారతదేశంలోని ప్రధాన గృహరుణ సంస్థల్లో ఒక్కటైన హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తమకులో కొత్త కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. కొత్త కార్యాలయం యూనిట్ నెంబర్ 104, సిటీ టవర్స్, ఎన్‌హెచ్ 5 చంద్రబోస్ రోడ్, తమకులో ప్రారంభించామని హెచ్‌డిఎఫ్‌సి రిజనల్ బిజినెస్ హెడ్ రాజన్ టాండన్, మేనేజింగ్ డైరెక్టర్ రేణు సుద్ కర్నాడ్ వెల్లడించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారి 14వ శాఖ అని తమకు పనిన ప్రాంతాల్లో విస్తరించి ఉన్న కస్టమర్లు తమ కలల ఇంటిని కొనుగోలు చేసేందుకు గృహ రుణాలను పొందేందుకు కొత్త కార్యాలయం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కొత్త ప్రాంగణాన్ని ప్రారంభం చేసేటప్పుడు కస్టమర్ సౌలభ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడిందని, ఈ కొత్త కార్యాలయం సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.15 వరకు, శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు తెరిచి ఉంటుందని, ప్రతి నెలా మూడో శనివారం కార్యాలయానికి సెలవు అని చెప్పారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

సంతబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం భావనపాడు మెరైన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ దేముల్లు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ దేముల్లు మాట్లాడుతూ అసాంఘిక శక్తులతో పోరాడి ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీర త్యాగాలను అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్మరించుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరుల త్యాగాలు వృధా కావన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి పోలీస్ పాటు పడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలకృష్ణ, మహాలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పైపులైన్లతో పంట పొలాలను ధ్వంసం చేస్తున్న ఐజీసీ కంపెనీ-ఆందోళన చెందుతున్న రైతులు

సంతబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం, ఇజ్జువరం పంచాయతీలో ఐజిసి కంపెనీ వచ్చిన పంట పొలాలు నాశనం చేస్తూ పైపులైన్లు వేస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరోరెండు నెలల్లో పంట చేతికి వస్తుందని ఆశిస్తున్న తరుణంలో పైపులైన్లు వేసి పంట పొలాలను ధ్వంసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అంగీకారం లేకుండా, కనీసం ముందస్తు సమాచారం లేదని పరిహారం అసలే లేదని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దపెద్ద యంత్రాలతో పాటు పొలాలను ఇష్టానుసారం ధ్వంసం చేస్తుండడంతో స్థానిక రైతులు అడ్డుకున్నారు. ఈ పనుల గురించి కాంట్రాక్టర్‌ను నిలదీస్తే రైతులను బెదిరిస్తున్నారని తెలిసిలాపురంకు చెందిన బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు నంబూరు షణ్ముఖరావు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో రైతుల భూములను కార్పోరేట్ కంపెనీలు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నా ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. రైతులు కలిసికట్టుగా పోరాడాలని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు, కొల్లి యల్లయ్యలు అన్నారు. ప్రభుత్వం కంపెనీ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించేంత వరకు పనులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

# అభివృద్ధి చెందిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం అన్యాయం

కొత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన బెంతు ఒరియా, బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా నిరసిస్తూ గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మక అప్పన్న తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం గుర్తించిన గిరిజనులను అభివృద్ధికి దూరంగా ఉంచుతూ నకిలీ గిరిజనులకు ఎటువంటి రాజ్యాంగ ప్రామాణికాలు లేకుండా ఉన్న బెంతు ఒరియా, బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇవ్వడం గిరిజనుల పట్ల వైకాపా ప్రేమ ఏపాటిదో అర్థమవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకోవడం మానుకోవాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి సామ్యూల్ ఆనంద్ కమిషన్ ఆధారంగా ఇచ్చిన జీఓ నెంబర్ 52ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉధృత ఉద్యమాలు చేపడతామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల స్థాయి గిరిజన నాయకులు సవర గణపతి, సవర వెంకి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

సంతకవిటి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలో సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రమణకుమారి అన్నారు. శుక్రవారం మామిడిపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్, ట్రయరన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మందరాడ ప్రాథమిక కేంద్రం వైద్యులు వెంకటేష్, రామచైతన్యలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం మామిడిపల్లి సచివాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం గుళ్ల సీతారాంపురం గ్రామంలో రోడ్డు పక్కనే కొబ్బరి బొండాలు, దేతను చూసి ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమం గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. సంతకవిటి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నాగేంద్రప్రసాద్ సిబ్బంది రవికుమార్, సత్తిరాజు, సత్యకుమార్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వందువదార సతీమణిగా చేసిన సేవలు చిరస్మరణీయం

వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



స్వర్గీయ మాజీ ఎంపీ, ఎమ్మెల్యే విశ్వాసరాయి నరసింహ రావు దొర (వందువదార) సతీమణిగా చేసిన సేవలు అజరామరమని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర అన్నారు. శుక్రవారం మండలంలోని వండువ గ్రామంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మాతృమూర్తి శాంతకుమారి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో భర్తలు తీరిక లేని సమయాల్లో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమని అన్నారు. వండువదొర ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారని ఆ బాటలోనే కుమార్తె కళావతి కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్‌పిటిసి జంపు కన్నతల్లి, వండువ సర్పంచ్ మిడతాన కళ్యాణి, గోవిందనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# బెంతు ఒరియాలను గుర్తించండి... స్థితిగతులను తెలుసుకోండి

కంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఈ ప్రాంతంలో గల అసలైన బెంతు ఒరియాలను గుర్తించాలని వారి స్థితిగతులను కూడా తెలుసుకోవాలని ఇచ్చాపురం నియోజకవర్గ బెంతు ఒరియాలు కోరారు. శుక్రవారం కంచిలి మండలం తలతంపర గ్రామంలో ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. బెంతు ఒరియా జిల్లా ఉపాధ్యక్షులు కవిటి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ రజనీరాజు, తలతంపర సర్పంచ్ జగబంధు దొళాయి, కంచిలి మండల ప్రత్యేక ఆహ్వానితులు అనంత్ దొళాయి మాట్లాడుతూ ఎట్టకేలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాంతంలో గల అసలైన బెంతు ఒరియాలపై అధ్యయనం కోసం త్రినాథ్ ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేశారని దీనికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ ఇన్‌ఛార్జ్ పిరియా సాయిరాజ్‌లకు బెంతు ఒరియాల కోసం చేస్తున్న కృషికి కమిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి కమిటీ ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఈ ప్రాంతంలో గల బెంతు ఒరియాల స్థితిగతులను తెలియజేయడంతో వెంటనే ఆయన కమిటీ ఏర్పాటు చేశారని ఆ కమిటీ ఉంటుందాగానే మరో కమిటీ ఏర్పాటు చేయడంతో తామంతా హర్షం తెలియజేస్తున్నట్లు తెలిపారు. కొంత మంది నకిలీ వడ్డి కులస్తులు బెంతు ఒరియాలుగా చెప్పుకుంటూ ఉద్యోగాలు పొంది ఉన్నారని వీరి వలన అసలైన బెంతు ఒరియాలకు గుర్తింపు జరగడం లేదని వడ్డి కులస్తులు నకిలీ ధృవపత్రాలు వలన కొంత మంది గిరిజన నాయకులు అసలైన బెంతు ఒరియాలపై తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని గిరిజన నాయకులు అసలైన బెంతు ఒరియాల స్థితిగతులు తెలుసుకోవాలని చెప్పారు. నకిలీ బెంతు ఒరియాలపై పోరాటం సాగిస్తే తామంతా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిటి పిఎసిఎస్ ఛైర్మన్ దేవరాజుసాహు, శివబిసాయి, ఎంపిటిసి బృందావన్‌సాహు, మాజీ ఎంపిటిసి మోహన్‌ఫుక్కి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పోలీసులు

కంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ప్రజల సేవల కోసమే అహర్నిశలు పోలీసులు సేవలందిస్తున్నారని కంచిలి ఎస్సై చిరంజీవి పేర్కొన్నారు. శుక్రవారం పోలీసు అమరవీరోత్సవం సందర్భంగా కంచిలి మండలం సోంపేటపుట్టుగ గ్రామంలో అమరవీరుల రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ప్రజలకు అన్ని వేళలా పోలీస్ సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజల కోసం ఎంతో మంది పోలీసులు అమరులవుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయొద్దు

కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



జనసేన పార్టీ నాయకుల వలన ఎన్నో కుటుంబాలు నాశనమవు తున్నాయని మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజారామకృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె.రంజాన్ రాజభూషణ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని పిల్లలకు రెచ్చగొడుతూ వారిపై పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేస్తున్నారని వారు అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి విశాఖ పరిపాలన రాజధానితో సాధ్యమన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ విశాఖ రాజధానికి మద్దతు తెలపాలని అన్నారు. విశాఖలో వైసిపి మంత్రులపైన, నాయకులపైన, ముఖ్యంగా మహిళ మంత్రిపైన జనసేన శ్రేణులు, వారి మద్దతుదారులు రాళ్లు విసరడం, చీపురుకట్టలు విసరడం ప్రజాస్వామ్య వ్యతిరేకమన్నారు. ఉత్తరాంధ్ర మేధావులు జిల్లాలని వారి కదుపులు కొట్టొద్దని వారు కోరారు. ఇటీవల జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ వైసిపి శ్రేణులను చెప్పుతో కొడతానని అనడం, నోటికి వచ్చినట్లు అనడం సభ్యసమాజంలో తల వంచుకునే విధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో దుక్క వెంకటరావు, శివ, తదితరులు ఉన్నారు.

# లోకేష్‌ను కలిసిన 'బోయిన'

కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ల సమావేశంలో కోటబొమ్మాళి చెందిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ వైశ్య బిసి సాధికార సమితి కన్వీనర్ బోయిన గోవిందరాజులు పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను,రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

# ఎర్రముక్కాంలో ఉచిత వైద్యశిబిరం

సోంపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



సోంపేట మండలం సిరిమామిడి పంచాయతీ పరిధిలో ఎర్రముక్కాం గ్రామంలో స్థానిక బట్టిగళ్లూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బైపల్లి ఈశ్వరమ్మ ప్రారంభించారు. డాక్టర్ ప్రియ కిరణ్ ఆధ్వర్యంలో ఓపి విభాగం సుమారు మూడు గంటలు జరిగింది. అదే విధంగా కొద్ది మంది రక్త నమూనాలను సేకరించారు. ప్రజలు ఎటువంటి పోషకాహారం తీసుకోవాలో వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రముక్కాం మహిళలు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు. బట్టిగళ్లూరు సిబ్బంది మరియు ఆశ వర్కర్లు, అసిస్టెంట్ మైలపల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ ద్వారా పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం





వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఫ్యామిలీ డాక్టర్ ద్వారా పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ బి.జగన్నాధరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చిడిమి గ్రామంలో ఇంటి వద్దనే వైద్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వీలుగా వైద్యాధికారులకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్లు కేంద్రంగా వైద్య సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో 62 మంది డాక్టర్లు, 350 మంది ఎఎన్ఎంలు, 256 మంది ఎంఎల్‌హెచ్‌పిలు, 1566 మంది ఆశావర్కర్లు ఈ పథకంలో భాగంగా సేవలందిస్తారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు 104 మొబైల్ వెహికల్ యూనిట్‌తో పాటు గ్రామాలకు వెళ్లి రోగులకు వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. చిడిమి గ్రామంలో ప్రారంభమైన ఫ్యామిలీ డాక్టర్ సేవలకు అనూహ్యమైన స్పందన లభించిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 60 మంది రోగులకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావులు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమామహేశ్వరి, సాయిప్రసన్న, హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి, పిహెచ్ ఎం.పార్వతి, ఎంపిహెచ్ఇఒ విమలరావు, ఎంఎల్‌హెచ్‌పి చైతన్య, ఎఎన్ఎం సరస్వతి, 104 సిబ్బంది, వాల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాంలో రోడ్డు విస్తరణకు కొలతలు ప్రారంభం

రాజాం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలోని చీపురుపల్లి రోడ్డు, పాలకొండ రోడ్డు విస్తరణ అభివృద్ధిపై ఈ నెల 22వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక దేవి శ్రీదేవి కళ్యాణమండపంలో అధికారుల సమావేశం జరుగునున్నది. ఈ మేరకు స్థానిక అధికారులకునమూరారం రావడంతో సమావేశం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఉదయం పాలకొండ రోడ్డు విస్తరణ సంబంధించినవియాయం సిబ్బంది ఇరువైపులా 80 అడుగులు ఉండే విధంగా మార్కింగ్ వేశారుసుమారు 4 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి విస్తరణ అభివృద్ధి చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉంది. ఇటీవల ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. దీంతో విస్తరణ ఏ మేరకు జరపాలి. పనులు ఎప్పుడు ప్రారంభించాలి, విస్తరణలో ఇళ్లు, భవనాలు, స్థలాలు కోల్పోయిన వారి గుర్తింపు, వారికి పరిహారం చెల్లింపులు, పనులపూర్తికి కార్యాచరణ ప్రణాళిక తదితర వాటిపై సమగ్రంగా చర్చించనున్నారు. రెవెన్యూ,ఆర్‌అండ్‌బి, మున్సిపాలిటీ, విద్యుత్, బిఎస్ఎన్ఎల్, జియో, పోలీస్ తదితర శాఖలఅధికారులు,జిల్లా కలెక్టర్, జెడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కూడా హాజరవుతున్నట్లు తెలుస్తోంది.

# శరవేగంగా నాడునేడు ఫేజ్2 పనులు

మందస, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మందస మండలంలో ఇటీవల కుంభపోత వర్షాలు కారణంగా నిలిచిపోయిన మనబడినాడునేడు ఫేజ్ 2 పనులు మండలంలో గల జిల్లా ఉన్నత పాఠశాల పొత్తంగి సిరిపురం నందు సుమారు 48 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఇటీవల మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శంకుస్థాపన చేయడం జరిగింది. మండలంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒకటిగా ఉన్న పొత్తంగి సిరిపురం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు నేడు పథకం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యవ్యవస్థ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఇక్కడ ప్రజలు అభినందిస్తున్నారు. వచ్చే కొత్త విద్య సంవత్సరం నాటికి ఈ అదనపు తరగతి గదుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ శివప్రసాద్ మహంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చదువులు విశ్వనాథం తెలిపారు.

# పోర్టు భూములు రీసర్వే వేగవంతం చేయండి


సంతబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



భావనపాడు పోర్టు భూములను రీసర్వే వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మూలపేట విష్ణుచక్రం గ్రామాల్లో పంట భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సునీలమాట్లాడుతూ భావనపాడు పోర్టు నిర్మాణం కొరకు మూలపేట గ్రామం, ఈ పోర్టు నిర్మాణం జరుగుతుందని, దీని కోసం పోర్టుకి సంబంధించిన పంట భూములు, ఇతురెసర్వే వేగంగా చేసి రికార్డులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా ఈ భూములకు సంబంధించిన ఈ సర్వేలో ఎవరైనా పేర్లు గాని, భూములకు సంబంధించిన ఎటువంటి తేడాలు ఉన్న వాటిసవరించడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, సెంటు భూమి కూడా తేడా లేకుండా జాగ్రత్తగా సర్వే చేసి రికార్డుల్లో పొందుపర్చాలని కలెక్టర్ చెప్పారు. అంతే కాకుండాయుద్ధ ప్రాతిపదికన ఈ పోర్టు భూముల వివరాలు అన్నీ జిరి, కొబ్బరి, ఫారెస్ట్ ల్యాండ్, సాల్ట్ ల్యాండ్, రైతులకు సంబంధించిన పంట భూముల వివరాలన్నీ రికార్డుల్లో సక్రమంగా ఉండాలని, ఎటువంటి తప్పు తడకలు లేకుండా ప్రతి బాధితుడు కూడా పరిహారం వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ చలమయ్య, మండల సర్వేయర్ బాలారెడ్డి, డీటీలు పద్మావతి, ప్రవీణ్‌కుమార్, చంద్రమౌళి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించిన ఇంటింటికి నీటిసరఫరా

కొత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



కొత్తూరులో పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి చేతుల మీదుగా జలజీవన్ మిషన్‌నిధులతో ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని శుక్రవారం ఘనంగా భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోనే అతిపెద్ద గ్రామమైన కొత్తూరులో రూ.2కోట్ల 22లక్షల రూపాయలతో ఇంటింటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటుతో నీటి సమస్యకు చరమగీతం పాడి మహిళల నీటికష్టాలకు చరమగీతం పాడినట్లుయ్యిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి సరఫరాతోనే మహిళల కష్టాలను తీర్చే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరు గాంధీ మహిళా పక్షపాతిగా మన్ననలు పొందడం విశేషమన్నారు. కార్యక్రమంలో హిరమండలం ఎంపీ చైర్మన్ గోగుల మాధవి, కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, కొత్తూరు వైకాపా నేతలు గోగుల వరప్రసాద్‌నాయుడు పడాల లక్ష్మణరావు,బూర్లె శ్రీనివాసరావు, కలమట రమేష్, గండివలస అనందరావు, కామక త్రినాధరావుయాదే.తిరుపతిరావు, తోట కిరణ్‌కుమార్, కొత్తూరు జెడ్పీటిసి కామక భాగ్యవతి, బలదస్రంగ్ సర్పంచి భారతి, మెట్టూరు బిట్2 సర్పంచ్ సర్పంచ్ ధర్మారావు, గూనభద్రతలగండలిక అసోజిట్ కాలనీ సర్పంచ్ పెంకోట సాధుబాబు, పారాపురం సర్పంచ్ ఒ.రత్నం, కొత్తూరు 2 ఎంపిటిసి గండివలస రత్నకుమారి, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణలతో పాటు కొత్తూరు ఎంపిడిఓ బంట్రోతు చిన్నమ్మడు ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ గవర మధుసూదనరావు, పాతపట్నం జెఇ కళ్యాణరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేత బొండపల్లి

గరివిడి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని గొట్నంది గ్రామంలో గ్రామానికి చెందిన మురళి నేపథ్యంలో శ్రీవిజయదుర్గా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండలస్థాయి క్రికెట్ టోర్నమెంటులో బొండపల్లి జట్టు జయకేతం ఎగురవేసింది. ద్వితీయ స్థానంలో గొట్నంది జట్టు నిలిచింది. అక్టోబర్ 2 నుంచి 21 వరకు జరిగిన టోర్నమెంటులో 24 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో గొట్నంది జట్టుపై బొండపల్లి జట్లు అత్యుత్తమ ప్రదర్శన చేసి కప్‌ని కైవసం చేసుకుంది. ప్రథమస్థానంలో నిలిచి కప్ సాధించిన బొండపల్లి జట్టుకి 15వేలు నగదు, కప్‌ను మండల ఎంపిపి మీసాల విజయలక్ష్మి భర్త, వైకాపా నాయకుడు మీసాల విశ్వేశ్వరరావు అందజేశారు. ద్వితీయ స్థానాన్ని సాదించిన గొట్నంది క్రీడాకారులకు 10 వేలు నగదును అందించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఉపకరిస్తాయని విశ్వేశ్వరావు పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రతీ క్రీడాకారుడు ఆడాలన్నారు. క్రీడల్లో సాదన చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిక గ్రామీణ యువకులు ఎదగాలని మీసాల ఆకాంక్షించారు. విజేత జట్లకు ఆయన అబినందించారు. టోర్నమెంటు నిర్వహణకు మురళితో పాటు జడ్పీచైర్మన మజ్జి శ్రీనివాసరావు ఆర్థిక చేయూతనందించారు. 20 రోజుల పాటు గొట్నందిలో జరిగిన పోటీలను స్థానిక యువకులు చూసేందుకు ఉత్సుకత ప్రదర్శించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కంటా ప్రసాద్ (బొండపల్లి) మ్యానాఫ్‌ది సీరిస్‌లో చర్ల సాయి నిలిచారు. ఇరువురికి జ్ఞాపికలు అందించారు.

## తన సొంత చెల్లికి న్యాయం చేయలేని సిఎం ప్రజలు ఏం చేస్తాడు



కొత్తవలస, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సిఎం జగన్మోహన్‌రెడ్డి నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టిడిపి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. శుక్రవారం ఆమె స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ తన తల్లి, చెల్లెళ్ళ మోసం చేసే విషయం ప్రజలు చెబుతున్నారన్నారు. సొంత వాళ్ళనే దారుణంగా మోసగించిన జగన్‌ని ప్రజలుపై ఎలా నమ్ముతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోళ్ల బాబాజీ అప్పల రాంప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మీద కుటుంబ సభ్యులకు కూడా నమ్మకం లేదన్నారు. ఈ రాష్ట్రంలో నిందితులు, ముద్దాయిలు పరిపాలిస్తున్నారన్నారు. చెల్లెలు సుప్రీం కోర్టు వరకు వెళ్ళిందంటే జగన్ విశ్వసనీయత ఏంటి అనేది ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, రాష్ట్ర బి.సి సెల్ అధికార ప్రతినిధి కోళ్ళ వెంకటరమణ, కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టిడిపి రాష్ట్ర ఆయ్యార సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు లంక శ్రీను, కొత్తవలస మేజర్ పంచాయతీ వార్డుమెంబర్ అప్పికొండ శ్రీను, బంగారునాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పొట్నూరు వెంకట రత్నాజీ, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ వైద్యులు కార్యక్రమం అద్భుతం



శృంగవరపుకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గ్రామ సచివాలయ స్థాయిలో వైద్య సేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వ శుక్రవారం తలపెట్టిన కుటుంబ వైద్యులు ట్రయల్‌రన్ కార్యక్రమం మండలంలో దర్మవరం పంచాయతీ భవనం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలోని సంక్షేమ ప్రభుత్వం కుటుంబ వైద్యుడు భావన అనే పేరుతో గడపగడపకు వైద్యసేవలు ప్రారంభించాలనుకోవడం చాలా అద్భుతమైన ఆలోచన అని అన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జరిపిన పాదయాత్రలో పుట్టిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ కార్యక్రమని పేర్కొంటూ, ప్రజల ఆరోగ్యం పట్ల ఆయనకున్న శ్రద్ధకు ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమం సక్రమంగా అమలవ్వడనికి ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు వైద్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో పనిచేసి ఈ కార్యక్రమం విజయవంతమయ్యేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి సంది సోమేశ్వరరావు, జడ్పీటీసీ మమ్మూలూరి వెంకటలక్ష్మి, ఎంపిపి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ సన్యాసయ్య, ఎంపిటిసి కనకమహలక్ష్మి, స్కూల్ కమిటీ ఛైర్మన్ రమణ, గోపాలపల్లి వార్డు మెంబరు గణేష్, సీతారాంపురం ఎంపిటిసి సన్యాసప్పుడు, మాజీ సర్పంచ్‌లు వశి వెంకటరావు, బుజ్జి, నాయకులు అల్లూరి కిశోర్, వీరభద్రం, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ అధికారులకు ఏపిలో బెదిరింపులు : సంధ్యారాణి



సాలూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంతవరకు నిందితులను పట్టుకోలేక పోవడం కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోడం, సిబిఐ అధికారులకు బెదిరింపులకు దిగడం అంతేకాకుండా విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్లు జగన్మోహన్‌రెడ్డి వెనక్కి తీసుకోవడం వంటి ఘటలన్నీ కేసులో జగన్ ప్రమేయం చూపుతున్నాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి ఆరోపించారు. శుక్రవారం ఉదయం ఆమె నివాసం వద్ద పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హత్య కేసు ముద్దాయిలను పట్టుకోవాలన్న ఆలోచన ఏపి ప్రభుత్వానికి లేదని జగన్మోహన్‌రెడ్డి చెల్లెలు వివేకా కుమార్తె సునీత సుప్రీంకోర్టులో పిల్‌దాఖలు చేశారని సునీత వెలవుచ్చిన అనుమానాలన్నీ నిజమే అని, సాక్షులను ఇబ్బంది పెట్టడం సిబిఐ అబిప్రాయపడిందన్నారు. హత్య కేసు విచారణ ఏపిలో కొనసాగితే కేసు కొలిక్కి రాదని హత్య సూత్రదారుడు బయటపడదని న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే సిఎం స్థానంలో కూర్చోవడానికి జగన్మోహన్‌రెడ్డి అర్హత ఉందా అని, ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న జగన్మోహన్‌రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ అద్యక్షుడు నెమ్మాది తదిరుపతిరావు, ఆముదాల పరమేష్, పిన్నింటి ప్రసాద్, గుల్ల వేణుగపాల్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ పార్లమెంట్ నిర్వహించిన పోర్టసిటీ స్కూల్

విజయనగరం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సిబిఎస్ఇ ఆదేశాల ప్రకారం స్థానిక పోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థులు యూత్ పార్లమెంట్ నిర్వహించి ఆకట్టుకున్నారు. భారత రాజ్యాంగంలో పార్లమెంటు అవశ్యకత, చట్ట సభలు ప్రాధాన్యతపై విద్యార్థులు అవగాహన కల్పించేందుకు యూత్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. సభను నిర్వహించే స్పీకర్, అధికార ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో తీసుకొచ్చే బిల్లులు, చట్టాలు మీద చర్చ వంటి అంశాలపై విద్యార్థులు ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు మంత్రులు, ప్రదానమంత్రి సమాధానం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే తీరు ఆకట్టుకుంది. పార్లమెంట్ సమావేశాలను విదేశీ ప్రతినిధులు పాల్గొని వీక్షంచడం, మీడియా కవరేజ్ వంటి ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గిరిజారాణి మాట్లాడుతూ పార్లమెంటు ప్రాధాన్యత, చట్టాలు చేయడం, వివిధ అంశాలపై చర్చ చేయడం, పార్లమెంటు విశిష్టతను విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం యూత్ పార్లమెంటు సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు నిర్వహించిన యూత్ పార్లమెంటు సమావేశాలలో యూత్ పార్లమెంటు సమావేశాలలో పాఠశాల కె.కె.పి రాజు, వైస్ చైర్మన్ చంటి డైరెక్టర్లు మధు, నీలిమ, అశోక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అయోడిన్ కలిపిన ఉప్పును మాత్రమే వాడాలి

మెంటాడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అయోడిన్ కలిసిన ఉప్పును మాత్రమే వాడాలని లేని పక్షాన జీవితకాల సమస్యలను ఎదుర్కోవాలి వస్తోందని ఎంపిటిసి రెడ్డి ఎర్నాయుడు అన్నారు. గ్లోబల్ అయోడిన్ లోపం నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పెదమేడపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలకు సంబందించిన పిల్లలు, తల్లులు, బాలింతలు, గర్భిణీలు తదితర వారితో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో అయోడిన్ ఉప్పు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ లోపం వలన గాయిటర్ అనే వ్యాధి [illegible]

## స్వచ్ఛ భారత్ 2.0 క్యాంపెయిన్ నిర్వహించిన ఎంవిజిఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్

విజయనగరం (ప్రభాతవార్త)



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ పిలుపు మేరకు ఎంవిజిఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ కళాశాల ప్రాంగణంలో సమీప గ్రామాల్లో స్వచ్ఛ భారత్ ప్రచారం 2.0ను ఘనంగా నిర్వహించింది. ఎంవిజి ఆర్ ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.షణ్ముఖరావు నేతృత్వంలో ప్రతీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దాదాపు 1.5 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. దీనివలన ఒకే రోజు 10 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించగలిగారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయడం వలన కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలిగే దుష్ఫలితాలు, వాటిని సురక్షితంగా పారవేయడంప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు సహాయ పడతాయని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.షణ్ముఖరావు, డా.బి.సర్వారావు, కెమికల్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



పార్వతీపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరుల త్యాగాలు, సేవలు శ్లాఘనీయమని ఇన్‌చార్జి కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వి.విద్యాసాగర్ నాయుడు కొనియాడారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పేరేడ్ నిర్వహించారు. పోలీసుల గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరించుకోవడం వలన బాద్య అన్నారు. ప్రజల ధన, మాన, ఆస్తుల పరిరక్షణ, శాంతి భద్రతలను కాపాడంలో సవాళ్ళను ఎదుర్కొని పోలీస్‌శాఖ కీలక పాత్రం పోషిస్తుందన్నారు. ఉమ్మడి జిల ఆల పరిధిలో ఐదుగురు పోలీసులు అమరత్వం పొందారని వారు సేవలు మరువలేనివని పేర్కొన్నారు. విది నిర్వహణలో వారు చూపిన ధైర్య సాహసాలు, నిబద్ధత ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ త్యాగాలను స్మరణం చేసుకోవడం కోసం ప్రతి యేటా ఈ రోజున పోలీసులు అమరవీరుల సంస్మరణ జరుపుకుని పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాద్యత అన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో అమరత్వ పొందిన ఎం.గాంధీ, ఎస్.సూర్యనారాయణ, సి.హెచ్.చిరంవిలు, బి.శ్రీరాములకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస ఓ.దిలీప్‌కుమార్, ఐటిడిఎ పి.ఒ సి.విష్ణు చరణ్, డిఎస్పీ సుబాష్, అమరులైన పోలీసు కుటుంబ సభ్యులు మనోరంజన్, ఎస్.రాజు, బి.ప్రమీల పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయొడిన్ ఉప్పు వాడకంతో ఆరోగ్యం మేలు

విజయనగరం కలెక్టరేట్, అక్టోబర్ 21 ప్రభాతవార్త



గర్భిణులు,బాలింతలు అయోడిన్‌తో కూడిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం మెరుగవుతుందని గంట్యాడ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ ఉమాభారతి అన్నారు. గ్లోబల్ అయోడిన్ లోప నివారణ దినోత్సవం లో భాగంగా శుక్రవారం 30వార్డు పరిధి కొత్త ధర్మపురి అంగన్వాడీ కేంద్రంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమాభారతి మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు అయోడిన్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన సమతుల ఆహారం అందుతుందన్నారు. ఆహారంలో అయోడిన్ లోపిస్తే సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి, అంగన్వాడీ కార్యకర్తలు దుర్గాదేవి,దేవివాలు, శారద తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ పోటీలకు బయలుదేరి వెళ్లిన జిల్లా క్రీడాకారులు

విజయనగరం (ప్రభాతవార్త)



రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలు ఈనెల 22, 23, 24 తేదీల్లో ప్రకాశం జిల్లా అద్దంకిలో జరుగుతున్నాయి. ఈ పోటీలకు విజయనగరం జిల్లా బాల బాలికలు జట్టు పయనమయ్యాయి. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఒలంపిక్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణు గోపాల్‌రావు అభినందనలు తెలిపారు. విజయంతో తిరిగి రావాలన్నారు. ఈ జట్లకు కోచ్, మేనేజర్లుగా జె.సతీష్ కుమార్, బి.వెంకట సౌజన్యలు వ్యవహరిస్తున్నారు. రగ్బీ అసోసియేషన్ సభ్యులు జె.రామరావు, పి.వరలక్ష్మి కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## చిన్నారులకు లభించిన ఆసరా

నెల్లిమర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త

నెల్లిమర్లలోని అనాధ పిల్లలకు ఆసరా లభించింది. తండ్రి మరణించడం, తల్లి ఇల్లు విడిచి పెట్టి వెళ్లిపోయిన నేపద్యంలో అకలితో ముగ్గురు చిన్నారులు అల్లాడుతున్నారన్న విషయం వెలుగు చూడడంతో దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు, బాలల సరంక్షణ కమిషన్ ప్రతినిధులు స్పందించారు. తల్లికి, తండ్రికి దూరమైన ఆ చిన్నారులు వైసిపిల్లి గంగ (13),వైసిపిల్లి చినతల్లి (8), వైసిపిల్లి సరస్వతి (6)ల ఇంటి వద్దకు చేరుకున్నారు.ప్రధానంగా విజయనగరం ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ చిన్నారుల దీన గాధను తెలుసుని బాలల హక్కుల పరిరక్షణ ప్రతినిధులకు సమాచారం అందించారు. వీరితో పాటు ఆనంద్‌కుమార్ కూడా నెల్లిమర్ల చేరుకుని బాలల పరిస్థితిని నేరుగా తెలుసుకున్నారు. వారితో మాట్లాడారు. వారికి రెండు నెలలకు సరిపడా రేషన్ సరుకులను అందజేశారు. అలాగే ఆ చిన్నారులకు 18ఏళ్ల వయసు వచ్చేంత వరకు తానే ఖర్చులు భరిస్తానని భరోసా ఇచ్చారు.పిల్లలను ఎక్కడ ఉంచినా ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని ఆనంద్‌కుమార్ బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులకు సూచించారు.

## ఖరీఫ్ సమీక్ష రబీ ప్రణాళిక సిద్ధం చేయండి

పాచిపెంట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాబోయే రబీ సీజన్లో వేయబోయే పంటలకు కావాల్సిన విత్తనాలు ఎరువుల ప్రణాళికను సిద్ధం చేసి రెండు రోజుల్లో అందించాలని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు గ్రామ వ్యవసాయ స్బిబందిని ఆదేశించారు. మండల కేంద్రమైన పాచిపెంట మండలంలో వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఖరీఫ్‌లో జరిగే వ్యవసాయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పంట నమోదు ఇకెవైసి నేటితో పూర్తయిన సందర్భంగా వ్యవసాయ సహాయకులతో మాట్లాడుతూ సోషల్ ఆడిట్ కోసం జాబితాల ప్రదర్శనను రైతుభరోసా కేంద్రాల్లో నిర్వహించాలని అభ్యంతరాలు స్వీకరించి వెంటవెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. అలాగే నష్టపోయిన పత్తిపంట నమోదు కార్యక్రమానిన చేపట్టాలని రైతులకు దాన్యం కొనుగోళ్లపై అవగాహన కల్పించాలని ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా వంద శాతం ఇకెవైసి పూర్తి చేసిన క్యారంగి రైతు భరోసా కేంద్రం విఎఎను ఆయన అబినందించారు. అలాగే రాబోయే రబీ సీజన్‌కు ఏఏ పంటలు ఎంత విస్తీర్ణంలో పండించే అవకాశం ఉందో తెలుసుకుని ఆయా పంటలకు కావాల్సిన ఎరువులు ప్రణాళికను సిద్ధం చేసి పంపించాలని రైతు బరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన మొక్కజొన్న విత్తనాలను పూర్తి ధరకు రైతులకు అందించటానికి ప్రభుత్వం సంకల్పించింది. కాబట్టి రైతులకు నాణ్యమైన విత్తన కొనుగోళ్ళపై అవగాహన నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రెడ్డి హైమావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అంబల్ల సుధారాణి సూచించారు. మండలంలోని పెదబూరాడపేట గ్రామంలో శుక్రవారం మొబైల్ హెల్త్ క్లినిక్ వాహనాన్ని ఆమె శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని వైద్యుడు సందర్శించి ప్రతి ఒక్కరికి నేరుగా ఇంటివద్దనే వైద్యసేవలు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్యరైల్వే సలహామండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, తుమ్మలపేట పిఏసిఎస్ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, గ్రామ సర్పంచ్ మక్కువ తవుడమ్మ, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాధం,ఉప సర్పంచ్ మక్కువ వెంకటరమణ,బెల్లాన రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఎంఎస్‌పిలు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

గజపతినగరం, అక్టోబరు 21 ప్రభాతవార్త



గ్రామాల్లో వివాదాలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుచేపట్టాలని గజపతినగరం సిఐ లెంక అప్పలనాయుడు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులు (ఎం.ఎస్.పి)లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సిఐ అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో పాత వివాదాలపై అవగాహన పెంచుకుని, శత్రువుల వివరాలపై రిజిష్టర్ నిర్వహించాలని అన్నారు. గూగుల్ షీట్‌లను అప్‌లోడ్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరి సెల్ ఫోన్‌ల్లో దిశయాప్‌ను డౌన్ లోడ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు కొత్త సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ సిహెచ్.గంగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఫ్యామిలీ డాక్టర్‌తో గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్యసేవలు

బొబ్బిలి, అక్టోబర్ 21ప్రభాతవార్త



ఫ్యామలీ డాక్టర్‌తో గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్యమ అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు పేర్కొన్నారు. మండలంలో చింతాడ గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను ప్రారంబించారు. అనంతరం ఆయన ఎంపిపి శంబంగి లక్ష్మి అద్యక్షతన నిర్వహించిన సమాంలో మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలో ప్యామిలీ డాక్టర్ కాన్సెఫ్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు 24 గంటలు వైద్యసేవలు అందుతాయని అన్నారు. ఈ వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు 67 వైద్యసేవలు రకాలు వ్యాదులకు సేవలందిస్తారని అన్నారు. వచ్చే జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు ఈసేవలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సంకిలిశాంత కుమారి మండల పార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిడిఓ అల్లుభాస్కరరావు.గ్రామ సర్పంచ్ బంకురు తిరుపతినాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం వార్త

## పోలీసుల త్యాగాల వలనే సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం

శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం (ప్రభాతవార్త)



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో గల స్మృతివనంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని, పోలీసు అమరవీరులకు స్మృతి స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దుల్లో చైనా రక్షణ బలగాలు భారత భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో మన దేశానికి చెందిన సిఆర్‌పిఎఫ్ దళం వారితో వీరోచితంగా పోరాటం చేసి, 10 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వారి ప్రాణ త్యాగాలకు గుర్తుగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. పోలీసు విధుల్లో చేరినప్పుడే ప్రతీ పోలీసు ఉద్యోగి ప్రమాణాలకు వెరవకుండా, ఏటువంటి సవాళ్ళనైనా ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడకుండా విధులు నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేస్తారని, అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో ఎంతో ధైర్య సాహసాలతో మావోయిస్టుల చర్యలను ఎదుర్కొంటూ విధులు నిర్వహించిన ముద్దాడ గాంధీ (సిఐ), హెడ్ కానిస్టేబుల్ (ఎఆర్ కానిస్టేబుల్), బి.శ్రీరాములు (కానిస్టేబుల్), చిట్టి వంతులు బిరంజీవి (కానిస్టేబుల్), ఎస్.సూర్యనారాయణ (కానిస్టేబుల్) మావోయిస్టుల దుశ్చర్యలకు బలయ్యారన్నారు. పోలీసు ఉద్యోగులు, తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేస్తూ సమాజ పరిరక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. అసాంఘిక శక్తులపై జరిగిన పోరాటంలో విధులు నిర్వర్తిస్తూ అమరులైన పోలీసు కుటుంబాలకు తాము అండగా ఉంటామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు చూపిస్తున్న అంకితభావం, సేవా దృక్పథం, త్యాగాల వలనే మనమంతా ప్రశాంత వాతావరణంలో ఉంటున్నామన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులు మనందరిలో చిరంజీవులుగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్సీలు పివిఎన్ సూర్యనారాయణరాజు, పి.రఘువర్మ, ఇందుకూరి రఘురాజు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, విజయనగరం ట్రాఫిక్ డీఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్పీ, ఎస్బీ సెల్ డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డీఎస్పీ బి.మోహనరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డీఎస్పీ ఎల్.శేషాద్రి, డీపీఓ ఏఓ వెంకటరమణ, డీపీఓ పర్యవేక్షకులు ప్రభాకరరావు, పోలీసు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆ 'వార్త' వాస్తవమా! కాదా!!

వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ ఆరా

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)

నగరంలో హెల్త్ సిటీ కోసం కేటాయించిన భూమి కబ్జా వ్యవహారంపై వచ్చిన 'వార్త' గురించి నగర పాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. ఈమేరకు శుక్రవారం వార్డు సచివాలయాల కార్యదర్శులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూమి కబ్జాపై వచ్చిన వార్త వాస్తవమా? కదా? అని ప్రశ్నించినట్లు తెలిసింది. కొంతమంది అక్కడ భూమిని చదును చేస్తుండగా అడ్డుకున్నామని రెవెన్యూ కార్యదర్శులు చెప్పినట్లు తెలిసింది. అత్యంత విలువైన హెల్త్ సిటీ భూమి కబ్జా వ్యవహారంపై వార్త దినపత్రికలో ఈనెల 19వ తేదీన ప్రచురితమైంది. ఈమేరకు రెవెన్యూ అధికారులు స్పందించి భూమి పరిరక్షణకు చర్యలు చేపట్టారు. శుక్రవారం వార్డు సచివాలయాల కార్యదర్శులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఈ విషయాన్ని ప్రస్తావించారు. అనంతరం ఆస్తి పన్ను, నీటి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్లపై మాట్లాడారు. ఆరు కోట్ల రూపాయల మేరకు పేరుకుపోయిన నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పోటీ

ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు

విజయనగరం (ప్రభాతవార్త)



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తోందని ఆ పార్టీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అశోక్‌బాబు వెల్లడించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం అశోక్ బంగ్లాలో త్వరలో జరుగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపై నియోజకవర్గాల్లోని ముఖ్య నాయకులతో చర్చించారు. అనంతరం ఆయన జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్టీ ముఖ్యనాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు ముందర రాష్ట్రంలోని మూడు పట్టభద్రుల నియోజకవర్గాలకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పోటీచేయడం లేదన్నారు. అయితే పట్టభద్రుల నియోజకవర్గాల్లో జరిగే రాయలసీమలో రెండు, ఉత్తరాంధ్రాలో ఒకటి నియోజకవర్గాల్లో టీడీపీ పోటీ చేస్తోందని చెప్పారు. మిత్రపక్షాలు కూడా తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే బాగుటుందని సూచించాయన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్రాలో బీజేపీ అభ్యర్థికి టీడీపీ మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విడత ఎన్నికల్లో స్వయంగా రంగంలోకి దిగుతోందన్నారు. ప్రభుత్వంపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగ యువత, ఉద్యోగులు ఈ వర్గాలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం తీరుపై సంతృప్తిగా లేవన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పోరాడాలంటే అన్ని శక్తులు కలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆ దశగా తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికలను చూస్తోందని చెప్పారు. ఇందుకోసం గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై దృష్టిసారించామన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లు సైతం కొత్తగా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. గత ఎన్నికల్లో సుమారు 2 లక్షల మంది ఉన్నారని, ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్ల నమోదుకు గడువు నవంబర్ 7వ తేదీ వరకు ఉందని, ఈ లోపుగానే అర్హులైన గ్రాడ్యుయేట్ యువత, అర్హులైన ఓటర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. వాలంటీర్ వ్యవస్థ కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే వినియోగించాలని, ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదులో వారి సేవలను వినియోగించుకుంటున్నట్లుగా ఫిర్యాదులు ఉన్నాయని, ఇప్పటికే ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ప్రజలు కూడా వాలంటీర్లకు ఎన్నికలకు సంబంధించి ఎటువంటి వివరాలు ఇవ్వవద్దని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉత్తరాంధ్ర అభ్యర్థిని ఖరారు చేయడం జరిగిందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలు కావస్తున్నా కేసులో పురోగతి లేకపోవడం ముఖ్యమంత్రి చేతకాని తనమని, బాధ్యతగా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాష్ట్ర పార్టీ నాయకులు కరణం శివరామకృష్ణ, నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళి, పార్టీ నాయకులు కోండ్రు శ్రీను, మైలపల్లి పైడిరాజు నగర పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూములు ఏర్పాటు

### మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదు

### జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విజయనగరం (ప్రభాతవార్త)



రానున్న భారీ తుఫాన్ పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం వారు అందజేసిన సమాచారం ప్రకారం అల్పపీడన ప్రాంతం ఉత్తర అండమాన్ సముద్రం, దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలపై ఉంటుందని తెలిపారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదిలి అక్టోబర్ 22న తూర్పు మధ్య మరియు, ఆనుకొని వున్న ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా అల్పపీడనంగా మారి అక్టోబర్ 23న తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందే అవకాశం ఉందన్నారు. ఇది అక్టోబర్ 23 నాటికి పశ్చిమ మధ్య మరియు ఆనుకొని వున్న తూర్పు బంగాళాఖాతం మీదుగా ఉత్తరం వైపు తిరిగి తుఫాన్‌గా మారే అవకాశం ఉందని తెలిపారు. తీర ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే సూచించినట్లు తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా వుంటూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో, అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుఫాన్ సమయంలో ఎటువంటి సమస్యలు ఉన్న క్రింద తెలపబడిన కంట్రోల్ రూమునకు సంప్రదించాలని కోరారు.

## నానో టెక్నాలజీతో సమస్యల పరిష్కారం



విజయనగరం కలెక్టరేట్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

నానో టెక్నాలజీ ద్వారా అనేక సమస్యలకు పరిష్కార మార్గాలను కనుక్కోవచ్చని అంబేద్కర్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ.కె.రాంజీ అన్నారు. స్థానిక జెఎన్టీయు-జీవిలో రెండు వారాల పాటు జరిగిన 'నానో స్ట్రక్చర్ మెటీరియల్స్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం' శుక్రవారం ముగిసింది.అటల్ అకాడెమీ సౌజన్యంతో ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ విధానాల సమ్మేళనంతో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలలకు చెందిన 50 మంది అధ్యాపకులు పాల్గొని నానో టెక్నాలజీపై తర్ఫీదు పొందారు. రిజిస్ట్రార్,ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రొ.స్వామినాయుడు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన అత్యుత్తమ పరిశోధకులను కలుసుకుని వారి పరిశోధనానుభవాలను తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీకుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాధ,మెకానికల్ విభాగాధిపతి డా.సి.నీలిమాదేవి,కార్యక్రమ సహ సమన్వయకర్త డా.కె.శ్రీనివాస ప్రసాద్,డైరెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడపకు విశేష స్పందన

## -50వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళీనగర్-4వ సచివాలయం సత్యానగర్ 1 అండ్ 2 ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, పైడి రమణ, కె పి రత్నాకర్, డైరెక్టర్లు నూకరాజు, రాయుడు శ్రీను, పైడి శ్రీను, దిడ్డి రమేష్, ఐ రవికుమార్, ప్రసన్న రెడ్డి 50వ వార్డు నాయకులు బాగాతి విజయ్, కృష్ణారావు మాస్టర్, సబ్బవరపు శ్రీను, వేణు, యస్ రాము, రామారావు, ఏవి ఎన్ రాజు, శివ, ప్రసాద్, త్రినాధ్, చిరంజీవి, వసంతల అప్పారావు, కర్రి రామరెడ్డి, షేక్ బాబ్జి, కె చిన్నా, సునీల్, జక్కంపూడి సత్యనారాయణ, రాఘవులు, యం గోపి, మల్లిక్ పప్పాల లక్ష్మణ్, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 39వ వార్డు పద్మానగర్‌లో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



స్థానిక 39వ వార్డు పరిధి పద్మానగర్ సచివాలయం పరిధిలోని ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం చైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్ పాల్గొని... ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్‌కుమార్ జైన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ముజీఫ్‌ఖాన్, సూరాడ తాతారావు, ఆది, బంగారి, కొల్లి శ్రీనుకుమార్, క్రాంతికుమార్, ఆజయ్‌కుమార్, సచివాలయం అడ్మిన్ రవి, వివిధ విభాగాల కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

ఆరిలోవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 12వ వార్డు పరిధిలోగల ఆరిలోవ కనకదుర్గ నగర్‌లో శుక్రవారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి, మందారెడ్డి, సుజాత, అర్జున్, మోహన్ మరళీ, రంగాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గీతంను సందర్శించిన అమెరికన్ కాన్సులేట్ బృందం

రుషికొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని అమెరికన్ కాన్సులేట్ అధికారుల బృందం శుక్రవారం సందర్శించి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టంతో సమావేశం అయ్యారు. అమెరికన్ కాన్సులేట్ వైస్ కాన్సులేట్ ఎరిన్, ఇ ఫిషర్ గీతం విసి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో బోధన పరిశోధన నిర్వహిస్తున్నామన్నారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో 20వేల మందికి పైగా విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. గీతంలో ప్రస్తుతం 38 భారీ పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని తెలిపారు. గీతం పరిశోధకులు 184 పేటెంట్లకు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. గీతం అకడమిక్ ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్ మాట్లాడుతూ గీతంలో ఉన్నత విద్య పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు జారీ విధానం భద్రత ప్రమాణాలు తదితర అంశాలపై వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేషనల్ అకడమిక్ డిపాజిటరి (ఎన్‌ఎడి)లో గీతం విద్యార్థుల సర్టిఫికెట్ వివరాలను రిజిస్టర్ చేయడం ద్వారా దేశంలో 7వ స్థానంలో నిలిచామని తెలిపారు. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ వీసాల మంజూరులో సర్టిఫికెట్లు ఎంతో కీలకంగా నిలుస్తాయన్నారు. అమెరికన్ కాన్సులేట్ వైస్ కాన్సుల్ ఎరిన్ ఇ ఫిషర్ మాట్లాడుతూ సర్టిఫికెట్లు జారీకి గీతం చేపడుతున్న చర్యలను అభినందించారు. అమెరికాలో ఉన్నత విద్యకు కాన్సులేట్ కార్యాలయం నియమ నిబంధనలను పరిశీలించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసే వారు పెరుగుతారని ఈ కారణంగా విశ్వవిద్యాలయాలను అప్రమత్తం చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల డీన్లు పరీక్ష విభాగం అధికారులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులతో కళాశాలల అభివృద్ధి : ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం, అక్టోబరు 21, ప్రభాతవార్త



ప్రభుత్వ కళాశాలలు కూడా నాడునేడు నిధులతో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చెందిన వున్నాయని చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.కోటి 79 లక్షల నిధులు మంజూరయ్యాయని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడునేడు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ గోతిరెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ వైస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఈ నిధులతో భవనాల సమస్య మౌలిక వసతుల సమస్య పరిష్కారం అవుతుందని విద్యార్థులు చదువుపై దృష్టి పెడితే మంచి భవిష్యత్తు వుంటుందని ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సమావేశంలో ఎంపీపీ గాడి కామునాయుడు, బొడ్డేడ సూర్యనారాయణ, గాంధీ గ్రామం సర్పంచ్ గాడి అప్పారావు, ఓరుగంటి నెహ్రూబాబు, పల్లా నర్సింగరావు, బగ్గు శ్యామల, గునూరు సత్యనారాయణ, బొడ్డేపాటి కోటేశ్వరరావు, కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ అనుమతులతోనే బాణసంచా షాపుల ఏర్పాటు - సిఐ ఈశ్వరరావు

పరవాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఈ ఏడాది దీపావళి సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి అనుమతులు తోనే తాత్కాలిక షాపులు ఏర్పాటుకు అవకాశం ఉందని సిఐ ఈశ్వరరావు శుక్రవారం తెలిపారు. అనుమతులు లేకుండా బాణాసంచా షాపులు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు చేపడతామని అన్నారు. అనుమతులు తరువాత తాత్కాలిక బాణాసంచా షాపులు ఏర్పాటు చేసే వారు ట్రాఫిక్‌కు అంతరాయం కాకుండా చేసుకోవాలని అన్నారు. అలాగే షాపులకు పక్కనే వాహనాల పార్కింగ్‌కు స్థలంను కూడా షాపుల వారే ఏర్పాటు చేయాలని సూచనలు చేస్తున్నామని అన్నారు.

# గడప గడపకు విశేష స్పందన

## -షేకాలిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

## -యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



యలమంచిలి నియోజక వర్గం షేకాలిపాలెం సచివాలయం షేకాలి పాలెం గ్రామంలో యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ది గురించి వివరించారు.



గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే కన్నబాబురాజు దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తసీఉకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అనంతరం వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి ఏర్పాటుచేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందించారు. యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు సొంత నిధులతో వాటర్ ప్రూఫ్ బాగ్స్‌ను యువ నాయకులు తమ చేతుల మీదుగా వాలంటీర్లకు అందించడమైనది. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి విడదల రజని

ఆరిలోవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 10వ వార్డు వివేకానందనగర్‌లో శుక్రవారం సాయంత్రం రూ. 98 లక్షల ఎన్‌యుహెచ్‌యమ్ నిధులులతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజని, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మలతో పాటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో 5 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే ప్రారంభిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆలోచనతో 1100 నూతన ఆసుపత్రులు నిర్మాణం చేశారన్నారు. ఆరోగ్యశ్రీలో గత ప్రభుత్వ హాయంలో 120 అంశాలు మాత్రమే ఉండగా ఇప్పుడు మూడు వేలకు పైగా చేర్పించడం జరిగిందాన్నరు. కార్పొరేట్ ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలు ఉండాలనే దృడ సంకల్పంతో జగన్మోహారెడ్డి నూతన ఆసుపత్రిలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు, వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ



సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు. వారివద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు కె అనిల్ కుమార్‌రాజు, ఆళ్ల లీలావతి శ్రీనివాస్ సీనియర్ నాయకులు కె పి రత్నాకర్, వసంతల అప్పారావు, సుకుమార్, గాలి ప్రసాద్, సునీల్, కె చిన్నా, కృపా, అనిల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## : జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి

అనకాపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త




అమరులైన పోలీసులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి విశాఖ రేంజ్ డీఐజీ ఎస్ హరికృష్ణ, జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి తెలిపారు. పోలీసు కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటామని పోలీసు అమరవీరుల దినం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అమరవీరుల స్మృతి స్తూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి గౌరవ వందనం చేసి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959న చైనాతో మన సరిహద్దును రక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన 10మంది సిఆర్పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల దినం స్మృత్యార్ధం జరుపుకుంటున్నమన్నారు. విద్యార్ధులకు ఓపెన్ హౌస్ వ్యాసరచన పోటీలు నిర్వహించి పోలీస్ అమరుల త్యాగాలను సేవలను తెలియజేస్తామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చైనాతో మన సరిహద్దును రక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన 10మంది సిఆర్పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల దినం స్మృత్యార్ధం జరుపుకుంటూ వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల దినం స్మృత్యార్ధం జరుపుకుంటున్నమన్నారు. విద్యార్ధులకు ఓపెన్ హౌస్ వ్యాసరచన పోటీలు నిర్వహించి పోలీస్ అమరుల త్యాగాలను సేవలను తెలియజేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో శాంతి భద్రతలు పరిరక్షణ తీవ్రవాదులు, మావోయిస్టులతో ఆహోరాత్రులు పోరాడుతూ అత్యున్నత త్యాగం ప్రాణ త్యాగంతో అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ పోలీసు కుటుంబాల ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణం పరిష్కరించేందుకు ముందుంటామని భరోసా ఇచ్చారు. డీఐజీ ఈనేపథ్యంలో మాట్లాడుతూ పోలీసులు ప్రకృతి వైపరీత్యాలు, తీవ్రవాదం, సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కొని ఎంతోమంది పోలీసులు ప్రాణత్యాగం చేసి అమరులయ్యారని కోవిడ్ మహమ్మరి సమయంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా పనిచేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించి అసువులు బాసారని వారి ఆత్మార్పణ, సేవలు అజరామమని అన్నారు. ఈ రోజు అక్టోబర్ 31 రాష్ట్రీయ ఏక్తా దివాస్ వరకు పోలీసు అమరుల త్యాగాలు ప్రజల్లోనికి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. పోలీసు అమరుల కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. సిపిఐ మావోయిస్టులతో అనునిత్యం పోరాడి ప్రజలకోం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉమ్మడి జిల్లాలో వీరమరణం పొందిన 27 మంది పోలీసులు మరియు దేశవ్యాప్తంగా సంవత్సరకాలంలో 264 మంది అమరులైన పోలీసుల పేర్లు జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ చదివి అధికారుల శ్రద్దాంజలి ఘటించారు. ముఖ్యఅతిధి చేతుల మీదుగా 11 మంది అమరవీరుల ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు జి గంగరాజు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అమర్‌రంగేశ్వరరావు మొదటి అడిషనల్ సివిల్ జడ్జి విజయచంద్ర మిరుపును భంజ్‌దేవ్, 2వ అదనపు మేజిస్ట్రేట్ బ వెంకటేశ్వరరావు, పోలీసు అమరుల స్మృతి స్తూపానికి శ్రద్దాంజలి ఘటించారు. అనకాపల్లి జిల్లా పోలీసు అదనపు ఎస్పీ (క్రైమ్స్) బి లక్ష్మీనారాయణ, అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, డిఎస్‌పిలు కె ప్రవీణ్‌కుమార్, పి శ్రీనివాసరావు, బి సునీల్ ఇన్స్పెక్టర్లు పివివి నరసింహారావు చంద్రశేఖర్, అప్పలనాయుడు, లక్ష్మణమూర్తి రామకృష్ణరావు కోటి సతీస్, వెంక ట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత సాగిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

## రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అనకాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం మాడుగుల సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శుక్రవారం రెండవ విడత సాయంత్రం సాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,



పంచాయితీరాజ్ గ్రామిణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో ఆయన ప్రతి గడపకు వెళ్ళి ఆప్యాయంగా పలకరించి సమస్యలు గురించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. వెళ్తుతున్న ప్రతీచోట ప్రజలు జగనన్న పరిపాలనతో ఆనందంగా వున్నారని అన్నారు. ప్రతిపక్షాల విషపు ప్రచారంలో ఏదైనా నిజం వుందా అని, వారు అధికార దాహంతో వున్నారని ఎద్దేవా చేశారు. వారి విషపు ప్రచారం ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.

# కె కె రాజును కలిసిన శ్రీమహాగణపతి ప్రసన్న వెంకటేశ్వర ఆలయ నూతన ట్రస్టు బోర్డు సభ్యులు

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు శ్రీ మహాగణపతి ప్రసన్న వెంకటేశ్వర శ్రీ అయ్యప్ప షిరిడీ సాయిబాబా ఆలయం ట్రస్టు బోర్డు సభ్యులుగా నూతనంగా నియమితులైన శుభ సందర్భంగా ట్రస్టు బోర్డు సభ్యులు మాదిరాజు కనకవల్లి, కె వి బి యస్ యన్ రాజు (సెక్యూరిటీ శ్రీను) కట్టమూరి సరలదేవి, యం సాయి కిరణ్‌రెడ్డి, కె.సత్యనారాయణ, శోభనపురం జోష్నశ్రీ, కర్రి సుధారాణి, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులందరూ కృషి చేయాలని అన్నారు.

# కె కె రాజును మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా వింగ్

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఇటీవలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం నూతన షోషల్ మీడియా కన్వీనర్, కో-కన్వీనర్లు విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం నూతన సోషల్ మీడియా కన్వీనర్ అనిల్‌శర్మ, కో కన్వీనర్లు ఖాదర్, డానియల్, శివ, మహి, సోషల్ మీడియా టీమ్ సభ్యులు భరత్ శ్రీను తోపాటు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

గోపాలపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త



అనారోగంతో బాధ పడుతూ మరణించిన వ్యక్తి కుటుంబానికి స్నేహితులు చేయూతగా నిలిచారు. స్థానిక నర్సింహానగర్‌లో నివాస ముంటున్న బొమ్మాలి సతీష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడు తున్నాడు. ఆయనకు తల్లిదండ్రులతో పాటు బార్య శరణ్యాజ్యోతి, కుమార్తె మౌనిషా, గీతికా వున్నారు. కుటుంబానికి ఆధారమైన సతీష్ ఇటీవల మరణించడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. సతీష్‌తో పాటు స్థానిక జెడ్పి పాఠశాలలో 1999-2000లో పదవ తరగతి విద్యనభ్యసించిన స్నేహితులు విషయం తెలుసుకుని అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. స్నేహితులంతా 33 వేల రూపాయల నగదును శుక్రవారం అందజేశారు. భవిష్యత్తులో కూడా సతీష్ కుటుంబానికి అండగా వుంటామని హామీ ఇచ్చారు.

# హిందూధర్మాన్ని కించపరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.... విహెచ్పి

సింహచలం ప్రబాతవార్త



శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారిని విశ్వహిందూ పరిషత్ జాతీయ సహకార్యదర్శి గుమ్మళ్ళ సత్యంజి దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ హిందు సమాజ బలోపేతం కోసం మరో కోటిమందితో భజరంగ్ దళ్ సైన్యం ఏర్పాటు చేస్తాం అని, హిందూ గుళ్లను ప్రభుత్వ కబంద హస్తాల నుంచి బయటకు తెస్తాం అని గాడితప్పిన వారిని తిరిగి హిందూ స్వధర్మంలోకి తీసుకువస్తున్నామని అన్నారు. విశ్వహిందూ పరిషత్ స్థాపన జరిగి 60 సంవత్సరాలు కావున నవంబర్ 6 నుంచి 20 వరకు 15 రోజుల పాటు హితచింతకులు అబియా కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా కార్తిక శుద్ధపౌర్ణమి నాడు వరహపుష్కరిణి వద్ద కోటి దీపోత్సవం, 9 కుంకాలతో మహమృత్యుంజయ హోమం, అదే రోజు అన్నదానం చేయబడునని అన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి పూడిపెద్ద శర్మ తదితరలు పాల్గొన్నారు.

# డా.ఎం.ఆర్.ఎన్.వర్మకు అబ్దుల్‌కలాం ఎక్సలెన్సీ అవార్డు

అల్లిపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 91వ జయం తోత్సవాలను పరిష్కరించుకుని తిరుపతిలోని సంకల్ప సేవాసమితి ఆధ్వర్యంలో అబ్దుల్‌కలాం ఎక్సలెన్సీ అవార్డును ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా. ఎంఆర్‌ఎన్ వర్మకు ప్రకటించారు. డా.వర్మతో పాటు మరో నలుగురికి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్టు సంకల్ప సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, యువజన, సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా, ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యే భూమన కరుణకర్‌రెడ్డిలు గౌరవ అతిధులుగా హాజరుకున్నారని రాజారెడ్డి తెలిపారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారిని సత్కరించడం, నిస్వార్ధ సేవలను గుర్తించడం ద్వారా సంకల్ప సేవా సమితి ప్రతిష్టాత్మకమైన సేవా సంస్థగా పేరొందింది.


**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**

**E.P.392/2019 in O.S.363/2017**

Between:
**Renu Vijaya Kumar** ...Decree Holder
And
**Kandikatla Vidya Sanjeev** ...Judgment Debtor

**వేలం ప్రకటన**

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తేది. **15-11-2022**న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది. **15-11-2022**న ఉ॥గం॥ **10.30**ని॥ల నుండి సా॥ గం॥ **5.00** మధ్యసమయంలో వేలం వేయుదురు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల వారు పై తేదిన, పై తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందుమూలంగా యావన్మందికీ తెలియ జేయడమైనది.

**SCHEDULE OF PROPERTY**

All the piece of site measuring an extent of 334 Sq.Yds or 279.224 Sq.Mts out of the total extent of approved by VUDA vide their BLP No.3/97, dated 30-04-1997 bearing Plot Nos. 23, 24 covered by Patta No. 350, Survey No.151/3, situated in Kommadhi Village within the limits of G.V.M.C. Area, Visakhapatnam Rural Mandal & Madhurawada Sub-Registrar office, Visakhapatnam District bounded by: **East**: Plot Nos. 11 & 12, **South**: Plot No.22, **West**: 33 feet Road, **North**: Plot No.25.

**DHR Value : Rs. 20,00,000/-**
**Amin Value : Rs. 50,10,000/-**
**Market Value: Rs. 50,10,000/-**

**P.V.S.N. GUPTA, P. LAKSHMI GUPTA & S.CH. RAO (Benny)**, Advocates
Visakhapatnam. **Cell:9440865545/9440857013**

# సీతంలో స్వచ్ఛభారత్ 2.0

**మాధవధార, అక్టోబర్ 19 (ప్రభాతవార్త**



స్వచ్ఛభారత్ 2.0 కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛభారత్ 2.0 కార్యక్రమాన్ని స్థానిక సీతం, ఎన్.ఎస్. ఎస్.యూనిట్ (9021 4208) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల డైరెక్టర్ ఎం.శశిభూషణ్ రావు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2014లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో క్లీన్ - గ్రీన్ విజయనగరం అనే నినాదంతో సంవత్సరంలో 100 గంటలు నిర్వహించామని, 2019 సంవత్సరంలో ప్లాస్టిక్ రహిత విజయనగరం అనే నినాదంతో 100 గంటల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే స్ఫూర్తితో ఈ స్వచ్ఛభారత్ 2.0 కార్యక్రమాన్ని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం తమ విద్యార్థులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి 1.5 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.వి రామమూర్తి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి ఎస్.సతీష్ కుమార్, సి.ఎస్.ఓ సత్యనారాయణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తరగతి గదులు ప్రారంభం

**యలమంచిలి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త**

యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బ్రాం డిక్స్ సహకారంతో సుమారు రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు తరగతి గదులను శుక్రవారం ఎంపీపీ గోవింద్ ప్రారంభించారు. గోవింద్ మాట్లా డుతూ (బ్రాండిక్స్) సహకారంతో పాఠశాలకు తరగతి గదులను నిర్మించడం అభినందనీయమని విద్యకు తమవంతు సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎం.ఈ.ఓ. విశ్వనాధం, గ్రామ సర్పంచు సన్యాసినాయుడు, రాజాన అచ్చారావు, పండు, మంత్రి రాజు, ఉపాధ్యాయులు బ్రాండిక్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బయ్యవరంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**యలమంచిలి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త**



యలమంచిలి మండలం బయ్యవరం సచివాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ నమోదు ప్రక్రియ చాలా ఉపయోగకరమైన దని దీనికోసం ఎక్కడికి తిరగనవసరం లేకుండా గ్రామస్తులు తమ సచివాలయ పరిధిలోనే ఆధార్ నమోదులను చేసుకునే విధంగా ఉంటుందని దీనిని గ్రామస్తులంతా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభరాజుపేట సర్పంచ్ శివ, ఎంపీటీసీ శేఖర్, బయ్యవరం సర్పంచ్ పండు, ములకలాపల్లి సర్పంచ్ అప్పలనాయుడు, ఎండిఓ దేవి ప్రసాద్, సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**యలమంచిలి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. మొదటిదశ అడ్మిషన్స్ ప్రక్రియలో ఇప్పటి వరకు 150 మంది విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకున్నారని ఇంకా ఎంపీసీలో ఐదు ఎంపీసీఎస్ లో 9సివిజెడ్ లో 14 బీకాంలో 20బీఏలో 22 సీట్లు గ్రూపులు వారీగా ఖాళీలు ఉన్నాయని అడ్మిషన్స్ కావలసిన విద్యార్థులు వెంటనే రెండో దశ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభమైందని అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 21 నుండి 24 వరకు ఉందని మీసేవ ద్వారా వెంటనే అప్లై చేసుకోవాలిందిగా విద్యార్థులను కోరారు.

# జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం

**యలమంచిలి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త**



యలమంచిలి మండలం పురుషోత్తపురం జాతీయ రహదారిపై శుక్రవారం బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో భారీ ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై పోలీసులు అందించిన వివరాల ప్రకారం యలమంచిలి మండలం పురుషోత్తపురం జాతీయ రహదారిపై అనకాపల్లి నుండి పాయకరావుపేట వెళుతున్న ఆర్టీసీ బస్సు ను అనకాపల్లి నుండి తుని వైపు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొనడంతో బస్సు వెనుక భాగం కాస్త దెబ్బతిందని, ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలవ్వలేదని తెలియజేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# తడి-పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన

**యలమంచిలి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్ సెల్ లో భాగంగా శుక్రవారం సోమలింగపాలెం జెడ్పీ హెచ్ పాఠశాలలో విద్యార్థులకు తడి-పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ స్పోర్ట్స్ సిగ్నేచర్ క్యాంపెయిన్ 2022లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం యొక్క ఆవశ్యకతను వివరించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధం పైన, సింగిల్ వ్యాడలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల ద్వారానే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఎంతో మార్పు తీసుకురావాలని ప్రతి విద్యార్థి తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడంపై ఇంటి వద్ద తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకానికి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధులను అరికట్టవచ్చన్నారు. స్కూల్ హెచ్. ఎం డి.నారాయణ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వార్డు శానిటరీ సెక్రటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఏకసభ్య కమిటీ తక్షణమే విరమించుకోవాలి

## జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య డిమాండ్

**పాడేరు, అక్టోబర్21, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో బోయవాల్మీకి, బెంతుఓరియా కులాలను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలో మార్చుటకు ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఏకసభ్య కమిటి తక్షణమే విరమిం చుకోవాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వం పూరు గంగులయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో గంగులయ్య మాట్లాడుతూ ఇప్పటికే స్వచ్ఛమైన ఆదివాసీలు(గిరిజనులు) ఉనికి కోల్పోతున్న పరిస్థి తులను కల్పిస్తున్న టువంటి పాలక ప్రభుత్వాలు బీసీ జాబితా నుండి బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చుటకు పూనుకోవడమంటే ఆదివాసీ సమాజాన్ని నిర్వీర్యం చేయడమే అవుతుందన్నారు. భవిష్యత్ తరాలకు జరిగే కుతంత్రాలను, కుట్రలను నిలుపుదల చేయుటకు పార్టీ లకు అతీతంగా జాతి ప్రయోజనం దృష్ట్యా ఏకసభ్య కమిషన్‌ని రద్దు చేయించుటకు కృషి చేయాలన్నారు. పార్టీ మీద వ్యామోహంతోనో, అభిమానంతోనో జాతికి జరిగే నష్టానికి మీరు బాధ్యులు కావద్దని ఇతర పార్టీల మీద విమర్శలు చేయడం, ఆత్మాభిమానం చంపుకోవడం మానుకోండని గిరిజన ప్రతినిధులుగా బాధ్యతల ను మరిచిపోకండని జాతికి ద్రోహం చేయకండని గంగులయ్య స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి న్యాయస్థానలను ఆశ్ర యించడానికి కూడా వెనకడేదిలేదని ఆయన అన్నారు. ఈ కుట్రను ముక్త కంఠంతో అందరు వ్యతిరేకించి మనజాతి ప్రయోజనాన్ని కాపాడుకోవాలని కొండకుమ్మరి తెగను గిరిజన జాబితాలో చేర్చాలని ప్రజాసంఘాలు, వివిధ పార్టీలకు అతీతంగా పోరాడుతూ దశాబ్దాల తరబడి కోరుతున్న పట్టించుకోని పాలక ప్రభుత్వాలు, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన బీసీ సామాజికవర్గాలను గిరిజన జాబితాలోకి చేర్చడానికి చూపిస్తున్న శ్రద్ధ ఆదివాసీ సమాజం అభివృద్ధికి, జీవోలు, చట్టాలు, హక్కులు కాపాడే దాంట్లో ఎందుకు చొరవ చూపించట్లేదని ప్రశ్నిస్తున్నామని ఇది విభజించి పరిపాలించు అనే బ్రిటిష్ పద్ధతి కాదా? అని ప్రశ్నిస్తున్నా మన్నారు. ప్రభుత్వ పక్షం ఉండండి కానీ జాతి ప్రయోజనం కాపాడాలని జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.గంగులయ్య పిలుపు నిచ్చారు.

# మరుగున పడ్డ సోలార్ వాటర్ ప్లాంట్

**పాడేరు, అక్టోబర్21, ప్రభాతవార్త**



మరుగున పడిన సోలార్ వాటర్ ప్లాంటేషన్‌ను తక్షణమే బాగు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ఉద్యోగ సాధన సమితి అధ్యక్షులు కర్ల వైకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన మారుమూల ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లింగేటి పంచాయితీ పెదబయలు గ్రామంలో త్రాగడానికి గుక్కెడు మంచినీళ్లు లేక నానా అవస్థలు గ్రామవాసులు పడుతున్నారని గత రెండు సంవత్సరాల క్రితం సోలార్ వాటర్ ప్లాంటేషన్ మరమ్మతులకు గురై మరుగున పడిన పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ గ్రామ ప్రజలు నిత్యం ఊట ద్వారా వచ్చే కలుషితమైన నీరు తాగడం వల్ల అనేకమంది తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జలుబు, దగ్గు, జ్వరం, టైఫాయిడ్, మలేరియా, వంటి రోగాలతో సతమతమవుతున్నారు. సంబంధిత అధికారులు గానీ ప్రజాప్రతినిధులకు గానీ చీమ కుట్టినట్టుగా కూడా లేదని మండల అధికారులు గాని స్థానిక ప్రజాప్రతినిధులు గాని ఏమాత్రం కూడా కనిపించడం లేదన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మారుమూల గ్రామాల ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం ఇది మీకు తగునా అని గ్రామవాసులు ప్రశ్నిస్తున్నారు. లింగేటి పంచాయితీలో అనేక గ్రామాలకు త్రాగునీరు కష్టాలు వెంటాడుతూనే ఉన్నప్పటికీ చూసి చూడనట్టు ప్రజాప్రతినిధులు వ్యవహరించడం దుర్మార్గం. మారుమూల గ్రామాల అంటే అధికారులకు ఇంత చులకన ఈ గ్రామ వాసులు తాగేనీరుని పరిశీలిస్తే అనేక మలినాలతో కూడినటువంటి తాగే పరిస్థితి కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించే దిశగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గాని లేదా సోలార్ వాటర్ ద్వారా గాని మెరుగుపరిచి తక్షణమే ఆ గ్రామానికి మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. జర్సింగి మధ్యరాజు, లువ్వబు పోతురాజు, కర్ల రవి, కొంట శ్రీను పాల్గొన్నారు.

# 12న జాతీయ లోక్ అదాలత్

**పాడేరు, అక్టోబర్21, ప్రభాతవార్త**



పాడేరు ప్రథమ శ్రేణి జుడిషియల్ కోర్టు జడ్జి డి.ఉమాదేవి ఆధ్వర్యంలో నవంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటుపై శుక్రవారం కోర్టు ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జడ్జి డా. ఉమాదేవి మాట్లాడుతూ నవంబర్ 12న జరిగే మెగా లోక్ అదాలత్‌లో పాడేరు, అరకు కోర్టు పరిధిలో గల పోలీస్ స్టేషన్లో సంబంధించి ముద్దాయిలు ఫిర్యాదుదారులు రాజీ పడదగ్గ కేసులలో పాడేరు కోర్టు దగ్గరికి వచ్చి ఆరోజు జరిగే లోక్ అదాలత్‌లో రాజీ పడవలసినదిగా తెలియజేయడమైనది. పాడేరు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాగుపల్లి రమేష్, మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ తమర్భ ప్రసాద్ నాయుడు, పాడేరు, అరకు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు చేయించండి

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, అక్టోబర్21, ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం పెదబయలు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వరరావు అధ్వర్యంలో పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ టీడీపీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరచిన గాడు చిన్ని కుమారి లక్ష్మి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పని చేయాలని పంచాయితీ గ్రామ స్థాయిలో డిగ్రీ పట్టభద్రులు ఎవరైతే అర్హత కలిగి ఉన్నారో గుర్తించి అవగాహన కల్పించి ఓటరు నమోదు చేయాలని మండల పరిధిలో గల మండల స్థాయి నాయకులు పంచాయితీ స్థాయిలో అవగాహన కల్పించి ఓటరు నమోదు వేగవంతం చేయాలని పట్టభద్రుల ఎన్నికలే లక్ష్యంగా పని చేసి గాడు చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, బొంగరం ఎంపీటీసీ మంచ్చే కొండబాబు, గోమంగి ఎంపీటీసీ పూర్ణకారి భాస్కర్ రావు, గంపరాయి సర్పంచ్ బోరాగం అప్పారావు, మాజీ సర్పంచ్ సూరిబాబు, కమలమ్మ, రామన్న, పార్లమెంట్ రైతు విభాగం ఉపాధ్యక్షులు కూడ భూషణం, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వరరావు. మాజీ సర్పంచ్ సూరిబాబు, కమలమ్మ, జర్సింగి సోమన్న, పార్లమెంట్ రైతు విభాగం ఉపాధ్యక్షులు కూడ భూషణం, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి నరజీ ప్రసాద్, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు సీకరి వెంకటేష్, తెలుగు యువత అరకు నియోజకవర్గం ఆర్గనైజేషన్ సెక్రటరీ కొర్ర శేషు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లొట్టి చిన్ని, సల్లంగి రవి,లకే రాజారావు, లకే రామన్న దొర, కోడా కోటి, కొర్ర రాజారావు, మరిచిట్టు అప్పల నాయుడు, నరజీ సూర్యనారాయణ, పోతురాజు, కిముడు మహేశ్వరీ, కోటి, కొర్ర రాజారావు, గబ్బుడు తిరుపతి, షెడ్డ పర్సురం, కటారి బలం నాయుడు, పాంగి ధన్ను, సుబ్బారావు, కొర్ర వీర రాజు, కొర్ర ముత్తాయి, గంపరాయి ధనుంజయ్, వీర్రాజు కుమిడి మేఘరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను, ఎస్టీ జాబితాలోకి చేర్చితే ఊరుకోం

**పాడేరు, అక్టోబర్21, ప్రభాతవార్త**





సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ఇచ్చిన జీవో 52ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని జేఏసీ రాష్ట్ర ప్రధాన కమిటీ కార్యదర్శి, కిల్లు గంగన్న పడాల్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముఖి శేషాద్రి, జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, ఎస్.సింహాచలం డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా పాడేరులో అఖిల భారత గిరిజన ఉద్యోగుల భవనంలో, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ సంఘాలు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసులకు రిజర్వేషన్ ఫలాలు పూర్తిగా అందకుండా చేయడం తగదన్నారు. ఆయా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఉద్దేశించిన శ్యామ్యూల్ కమిటీ నియామకం ఆదివాసులను మరింత అభద్రతకు నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోయ వాల్మీకీ, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చి, షెడ్యూల్డ్ ప్రాంత తెగలు ఇప్పటివరకు కాస్తోకూస్తో పొందుతూ వచ్చిన రిజర్వేషన్ ఫలాలను పూర్తిగా అందకుండా చేయడానికి పాలకులు కంకణం కట్టుకున్నారని, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ నిర్ణయం వారికి రాజకీయంగా ఓట్లు తెచ్చిపెట్టే విధంగా ఉంటుందన్నారు. తప్పితే పారదర్శకంగా ఉండే అవకాశం లేదని అన్నారు. 22న పాడేరు గిరిజన ఉద్యోగుల భవనంలో జరుగు రౌండ్ టేబుల్ సమావేశంలో యావత్తు ఆదివాసీ ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు నిరుద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు మహిళా సంఘాలు మొదలైనటువంటి ఆదివాసీ ప్రజప్రతినిధులు అన్ని సంఘాలు అభిప్రాయాలను తీసుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించనున్నామన్నారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరకావాలన్నారు. విలేకరుల సమావేశంలో బుడిదే సుమన్, వంతాల అనిల్ కుమార్, బుడిదే మాధవరావు, వి.నాని బాబ, కే ప్రభాకర్, మనుగురు ప్రశాంత్, వెంకట్, కె.సూరిబాబు, రవీంద్ర, మఠం పరమేశ్వరరావు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వినతుల వెల్లువ... 125 ఫిర్యాదులు స్వీకరణ

## సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ

**పాడేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



వ్యక్తగత సమస్యలు, భూసమస్యలపై 125 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారం, కోర్టుల కేసుల కౌంటర్ ఫైలు వేయడంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రతీ రోజు అధికారులకు స్పందన రిపోర్టు పంపిస్తున్నామని వాటి పరిష్కారానికి దిగువస్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వ హించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధి కారి వివిఎస్ ప్రభాకరరావు, గిరిజనసంక్షేమ శాఖ డిడి ఐ.కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ ఎం రాజు, కె.వేణు గోపాల్, డిఇఓ డా. పి.రమేష్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, పంచాయత్ రాజ్ ఇఇలు కె.లావణ్య కుమార్, కొండయ్య పడాల్, అదనపు జిల్లా వైద్యాధికారి డా.కె. లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమర వీరులను త్యాగాలను స్మరించుకోవాలి : ఏబీవీపీ

**పాడేరు, అక్టోబర్21,ప్రభాతవార్త**



శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా ర్యాలీలో విద్యార్థులు మీ త్యాగం వృధా కాదు మీ ఆశయం ఆగిపోదు వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పూర్వ కార్యకర్త డోకుల సత్యనారాయణ, ఏబీవీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు మాట్లాడుతూ దేశం కోసం నిరంతరం శ్రమిస్తూ తమ ప్రాణాలను పణంగా ఒడ్డి 24 గంటలు ప్రజల కోసం, అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు అమర వీరులకు స్మరించుకోవలసిన దినం ఈరోజు అన్నారు. పోలీసులు అంటే నిరంతరం ప్రజల కోసం పనిచేసే నిరంతర శ్రామికులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్,పాతుని రవికిరణ్, నగర కార్యవర్గ సభ్యులు పూజారి ఉపేంద్ర, వంశీ, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు బాలు, మహేష్ సుబ్బు, బాబ్జి రామ్, ప్రభు, పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి రూ.40వేలు విరాళం

**మాడుగుల అక్టోబర్ 21 ప్రభాతవార్త**



ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాల్లో ప్రశాంతత, మానసిక వికాసం కలుగుతుందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. మాడుగుల మండలం పోతనపూడి, పెంటయ్యపాలెం గ్రామాల్లో గ్రామస్తుల వినతి మేరకు రెండు ఆలయాల అభివృద్ధి కోసం రూ.40 వేలను విరాళంగా అందిస్తున్నట్టు ప్రకటించారు. గ్రామ పెద్దలు, యువత ఆహ్వానం మేరకు ఆయా గ్రామాలను సందర్శించిన పైలా పోతనపూడిలో పైడి తల్లమ్మ ఆలయానికి రూ.25 వేలు, పెంటయ్యపాలెంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.15 వేలను అందిస్తానని అన్నారు. పైలా ఉదారతకు రెండు గ్రామాల పెద్దలు, యువత, మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి, మాజీ సర్పంచ్ కోరుకొండ సూరి అప్పారావు, మాజీ సర్పంచ్ మైచర్ల నానాజీ, మడగల రమణ, బోడ అప్పారావు, దండిపాటి రాజు, చిన్ని రామునాయుడు, వేపాడ రాజు, వేపాడ రామారావు, మాటూరి కనకారావు, ఈశ్వరరావు, వెచ్చం శ్రీను, వేపాడ అప్పారావు, చిన్న పెద మునిస్వామి పాల్గొన్నారు.

# అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

**చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్21 ప్రభాతవార్త**



గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని అపరిష్కృతమైన సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్ తెలిపారు. శుక్రవారం జీపు జాతా సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజన విద్యా రంగ సమస్యలపై జీపు జాతా కార్యక్రమం 5వ రోజు చింతపల్లి, జి.కె.వీధి మండలాల్లో జరిగిందని, ఈ జీప్ జాతా కార్యక్రమం ముగింపు సందర్భంగా పాడేరు డివిజన్‌లోని 11 మండలాల్లో అనంతగిరి మండలం చిలకలగెడ్డ నుండి జి.కె.వీధి వరుకు సుమారు 210 కి.మీ ప్రయాణం చేసి 40 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయ, విద్యార్థుల, పాఠశాలలోని మౌలిక వసతుల సమస్యలను సేకరించడం జరిగిందన్నారు. ఈ సమస్యలు అక్టోబర్ 30న పాడేరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి గిరిజన విద్యా సదస్సు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని రాష్ట్ర కార్య దర్శి వి.మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శులు ఎం.ధర్మారావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు లోచలి రామకృష్ణ, ఎస్.రాంబాబు పి.దేముడు మండల నాయకులు శెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

# సమస్యలు చెప్పండి.. పరిష్కారం నా లక్ష్యం

## గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

**నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



సమస్యలుంటే తెలుసుకొని వాటి పరిష్కారానికి ఏ విధంగా ముందడుగు వేయాలి అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడప కార్యక్రమం ద్వారా ప్రజలను కలుసుకునే అవకాశం ఇచ్చారని శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. ప్రతిష్టాత్మంగా జరుగుతున్న గడపగడపకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అమలాపురం శివారు పాటి మీద గ్రామానికి వచ్చిన ఆయనకు సర్పంచ్ పెదపూడి శంకర్రావు మార్కెట్ డైరెక్టర్ సురకాసుల గోవిందు భార్య రామలక్ష్మి ఉపసర్పంచ్ గంట నరసింగరావు వైకాపా నాయకులు రోకల శ్రీనివాసరావు లతోపాటు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రతి గడపలో అడుగుపెట్టి ప్రభుత్వ పథకాల అమలుపై అందుతున్న తీరుపై ముఖాముఖిగా మాట్లాడారు ఇదిలా ఉండగా తుపాన్ సెంటర్ నుంచి గ్రామంలోకి రహదారి సక్రమంగా లేదని తరచూ కరెంటు పోతుందని ఇళ్ల స్థలాలు లేవని ఇలా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు రహదారి విషయమై వేగవంతంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యపై ఏఈ కృష్ణతో మాట్లాడారు పల్లెల్లో ఎటువంటి కోతలు ఉండకూడదని చెప్పారు. అనంతరం గ్రామంలో రైతులతోని మాట్లాడారు. మీ ఎమ్మెల్యేగా మీకు సేవ చేయడమే నా ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు ఉంటే ప్రజలకు అనుకున్నది చేయడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఎమ్మెల్యే బాబురావును గ్రామస్తులు హారతులు పట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి మండల కోఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు ఎంపీటీసీ బచ్చల రాజు వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి గొర్ల బాబురావు వంకా కృష్ణ ప్రసాదల శ్రీను పురం దాసు నానాజీ వెలగా బాబ్జి కొవీరి రమణలతోపాటు మండల స్థాయి అధికారులు వెంకటనారాయణ ఈశ్వరరావు నాయుడు సచివాల కార్యదర్శి గొల్లపల్లి వెంకటేశ్వరరావు లతోపాటు మహిళా పోలీస్ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# డిపిఓ ఆకస్మిక తనిఖీ

**నక్కపల్లి అక్టోబర్ 21ప్రభాతవార్త**



జిల్లా పంచాయితీ అధికారి శిరీష రాణి శుక్రవారం మండలంలోని నక్కపల్లి ఉద్దండపురం గ్రామాల్లో పర్యటించారు. చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. నక్కపల్లి కేంద్రాన్ని వేగవంతంగా మరమత పనులు పూర్తి చేయాలని ఆదేశిం చారు. సచివాలయాల్లో పలు విషయాలపై ఈవోపీ వెంకటనారాయణ ఆమెతో మాట్లాడారు. సంపద కేంద్రాల నిర్వహణ జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మితో పాటు ఈవో పివి రాజశేఖర్ సర్పంచ్ పాడగట్ల వెంకటేశ్వరరావు ఎంపీటీసీ బచ్చల రాజు సచివాల సిబ్బంది ఉన్నారు.





అమలాపురం శివారు పాటిమీద గ్రామంలో జరిగిన గడప గడప కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు ఉన్న దృశ్యం. ఆయనతో పాటు చిక్కాల రామారావు సీరం నర్సింహమూర్తి గొర్ల బాబూరావు సురకాసుల గోవిందు, లొడగల చంద్రరావు యలమంచిలి తాతబాబు సర్పంచ్ పెదపూడి శంకర్రావు రోకళ్ల శ్రీనులు ఉన్నారు. (ప్రభాతవార్త-నక్కపల్లి)

## రైతులకు పరిహారం అందజేయాలి - ఎమ్మెల్యేకు వినతి

నక్కపల్లి,అక్టోబర్21,ప్రభాతవార్త:

ఏపీఐఐసి భూ సేకరణలో భాగంగా వైజాగ్ చెన్నై కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు గుర్తించి పరిహారం అందజేస్తామన్న పరిహారం తక్షణమే అందచేయాలని కోరుతూ, పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావుకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం గడపగడప కార్యక్రమంలో భాగంగా పాటిమీద, మూలపర్ర గ్రామానికి వచ్చిన ఆయన్ను డిఎల్పురం, వేంపాడు, అమలాపురం శివారుమూలపర్ర గ్రామాలకు చెందిన 45మంది రైతులు ఆయన్ను కలిశారు. భూ సేకరణలో భాగంగా 45మంది రైతులకు డిఫారం పట్టాలు మంజూరు చేశారని, ఆ భూములు 2010 సంవత్సరంలో భూ సేకరణ జరిపినప్పుడు 4(1) నోటీసు ఇచ్చారని, ఈ భూముల పరిహారం కోసం 2018లో ఆర్డీఓ ఆధ్వర్యంలో పరిహారం రానివారిని గుర్తించి, 45మంది రైతులకు రాలేదని తెలియజేశారని, అప్పటి నుంచి పరిహారం కోసం ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగిందని రైతులకు తెలిపారు. మాజీ ఎంపిటిసి గింజాల వెంకటరమణ ఆధ్వర్యంలో పరిహారం కోసం నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి, గ్రామంలో ఆర్డీఓ సమక్షంలో సమావేశం ఏర్పాటుచేసి పరిహారం అందజేసేందుకు సిద్దపడగా, ఆ పరిహారంను ఆధారాలు లేని ఆరోపణలు వలన నిలుపుదల చేశారని, ఇదే కాకుండా ఆ ఆరోపణలో నిజం లేదని పత్రికా ప్రకటన కూడా తహశీల్దార్ చేసియున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణమే నిలిచిపోయిన పరిహారాన్ని జిల్లా అధికారులతో మాట్లాడి, మంజూరు చేయాలని, చాలామందిరైతులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే చెప్పారు.

## మందుబాబులకు నిలయంగా మారిన తుఫాను షెల్టర్

### పాడైన గదులు - పట్టించుకోని అధికారులు

నక్కపల్లి,అక్టోబర్21,ప్రభాతవార్త:

కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఎంతో సుందర ంగా తీర్చిదిద్దిన తుఫాను షెల్టర్ మందుబాబులకు నిలయంగా మారింది. మండలంలోని అమలాపురం శివారు పాటిమీద తుఫాను షెల్టర్ మందుబాబులు విడిచిపెట్టిన సీసాలు దర్శనమిచ్చాయి. మత్స్యకారులకు, గ్రామ ప్రజలకు విపత్కర పరిస్థితులప్పుడు ఉపయోగపడుతుందని, కోట్లాదిరూపాయలు ఖర్చుచేసి నిర్మిస్తే ఆ భవనాలకు భద్రత లేక మందుబాబులకు, అసాంఘీక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. దానికి నిదర్శనం ఈ గ్రామంలో ఉన్న తుఫాను షెల్టరే. టాయిలెట్ రూములు చిందర వందరగా పాడై ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం ఆస్తులను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోండి : తహశీల్దార్

నక్కపల్లి,అక్టోబర్21,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి అర్హత కలిగిన ప్రతీ ఒక్క పట్టభద్రుడు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ 2019 నాటిని పూర్తిచేసిన వారు ఫారం -18 ద్వారా ధరఖాస్తు అందజేయగలరని, ఆఫ్లైన్ ద్వారా గాని, ఆన్లైన్ ద్వారా గాని ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇప్పటి వరకు ఆఫ్లైన్ ద్వారా 65 ధరఖాస్తులు, ఆన్లైన్ ద్వారా 729 ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఆయా తహశీల్దార్ కార్యాలయాలు, ఎండిఓ కార్యాలయాల్లో నమోదు ధరఖాస్తులు అందజేయగలరని కోరారు.

## ఉత్సాహంగా సాగిన మండల స్థాయి క్రీడా పోటీలు

పరవాడ,అక్టోబర్21, ప్రభాతవార్త



విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా వారిలో మానసిక వికాసంకు తోడ్పాటు అందిస్తాయని ఎంఇఒ సునీత అన్నారు. శుక్రవారం స్థానిక బాలికల పాఠశాల్లో మండల స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈపోటీలను ఎంఇఒ సునీత ప్రారంభించారు.ఈసందర్భంగా ఎంఇఒ సునీత మాట్లాడుతు అండర్14-17 విభాగాల్లో బాలురు, బాలికల విభాగాల్లో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,త్రోబాల్,బాల్ బ్యాడ్మింటన్,షటిల్, టెన్నికాయిట్,యోగ తదితర క్రీడా పోటీలు నిర్వహించామని తెలిపారు.ఈ పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాలల నుండి క్రీడా కారులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎంఎ నాగేశ్వరరావు,మండల కోఆర్డినేటర్ తులసి సత్యవతి,ఫిజికల్ డైరెక్టర్లు పిల్లా రవి శంకర్,ఎన్వి రమణ,బి అన్నాజిరావు,శ్రీదేవి,లోవరాజు,రౌతు అప్పాజీ,శ్రీలక్ష్మి,షమాభాను, నాయుడుబాబు, శ్యామల,గౌరి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలి ఫిజిషియన్ విధానం అందుబాటులోకి

### -ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి

పరవాడ,అక్టోబర్21, ప్రభాతవార్త



గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికే ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం అందుబాటులోకి తీసుకువచ్చారని ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మి అన్నారు.మండలంలో గల గొర్లెవానిపాలెంలో వాడచీపురుపల్లి పిహెచ్సి డాక్టర్ అప్పారావుతో పాటు కుటుంబ డాక్టర్ విధానంను ప్రారంభించారు. ఎంపిపి వెంకట పద్మలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజా ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా కుటుంబ డాక్టర్ విధానం ప్రవేశపెట్టారని వీటి ద్వారా ప్రజలకు అనారోగ్యం కలిగినప్పుడు కుటుంబ డాక్టర్ చెప్పిన విధంగా మందులు వేసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. అనారోగ్యంతో ఉన్న వారు ఆసుపత్రుల వెంట తిరగకుండా డాక్టర్లే మీ గ్రామాలకు వచ్చి వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు.ఈ అవకాశంను గ్రామీణ ప్రాంతంలో ప్రజలు అందరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పైల శ్రీనివాసరావు, గొర్లెవానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్ములు,ఎంపిటిసి గొర్లి వరలక్ష్మి,ఇన్చార్జ్ కార్యదర్శి శ్రీనివాస్ ,పలువురు వైద్య సిబ్బంది,వైసిపి నాయకులు బొడ్డు చిన్నారావు,గొర్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పరిధిలో మ్యూటేషన్ చేయించుకోవాలి

### పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి


పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:


అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో మ్యూటేషన్ సంబందించిన సభ పంచాయితీ పరిధిలో ఉన్న పాడేరు,గుడివాడ,సుంద్రుపుట్టు మూడు రెవెన్యూ గ్రామాలయొక్క రైతులు పట్టాదారులతో సర్పంచ్ ఉషారాణి శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి మాట్లాడుతూ పట్టాదారులు ఎవరైనా మరణించి ఉన్నట్లు అయితే భర్త పట్టాదారు అయిన భార్యభర్తలు ఇద్దరు మరణించి ఉంటే వారి వారసులు కుమారులు,కుతుర్లు మార్పు చేయుటకు గ్రామ సచివాలయాల్లో మ్యూటేషన్ చేయిస్తే పాసు పుస్తకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.మ్యూటేషన్ చేయుటకు ధృవపత్రం,కుటుంబ సభ్యులు పాసుపుస్తకం,ఆధార్ కార్డు ఉండాలన్నారు.ఈ సభకు ముఖ్యఅతిధిగా హాజరైన పాడేరు మండల తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు హాజరుకాగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు,పంచాయితీ ఈఓ కృష్ణారావు, విఆర్ఓలు జోగారావు,పద్మ,సచివాలయం-3 సెక్రటరీ దివాకర్,సచివాలయం-2సెక్రటరీ విజయ్,పాడేరు సచివాలయం సిబ్బంది,లబ్దిదారులు,గ్రామ సచివాలయం వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి పల్లా రమణ గుడ్బై?

### ఫ్యాను గాలికి సేదదీరనున్నట్లు సమాచారం- గాజువాకలో పల్లా కుటుంభానికి పెద్ద షాక్- పార్టీలో అంతర్గత కుమ్ములాటలే కారణం? - ఇద్దరు కార్పొరేటర్ల వైఖరితో విసుగు చెందినట్లు బోగట్టా- పల్లా శ్రీను పట్టించుకోకపోవడంతో మనస్తాపం

గాజువాక, అక్టోబర్21, ప్రభాతవార్త





విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇలాకాలో అంతర్గత కుమ్ములాటలు మొదలైనట్లు సమాచారం. ఇప్పటికే అధికారానికి దూరంగా ప్రభుత్వం నుంచి వస్తున్న ఒత్తిడిలను తట్టుకొని నిలబడుతున్న మాజీ ఎమ్మెల్యే పల్లాకు సొంత గూటిలోనే ఇక్కట్లు మొదలయినట్లు తెలుస్తోంది. జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు స్దానబలం ఉందని భావిస్తున్న గాజువాకలోనే కీలకమైన నేతలు టీడీపీకి గుడ్బై చెప్పనున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. గత కార్పొరేషన్ ఎన్నికల సమయంలో టీడీపీ తరుపున బరిలోనిలిచి గెలిచిన వారిలో ఇద్దరు నేతలు ఇప్పటికే పల్లాకు దూరంగా ఉంటూ అధికార పార్టీ నేతలతో అంటకాగుతున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యే సమీప బంధువు ఒకరు టీడీపీని వీడనున్నట్లు టాక్ నడుస్తోంది. ఆది నుంచి పల్లాకు నమ్మిన బంటుగా ఉన్నసదరు నాయకుడు ప్రస్తుతం స్దానిక టీడీపీ నాయకుల వ్యవహారశైలితో అలకపాన్పు ఎక్కినట్లు తెలుస్తోంది. గత ఎన్నికలలో స్దానిక 74వ వార్డు నుండి పోటీచేసి ఓటమిపాలైన నాటి నుంచి ఆయనకు పార్టీలో సముచిత స్దానం కల్పించడం లేదని భావిస్తున్నట్లు బోగట్టా. ఇదిలా ఉంటే పల్లా శ్రీనివాసరావుకు ఆత్మలుగా చెప్పుకునే మరో ఇద్దరు తెలుగుదేశం కార్పొరేటర్లు రాజకీయంగా తనను ఎదగనివ్వకుండా తొక్కుతున్నారని ఆ నాయకుడు బావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఉన్న తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తనకు దగ్గర బంధువైన ఓ కార్పొరేటర్, కాపు సామాజిక వర్గానికి చెందిన మరో కార్పొరేటర్తో కలిసి తన ఎదుగుదలను అడ్డుకోవడంతో మనస్దాపానికి గురయ్యారట. ఇంత జరుగతున్న మాజీ ఎమ్మెల్యే పల్లా కనీసం పట్టించుకోకపోవడంతో టీడీపీకి గుడ్బై చెప్పి ఫ్యాను గాలికి సేదతీరే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే సౌమ్యుడిగా, విద్యావంతుడిగా అనేక సందర్బాలలో పల్లా శ్రీనివాసరావు పక్షాన నిలిచిన ఆ నాయకుడు పార్టీని వీడితే టీడీపీకి నష్టం వాటిల్లడంతో పాటు సమీప బంధువు పార్టీని వీడితే పార్లమెంటరీ అధ్యక్షునిగా ఉన్న పల్లా పరువు కూడా పలుచన అయ్యే అవకాశం ఉంది. ఈ వ్యవహారం పై పల్లా ఏ విధంగా స్పందిస్తారో? ఎంత మేర జాగ్రత్త వహిస్తారో వేచి చూడాల్సిందే..

## తడిపొడి చెత్త వేరు చేయటంపై అవగాహన

యలమంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్ మిషన్ (ఆజాద్ కా అమృత మహోత్సవం)లో భాగంగా స్థానిక మెప్మా కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటంపై అవగాహన కల్పించడం కోసం నేషనల్ సోర్స్ సెగ్రిగేషన్ క్యాంపెయిన్ 2022ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడి, పొడి చెత్తలను వేరు చేసే ఆవశ్యకతను వివరించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధంపై, హోమ్ కంపోస్టింగ్ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్తను హోమ్ కంపోస్టింగ్ చేయడం ద్వారా వచ్చే లాభాలను వివరించడంతో పాటు హోమ్ కంపోస్టింగ్లో ప్రతిభ కనబరిచిన ఆర్పి, గ్రూప్ సభ్యులకు తగిన ప్రోత్సాహకాలు అందజేస్తామని, యూజర్ చార్జీలు గురించి అవగాహన కల్పించి అందరూ కట్టే విధంగా చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. డ్వాక్రా సంఘాల ద్వారానే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఎంతో మార్పును తీసుకు వస్తారని ప్రతి గ్రూప్ సభ్యురాలు తడి చెత్తను, పొడి చెత్త నుంచి వేరు చేయాలని, ప్లాస్టిక్ వాడరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తద్వారా వ్యాధులను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంవో పద్మ, సిఓ రమ, శానిటరీ సెక్రెటరీలు, ఆర్పిలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

భీమునిపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రస్తుత కాలంలో ప్రతి వ్యక్తి ఆన్లైన్ కార్యకలాపాలు చేయవలసిన అవసరం ఏర్పడుతూ ఉందని, స్మార్ట్ఫోన్ వాడకంలో కొన్నిసార్లు ఇతరులవలన సమస్యలకు లోను కావలసిన వస్తుందని, వాటి నుండి రక్షణ కోసం సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరమని డైట్ ఐసీటీ అధ్యాపకుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొట్టేటి రవి అన్నారు. అక్టోబరు నెల సైబర్ సెక్యూరిటీ అవగాహన మాసం సందర్భంగా ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో గొట్టేటి రవి ముఖ్యోపన్యాసం చేశారు. కంప్యూటర్ భద్రత లేదా సైబర్ భద్రత లేదా సమాచార భద్రత అనేది కంప్యూటర్, హార్డ్వేరు, సాఫ్టువేరు లేదా అందులో ఉన్న సమాచారం దొంగిలించ బడకుండా, పాడుచేయకుండా పనిచేసే ఒక రక్షణ వ్యవస్థ అని, కంప్యూటర్ అందించే సేవలకు అంతరాయం కలిగించడాన్ని, లేదా వాటిని తప్పుదారి పట్టించడాన్ని అడ్డుకోవడం కూడా కంప్యూటర్ భద్రతలో భాగమే అని అన్నారు. ఫేస్బుక్, వాట్సాప్, ఈమెయిల్ మొదలగు ఖాతాలు ఉపయోగించే సందర్భంలో వ్యక్తులు చేసే పొరపాట్లు లేక నేరస్తులు ద్వారా నష్టం జరిగే ఉన్న అవకాశాలను వాటి నివారణ ఉపాయాలను వివరించారు. ఛాత్రోపాధ్యాయులు తమ కంప్యూటర్లను స్మార్ట్ చరవాణిలను ఉపయోగించేటప్పుడు పాటించవలసిన సైబర్ భద్రతా నియమాలు గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ భద్రతను తెలిపే అంశాలు గల ప్లకార్డులను ప్రదర్శించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అధ్యాపకులు నాగేశ్వరరావు, అల్లావుద్దీన్, త్రినాధరావు, మాధవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం

భీమునిపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆనందపురం, భీమిలి పోలీస్ స్టేషన్ నందు మూడు స్వచ్ఛంద సంస్థలు ఓ.ఎస్. జి. ఫౌండేషన్, ఎ.ఎస్.ఆర్.ఆర్. ఫౌండేషన్, జై జవాన్ ఫౌండేషన్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏసిపి చుక్కా శ్రీనివాస్, భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ మూర్తి ఆనందపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది, వేములవలస గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. వీరిచే రక్తదానం చేసిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, సర్టిఫికెట్స్ బహుకరణ చేశారు. సేకరించి రక్తాన్ని చిన్నారుల కోసం బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో పిల్లలకి అందిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాకు అన్నివిధాలుగా సహకరించిన ఎక్స్ మాజీ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణంకి ప్రత్యేక ధన్యవాదాలు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దళాయి శివ ఈ రక్తదాన శిబిరంతో 18వది. ఇప్పటివరకు ముఖ్యంగా తలసేమియా చిన్నారుల కోసం సకాలంలో బ్లడ్ బ్యాంకుల వారి సహకారంతో వారికి రక్తం అందిస్తున్నామని ఈ తల సేమియా పిల్లలకు డిసీస్ ఏమనగా ఈ పిల్లలకి రక్తహీనత లోపించి వీరిలో తెల్ల రక్త కణాలు ఒక్క సంఖ్య తరచూ తగ్గిపోవడం దీనివల్ల పిల్లలకి ఎదుగుదల తగ్గి అవస్థకు గురవుతారని ఈ వ్యాధి తల్లిదండ్రుల వల్లే పిల్లలకు సంక్రమిస్తుందని తెలిపారు. వివాహానికి ముందే స్త్రీ పురుషులు ఇద్దరు సిబిసి, హెచ్బిఏ 2 పరీక్ష చేయించుకుంటే పుట్టే పిల్లలకు ఈ వ్యాధి సంక్రమించకుండా గుర్తించవచ్చు. సంస్థ ముఖ్య ఉద్దేశం ఏమనగా నెలలో రెండుసార్లు వీరికి తప్పకుండా రక్తం అందించాలని ఇప్పుడున్న సమయంలో కుటుంబ సభ్యులలో ఏదైనా కష్టం వస్తే రక్తం ఇవ్వాలంటే ఎవరూ ముందుకు రావడం లేదని ఆ పిల్లల్ని ఆదుకోవాలని ఒకే ఒక ఉద్దేశంతో ఇప్పటివరకు మా సంస్థల ద్వారా పలు బ్లడ్ బ్యాంక్లకి 18 బ్లడ్ క్యాంప్స్ పెట్టి 682 యూనిట్లు సేకరించిన బ్లడ్ బ్యాంకుల్లో డొనేషన్ చేయడం 117 మంది రక్తదానం చేశారు. రక్తదానం అనేది ప్రతి మూడు నెలలకు ఒకసారి చేయడం వల్ల కొత్తరక్తకణాలు ఏర్పడి శరీరంలో ఏర్పడేటువంటి కొన్ని పదార్థాలు బయటికి పంపే ఒక ప్రక్రియ అని దీనిని ఒక అలవాటుగా మార్చుకొని ప్రమాదంలో ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సి వస్తే తప్పనిసరిగా యువత ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శివ,వెంకట్, ముడసల శ్రీను, అరవింద నవీన్ యుగంధర్ రాజశేఖర్ కోలా శ్రీను అరవింద్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మండల స్థాయి ఆటలు పోటీలు

ఆనందపురం, అక్టోబర్ 21ప్రభాతవార్త

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వద్ద శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి ఉన్నత ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి సుమారు 150 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు వీరికి కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్, షటిల్ బ్యాట్ మెంట్, రింగ్ టెన్నిస్, ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాలతి తెలిపారు. రెండవ రోజు పాటు నిర్వహించనున్న ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గస్థాయి పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటాన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

భీమునిపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం భీమిలి పోలీస్ స్టేషన్ నందు ఒఎస్జి ఫౌండేషన్, ఎఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం భీమిలి పోలీస్ స్టేషన్ సి.ఐ లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎసిపి సి.హెచ్ శ్రీనివాస్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల దినోత్సవం రోజున యువత ఇలాంటి శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయమనీ అన్నారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా పగలు, రాత్రి, ఎండ, వాన అని తేడా లేకుండా ఇంటి వద్ద లేకుండా నగర భద్రత కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉంటారనీ చెప్పారు. ఎందరో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకి గుర్తింపుగా ఈ రక్తదానం చేసిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు సుమారుగా స్టేషన్ సిబ్బంది, యువత వచ్చి రక్తదానం చేశారు. ఇక్కడ సేకరించి రక్తాన్ని బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో తలసీమియా చిన్నారులకు ఉపయోగిస్తారని అన్నారు. తల సేమియా వ్యాధి ఒక జన్యు పరమైన వ్యాధనీ అలాంటి పిల్లలకు తరచూ రక్తం అవసరమనీ వారి కోసమని కొన్ని ఎన్జీవో సంస్థలు ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం మంచి విషయమనీ చెప్పారు. ఈ రక్తదాన శిబిరంలో భీమిలి పోలీస్ స్టేషన్ సి.ఐ లక్ష్మణమూర్తితో సహా పలువురు ఎస్.ఐలు, సిబ్బంది 150 మంది రక్తదానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శివ, వెంకట్, అరవింద్, తేజ, నవీన్, వంశీ, శ్రీను, అరవింద్, సాయి, కోలా శ్రీను పాల్గొన్నారు.


## నేడు విద్యుత్కు అంతరాయం

ఆనందపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని సొంత్యాం, గిడిజాల గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న ఇల్లు, విద్యుత్ బోర్లు, పారిశ్రామిక ప్రాంతాలలో విద్యుత్ సరఫరాయం అంతరాయం కలిగినని ఎలక్ట్రికల్ ఏఇ సురేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ లైన్లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మెంటల్ నా కొడుకు డెమో సినిమా షూటింగ్ ప్రారంభం

భీమునిపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



భీమిలిలో బాబా క్రియేషన్స్ బ్యానర్లో ప్రొడక్షన్ నెంబర్ 10 మెంటల్ నా కొడుకు డెమో సినిమా స్థానిక శ్రీ నూకాలమ్మ అమ్మవారి గుడి దగ్గర శుక్రవారం ప్రారంభించారు. 15 రోజుల పాటు ఈ సినిమా షూటింగ్ భీమునిపట్నం, విశాఖ పరిసర ప్రాంతాల్లో జరుగుతుందని చెప్పారు. ఈ సినిమాకు ప్రత్యేక పాత్రలో డైరెక్టర్గా పి.ఆదినారాయణ (బాబా) చేస్తున్నారు. నిర్మాతలు భీమిలి రమేష్, సారధి, మేకప్ మెన్ ఎస్.తారగణం, ఈ సినిమాకు మాజీ కార్పొరేటర్ దాడి సత్యనారాయణ, జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు గంటా నూకరాజు తది తరులు క్లాప్స్ కొట్టారు. ఈ కార్యక్రమంలో టీవీ రమణ మూర్తి, రమేష్ యాదవ్, హేమసుందర్, నల్ల వెంకటేష్, ఏం.రాజు, కంచి రామారావు, వి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపలో సత్కారాలు... రెట్టింపు ఉత్సాహంతో బూడి

మాడుగుల అక్టోబర్ 21 ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాడుగుల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకి గడప గడపకు సత్కారాలు లభించాయి. అలాగే ఉప ముఖ్యమంత్రి రెట్టింపు ఉత్సాహంతో గడప గడపకు తిరిగారు. శుక్రవారం ఉదయం దొరల వీధిలో అయినా నిర్వహించినప్పుడు పళ్ళు చోట్ల శాలువులతో సత్కరించారు. ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తున్నారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం ద్వారా లభించిన సహకారాన్ని వివరించేవారు. అలాగే అలాగే సాయంత్రం టీచర్స్ కాలనీ, అర్బన్ కాలనీ, నాలుగో తరగతి ఉద్యో గుల కాలనీ ప్రాంతాల్లో ఇంటింటికి పర్యటించిన ఉప ముఖ్య మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కాలనీలో నిర్మించనున్న కాలు వలు రహదారులు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.రామధర్మాజ, సర్పంచ్ ఎడ్ల కళా వతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, జెడ్పిటిసి కే రమణమ్మ, ఎంపిటీసీలు విజయలక్ష్మి మహే శ్వరి అన్నిశా, వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, కే మొదకొండ, వై.హేమంత్, కే శ్రీదర్, జే వరహాలు, ఎస్ గంగాధర్, ఓఎస్డీ ఎం పొలినాయుడు, ఎండిఓ మీనా కుమారి, తహశీల్దార్ పివి రత్నం, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫ్రైడే-డ్రైడే పట్ల అవగాహన

పి.ఎం.పాలెం, అక్టోబర్ 21 ప్రభాతావార్త



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మజ్జివలస గ్రామంలో డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఫ్రైడే-డ్రైడేలో భాగంగా నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ఫ్రైడే-డ్రైడే పట్ల అవగాహన, డెంగ్యూ నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కలగచేశారు. ఇంటి పరిసర ప్రాంతాలు, ఓపెన్ డ్రైనేజీస్ శుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేశారు. ఏ.ఎన్.ఎం.లు, అశాలు ప్రతీ శుక్రవారం ఫ్రైడే-డ్రైడే మీద తమ పరిధిలో గల ప్రజలకు అవగాహన కలగచేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.రామారెడ్డి, డి.పి.ఎం.ఒ-ఎన్.హెచ్.ఎం, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ జిల్లా నోడల్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, శశిభూషణ్ డి.పి.ఒ, నాగభూషణం, ఎం.పి.హెచ్.ఇ.ఒ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ముత్తం శెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం, అక్టోబర్21 ప్రభాతవార్త



పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తున్నారని భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని మండలంలోని వెల్లంకి హెల్త్ కేంద్రంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయం వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అమలు, గడప గడపకు పాలన ఎలా తీసుకువచ్చిందో అదే విధంగా ఇంటింటికి వైద్య సేవలు అందించడానికి ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ విధానం ద్వారా దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి వారందరికి వైద్యం అందిస్తారన్నారు. అంగన్వాడీ కేంద్రం లో బాలింతలకు మెరుగైన వైద్య సౌకర్యం విద్యార్థులకు పోషకాహారం అందించడంలో పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా ఉండాలనే లక్ష్యంగా చేపట్టిన ఈ విధానంను ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు, విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్, విశాఖ జిల్లా అగ్రికల్చర్ ఎడ్వైజర్ చైర్మన్ పెద బాబు, మార్కెటింగ్ కమిటి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, ఎంపిపి శారదా ప్రియాంక, జెడ్పిటిసి కోరాడ వెంక ట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరపు శ్రీను, నాయకులు కాకర వెంకటరమణ పిన్నింటి రమణ, డిఎం అండ్ హెచ్ ఓవిజయలక్ష్మి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి, నోడల్ పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ స్కూల్లో బాలబాలికలకు క్రీడా జట్ల ఎంపికలు

భీమునిపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలి, మండలం లోని వివిధ పాఠశాలల్లో చదువుచున్న 14 నుంచి 17 ఏళ్లలోపు బాల బాలికల మండల స్థాయి క్రీడ జట్లను స్థానిక సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపికలు నిర్వహించారు. ఇందులో వాలీబాల్, యోగ, టెన్నికాయిట్, బాల్ బ్యాట్మెంటన్, షటిల్, కబాడీ, కోకో అథ్లెటిక్స్ విభాగాల్లో ఎంపికలు 23 వరకు జరుగుతాయని గవర్నమెంట్ హై స్కూల్ హెచ్. ఎమ్. తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు భీమిలి నియోజకవర్గ స్థాయిలో జరుగునున్న క్రీడా పోటీల్లో పాల్గొంటారని, మండ లంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలో ఆసక్తిగల విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరు కావాలని గవర్నమెంట్ హై స్కూల్ పిడి ఎంపికలు కమిటీ కన్వీనర్ సిహెచ్ జోసెఫ్ కిషోర్ చెప్పారు. ఈ క్రీడలు ప్రారంభోత్సవం ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్, కళాశాల పూర్వ విద్యార్థి మైలపల్లి లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం., ఫిజికల్ డైరెక్టర్ నల్ల శ్రీనివాసరావు, భాషా, తదితరులు పాల్గొన్నారు.


## ఈతకు వెళ్లిన విద్యార్థుల గల్లంతు

పద్మనాభం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో ఉన్న కూరపల్లి గ్రామ సరిహద్దు నుండి ప్రవహిస్తున్న గోస్తనీ నది ఆయకట్టు ప్రాంతం వద్ద ఇరువురి విద్యార్థులు గల్లంతయ్యారు. విశాఖపట్నంకు చెందిన హనుమంత వాక నివాసి మన్యాల సాయికుమార్ (21). ఇదే ప్రాంతముకు చెందిన షేక్ నయూమ్(18) వీరితోపాటు వీరి స్నేహితుల ముగ్గురు విశాఖపట్నం నుండి కొరపల్లి గ్రామానికి వచ్చి ఆయు కొట్టు ప్రాంతం వద్ద ఈత కొట్టుటకు వెళ్లారు. ప్రవాహము ఉధృతంగా ఉండుటచే వీరిలో ఇరువురు అనగా సాయికుమార్ షేక్ నయం నదీ ప్రవాహంలో కొట్టుకు పోయారు. వీరి జాడ కోసం మిగిలిన స్నేహితులు ప్రయత్నించినా జాడ తెలియలేదు. ఈ విషయమై గల్లంతైన తల్లిదండ్రులకు కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా ఆ ప్రాంతానికి చేరుకొని తమ వారి రాక కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ విషయంపై జరిగిన సంఘటన గురించి పద్మనాభం పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలోని అత్యంత మారుమూల బుంగాపుట్టు పంచాయితీ పూలజల్మా గ్రామానికి శుక్రవారం మండల వైసీపీ నేతలు సందర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గిరిజనులకు అవగాహన కల్పించి అందుతున్న తీరుపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నడూ లేని విధంగా గ్రామంలో సంక్షేమ పథకాలు అందాయని గిరిజనులు వైసీపీ నేతల ఎదుట హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ అత్యంత మారుమూల గ్రామాల్లో సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అంటే ముఖ్యమంత్రి జగనన్న వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పుల పుణ్యమని అన్నారు. పంచాయితీ కేంద్రాల్లోనే అధికారులను వాలెంటీర్, సచివాలయ వ్యవస్థలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయితీ సర్పంచ్ జె.నోబిన, వైసీపీ నేతలు కొండలరావు, అప్పారావు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

ముంచంగిపుట్టు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



త్వరలో పెదగూడ ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభమై వైద్య సేవలు మరింతగా అందుబాటులోకి రానున్నాయని ఎంపీడీవో ఎన్. కిరణ్ కుమార్ తెలిపారు. మండలంలో గల పెదగూడ పంచాయితీ కేం ద్రంలో నిర్మాణం పనులు పూర్తి చేసుకున్న ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో పరిశీలించారు. వైద్యాధికారి, సిబ్బందితో మాట్లాడి మిగిలి ఉన్న పనుల వివరాలను తెలుసుకున్నారు. గ్రామసచివాలయంను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. సకాలంలో విధుల్లోకి వచ్చి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండా లని సిబ్బందికి సూచించారు. అనంతరం పెదగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ పెదగూడ ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ముందస్తూ ఏర్పాట్లు పరిశీలించామని ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే పంచాయితీ వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎల్.కృష్ణ పాల్గొన్నారు.




# దీపావళికి టైటిల్ టీజర్ రాబోతోంది



మెగాస్టార్ చిరంజీవి , టాలెంటెడ్ దర్శకుడు బాబీ (కెఎస్ రవీంద్ర) మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజీ కాంబినేషన్‌లో రూప ుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ మూవీ మెగా 154.. ఈచిత్రానికి సంబం ధించిన షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. మాస్ మహారాజా రవితేజ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా కమర్షియల్ బొనాంజా అందించ టానికి మెగా మాస్ పూనకాలు తెప్పిం చేలా మెగా 154 రూపుదిద్దుకుం టోంది.. ఈచిత్రం టైటిల్ టీజర్‌ను దీపావళికి విడుదల చేయనున్నట్టు ఇటీవలనే మేకర్స్ ప్రకటించారు. తాజగా దీనికి సంబంధించిన ముహూర్తం ఫిక్స్ చేశారు.. అక్టోబర్ 24 ఉదయం 11.07 గంటలకు టైటిల్ టీజర్‌ను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశ్శారు.. ఈ పోస్టర్‌లో చిరంజీవి మాస్‌లుక్ అభిమానులకు పూనకాలు తెప్పించటం ఖాయంగా కన్పిస్తోంది.. పోస్టర్‌పై బాస్ వస్తున్నాడు.. అని రాయటం అంచనాలను మరింత పెంచేసింది. సినిమాను 2023 సంక్రాంతికి విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154 కోసం ప్రముఖ నటులు, అత్యుతన్నత స్థాయి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సుస్మిత కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా ఉన్నారు.

## ఆకట్టుకున్న జోడీ

రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ ఆర్‌ఆర్‌ఆర్.. ఇపుడు జపాన్ భాషల్లో విడుదల కానుంది.. ఈక్రమంలో మేకర్స్ జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తున్నారు. ఒకవైపు ప్రమోషన్లలోఉంటూనే మరోవైపు హాలిడే ట్రిప్‌న ఎంజాయ్ చేస్తున్నారు. కాగా చరణ్, ఉపాసనతో ఎన్టీఆర్, రాజ మౌళి కుటుంబాలు ఔటింగ్ డిన్నర్‌లతో సరదాగా గడుపుతున్నారు. ప్రతి విష యాన్ని ఇక్కడి మీడియా హైలెట్ చేస్తూ



వస్తోంది.. దీంతో ఆర్‌ఆర్‌ఆర్‌కు కావాల్సి నంత పబ్లిసిటీ వచ్చేస్తోందని అంటు న్నారు. వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటో లను కొన్నింటిని దర్శకధీరుడు రాజమౌళి తన కెమెరాతోక్లిక్ మన్పిం చారు. ఇదే విషయాన్ని ఉపాసన తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. 'తామిద్దరం కలిసి దిగిన ఫొటోను రాజమౌళి స్వయంగా క్లిక్ చేశారని, ఈ ఫొటో తమకు మెమో రబుల్ చిత్రంగా ఉంటుందని ఉపాసన పేర్కొన్నారు. దీంతోపాటు విత్ లవ్ ఫ్రం టోక్యో' అంటూ లవ్ సింబల్‌తో ఆర్‌ఆర్‌ఆర్ జపాన్ హ్యాష్‌టాగ్ చేస్తూ పోస్ట్‌చేశారామె.

## 'హరహర మహదేవ్'



పాన్‌ఇండియన్ సినిమాగా హరహర మహదేవ్ అన్ని భాషల్లో విడుదల కానుంది. ఈక్రమలో ఈమూవీ తెలుగు పోస్టర్‌ను హైదరాబాద్‌లో కింగ్ అక్కినేని నాగార్జున విడుదల చేశారు. జీస్టూడియోస్ తెరకెక్కిస్తోంది. ఇప్ప టికే టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఇందులోశివాజీ మహరాజ్ పాత్రలో సుబోధ్ భావే బాజీ ప్రభు దేశ్‌పాండే పాత్రలో శరత్ కేల్కర్ నటిస్తున్నారు. ఈచ్రిరం కోసం ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరాఠీలో తెరకెక్కించిన ఈచిత్రం తొలిసారిగా వివిధ భాషల్లో విడుదల చేస్తున్నారు.. దేశవ్యాప్తంగా ఈచిత్రాన్ని ఐదు భాషల్లో విడుదలచేస్తున్నారు. నాగార్జున మాట్లాడుతూ, ఈచిత్రం పోస్టర్‌ను విడుదల చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చత్రపతి శివాజీ మహరాజ్ గురించి చిన్నపుడు చదువుకున్నానని, ఈ కథను ఇపుడు తెలుగుప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆయనే కథనే కాకుండా శివాజీమహరాజ్ స్నేహితుడైన బాజీ ప్రభు దేశ్ పాండే కథను కూడ చూపించబోతున్నారని అన్నారు. ఈసినిమాకోసం తాను కూడ ఆతృతగా ఎదురుచూస్తున్నానని అన్నారు. జీస్టూడియోస్ శ్రీ గణేష్ మార్కెటింగ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి అబిజిత్ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 25న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## పోలీసుల సవాళ్లు, కష్టాల 'సంఘర్షణ'



పోలీసు డ్యూటీ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు. అది ఒక సామాజిక బాధ్యత అని నమ్మి. తమ కుటుంబాలతో గడిపే సమయం లేకున్నా సరే సమాజ సేవలో నిమగ్నమై తమ విధులను నిర్వర్తించే పోలీసులు ఎందరో ఉన్నారు. అంతేకాదు పోలీసులు తమ విధుల్లో శారీరకంగానే మానసికంగా కూడ చాలా ఒత్తిడికి గురవుతారు. కార్యనిర్వహణలో భాగంగా పోలీసు లు ఎదుర్కొనే సవాళ్లు, వాళ్ల పడుతున్న సంఘర్షణల ఆధారంగా తెలుగులో పూర్తిస్థాయిలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సంఘర్షణ'. పోలీసు అమరవీరులు దినోత్సవం పురస్కరించుకుని ఈచిత్రంలోని టైటిల్ సాంగ్‌ను ప్రముఖ దర్శక, నిర్మాత సానా యాదిరెడ్డి స్వయంగా విడుదల చేశారు. ఈసినిమా ద్వారా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరవుతారని అన్నారు కాగా ఈచిత్రాన్ని తెరకెక్కించటానికి స్వయంగా ఓ పోలీసు వి.సిద్ధార్ధ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించటం విశేషం.. ఫరెవర్ ఫెంటాస్టిక్ ఫిలిం బ్యానర్‌పై ఎస్‌కె కాజా పాషా సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి ఈదులకంటి చిరంజీవి గౌడ్‌నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాతో విజయ్‌కుమార్, రమ్య, మధు, రవి తదితరులు నూతన నటీనటులుగా పరిచయం అవుతున్నారు. వరికుప్పల యాదగిరి సంగీతం అందిస్తున్నారు. హరి రామకృష్ణ, ప్రవీణ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.

## ఆయన పట్ల ఎపుడూ కృతజ్ఞతతో ఉంటా



**హీరో కార్తీ, అభిమన్యుడు ఫేమ్ దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్న చిత్రం సర్దార్.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొంది, శుక్రవారం విడుదలైన సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రంలో రాశీఖన్నా, రజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడులైంది.. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈసినిమాను తెలుగు రాష్ట్రాలోలన భారీగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా హీరో కార్తీ మీడియాతో మాట్లాడారు.**

**పొన్నియిన్ సెల్వన్‌తో బ్లాక్‌బస్టర్ అందుకుని కొద్దిగ్యాప్ తర్వాత ఈసినిమా చేశారు. ఎలా అన్పిస్తోంది?**

పొన్నియిన్ సెల్వన్ సమ్మర్‌కి రావాలి.. కొంచెం ఆలస్యంగా వచ్చినా గొప్ప విజయాన్ని అందుకుంది. దాని తర్వాత ఒక సినిమా తీసుకురావాలని కచ్చితంగా కొత్తగా స్పెషల్‌గా ఉండాలని అలా ఇండియన్ స్పై థ్రిల్లర్‌గా సర్దార్‌ను తీసుకొచ్చాంది.. ఇందులో మొదటిసారి తండ్రీ కొడుకులుగా నటించాను. కథ ప్రకారం చాలా గెటప్స్ ఉంటాయి.. ఇప్పటి వరకు నేర్చుకున్నది ఒక పరీక్షలా ఉంది (నవ్వుతూ).. ఒక గ్రామంలో పెరిగిన రంగస్థల నటుడు గూఢచారిగా మారి ఏంచేశాడనేది దర్శకుడు అద్భుతంగా చూపించారు.. 1980లో జరిగే కథ.. ఆ ప్రపంచాన్ని చాలా వండం "ఫుల్‌గా తీశారు.. ఈసినిమా కోసం చాలా పరిశోధన చేశ్శారు. మిత్రన్ అభిమన్యుడులో డిజిటల్ క్రైమ్ వరల్డ్‌ను చూపించారు. అది చాలా కొత్తగా షాకింగ్‌గా అన్పించింది కూడ.. సర్దార్‌లో కూడ చాలా ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ట్రైలర్‌లో ఒక ఫైల్ మిస్సింగ్ గురించి చూపించాం కదా.. అందులో మనం బ్రతకటానికి కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. సర్దార్ కథ వినకముందు దాని గురించి ఆలోచన లేదు.. ఈ సినిమా చూసిన తర్వాత కొన్ని మామూలు అలవాట్లు మార్చుకుంటారనే నమ్మకం ఉంది.

**తండ్రి పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

60 ఏళ్లలో శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయని మా నాన్న గారిని అడిగాను.. అయితే ఆయనకు యోగా అలవాటు ఉంది. దాని వలన ఆయన శరీరంలో ఎలాంటి మార్పులు లేవు.. నాజర్‌గారిని అడిగాను. మెట్లు ఎక్కటం కష్టంలో కొంచెం ఇబ్బంది , అలాగే మాట్లాడినపుడు నోటి ఎక్కువ గాలి వస్తుందని కొన్ని విషయాలు చెప్పారు. గెటప్ వేసుకుంటే ఓల్డ్ మ్యాన్ లా కన్పించవచ్చు. కానీ సర్దార్ యాక్షన్ కూడ చేయాలి.. సర్దార్‌కి పోలీసు పాత్రలకు మధ్య స్పష్టమైన తేడా చూపించాలి.. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చస్తూ చేశా.. ఖైదీ సినిమా చేసినపుడు ఒక హాలీవుడ్ సినిమాకు ధీటుగా ఉండాలని తీశాం.. సర్దార్‌ను కూడ అలా ఒక హాలీవుడ్ మూవీలా ప్రెజెంట్ చేశాం.. నా కెరీర్‌లో ఇది సవాల్‌తో కూడిన పాత్ర. కెమెరామెన్ జార్జ్ కొత్త ప్రపంచం చూపించారు. 1980 వరల్డ్‌ని సృష్టించారు..

**సర్దార్‌కథ యదార్ధ సంఘటనల స్ఫూర్తి ఆధారంగా ఉంటుందా?**

సర్దార్ పాత్ర రియల్ క్యారెక్టర్ స్ఫూర్తితో డిజైన్ చేశారు. ఇక్కడ పుట్టిన ఒక రంగస్థళ నటుడు పాకిస్తాన్‌లో జనరల్‌గా పనిచేశారు. దీని స్ఫూర్తిగా సర్ధార్ కథను రాశారు.

**ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కూడ నచ్చుతుందా?**

ఇది అందరికీ నచ్చే సినిమా.. దీపావళికి కుటుంబం అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు.. ఇందులో లైలా పాత్రకి ఒక కొడుకు ఉంటాడు.. ఆ పాత్రలో చాలా హ్యూమర్ ఉంటుంది. స్పై వరల్డ్‌ని నమ్మేలా చేసి పాత్రది.. సర్దార్ లాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి.. అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది.

**సర్దార్ లాంటి సినిమాకు పాన్ ఇండియా అవకాశం ఉంది కదా?**

అవును. యూనివర్సల్ అప్పీల్ ఉన్న సినిమా ఇది. ఈసినిమాలోవిలన్‌గా నటించిన చుంకీపాండేగారు మొదటిరోజు నుంచి ఇది పాన్‌ఇండియా సినిమా అనే చెబుతున్నారు. ఇపుడు హిందీలోకొన్ని సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. ఒక వారం తర్వాత బాలీవుడ్‌లో విడుదల చేయాలనే ఆలోచన ఉంది..

**తెలుగులో నేరుగా ఎపుడు సినిమా చేస్తున్నారు?**

కొన్ని కథలు వింటున్నాను.. నిజానికి తెలుగు నాకు వేరే పరిశ్రమ అనుకోను.. ఇది నా సొంత ఇల్లు. అమ్మ ఇంటి నుంచి పిన్ని ఇంటికి వచ్చినట్టే ఉంటుంది (నవ్వుతూ)

**ఈచిత్రాన్ని తెలుగులో నాగార్జున విడుదల చేశారు కదా ఎలా అన్పించింది?**

నాగార్జున అన్నయ్య ఉంటే చాలా హాయిగా ఉంటుంది. సినిమాకు కావాల్సిన అన్నీ ఆయనే చూసుకుంటారు. నన్ను చాలా ప్రేమిస్తారు. ట్రైలర్ చూసి చాలా ప్రామిసింగ్‌గా ఉన్నావ్ అని మెసేజ్ పెట్టారు. ఆయన పట్ల ఎపుడూ కృతజ్ఞతతో ఉంటాను.

**ఈచిత్రం పట్ల మీ సోదరుడు సూర్య ఎలా స్పందించారు?**

అన్నయ్య ట్రైలర్ చూసి చాలా సర్‌ప్రైజ్ అయ్యారు. చాలా పెద్ద సినిమా బలమైన కంటెంట్ ఉన్న సినిమాలా అన్పిస్తోందని చెప్పారు.

**"ఖైదీ 2 ఎపుడు?**

విక్రమ్ తర్వాత దీనిపై మరిన్ని అంచనాలు పెరిగాయి. త్వరలోనే చేస్తాం.

## స్టైలిష్ లుక్‌లో 'యంగ్ టైగర్'

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళి ఈ ముగ్గురూ కలిసి వారుచేసిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్ వెర్షన్ రిలీజ్ కోసం అక్కడకు వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా వీరిపై అంతులేని ప్రేమతో మంచి స్వాగతం దక్కింది వీరికి.. రెండో



రోజుకూడ బిజీగా ఉన్నారు. అయితే తాజాగా శుక్రవారం యంగ్ టైగర్‌ఎన్టీఆర్ తన మరో స్టైలిష్ లుక్స్‌తో అభిమాను లకు షేర్ చేసుకున్నారు. గాగుల్స్, టీ షర్ట్‌తో మంచి సూపర్ స్టైలిష్‌గా ఉన్నా రు. అంతేకాదు స్లిమ్‌గా కూడ కన్పిస్తు న్నారాయన.. దీంతో తారక్ షేర్ చేసిన ఫొటోలు అభిమానుల్లో ఆనందం నిం పారు. అంతేకాదు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి..ప్రస్తుతం ఆయన జపాన్‌లో ఆర్‌ఆర్‌ఆర్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.అవిపూర్తయ్యాక ఇక్కడకు వచ్చిన తదుపరి ప్రాజెక్టుల్లో షూటింగ్‌కు హాజరుకానున్నారు.

## స్వేచ్ఛ, పూర్తి మద్దతు ఇచ్చే వ్యక్తితోనే..



'అతిలోకసుందరి' శ్రీదేవి కూతరు జాన్వీకపూర్... తన తల్లి గురించి ఆసక్తి కరమైన వ్యా ఖ్యలు చేసింది. తన తల్లిదండ్రుల బాండింగ్ గురించి ప్రధానంగా చెప్పుకొచ్చింది. తాను ప్రేమించే వ్యక్తి, పెళ్లి చేసుకోవాలి అనుకుం టున్న వ్యక్తి తప్పకుండా తనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరుకుం టున్నట్టు తెలిపింది.. నా తల్లి ఏ పనిచేసినా కూడ ఆమెకు మద్దతు గా నాన్నగారు ఉన్నారు. ఆమెకు ప్రతి విషయంలో మద్దతుగా నిలవటం వల్లే ఆమె తాను అనుకున్నట్టు జీవించ గలిగారని పేర్కొంది. కాగా తను కూడ అలాంటి స్వేచ్ఛ ఇచ్చి, ప్రతి విషయం లోనూ మద్దతు ఇచ్చే వ్యక్తిని పెళ్లిచేసు కోవాలని కోరుకుం టున్నట్టు తెలిపింది. కెరీర్ పరంగాచూస్తే జాన్వీ ప్రస్తుతం హిందీలో పలు సినిమాలు చేస్తోంది. కాగా వచ్చే ఏడాది అయినా తెలుగులో ఆమె చేస్తుందని అభి మానులు ఆశగా వెయిట్ చేస్తున్నారు.

## 'లెహరాయి' నుంచి పాట

ఎస్ఎల్ఎస్ మూవీస్ నిర్మాణ సంస్థలో రంజిత్, సౌమ్య మీనన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కు తున్న చిత్రం లెహరాయి.. రామకృష్ణ పరమహంస దర్శకుడిగా పరిచయం అవు తున్నారు.. మద్దిరెడ్డి శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ధర్మపురి ఫేం గగన్ విహారి, రావు రమేష్, సీనియర్ నరేష్, ఆలీ నటిస్తున్నారు ఈచిత్రం టైటిల్ చాలా ఫేమస్ అయ్యింది..



టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి నువ్వు వందసార్లు వద్దన్న. అనే మరో పాటను విడుదల చేశారు. హరిచరణ్ ఆలపించారు. ఘంటాడి కృష్ణ సంగీతం అందిస్తు న్నారు. మంచి ఫీల్ ఉన్న కథతో ఈచిత్రం రాబోతోంది. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

vaartha.com

## 'ధమాకా' మాస్ క్రాకర్!



మాస్ మహారాజా రవితేజ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల జోడీగా నటిస్తున్న చిత్రం ధమాకా.. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం వేగవంతంగా షూటిం గ్ జరుపుకుంటోంది.. రిలీజ్‌కు రెడీ అవుతోంది.. కాగాఈచిత్రం నుంచి మేకర్స్ శుక్రవారం నూతనంగా ఓ మాస్ క్రాకర్ బ్లాస్ట్‌గా సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటిం చారు.. ఈ టీజర్ అయితే మళ్లీ రవితేజ కెరీర్‌లో ఓ సాలిడ్ కంబ్యాక్‌గా నిలిచేలా ఉంటుందని అన్పిస్తోది. తన మార్క్ మాస్ డైలాగులు, ఫైట్స్‌తో సాలిడ్‌గా కన్పిం చారు.. టీజర్‌లో తన కామెడీ టైమింగ్ కూడ మళ్లీ చాన్నాళ్లకు కన్పిస్తోంది. రవితేజ ఇందులో రెండు డిఫరెంట్ లుక్స్‌లో అలరించనున్నారు. ఒకట పక్కా మాస్‌గా మరొకటి మంచి స్టైలి ష్, క్లాసిక్‌గా కన్పిస్తు న్నారు.. దీపావళికి రవితేజ అభిమా నులకు ఈ టీజర్ మంచి ట్రీట్ ఇచ్చిందనే టాక్ విన్పిస్తోంది.

## ఓటిటి కబుర్లు

## ముందుగానే రాబోతున్న స్వాతిముత్యం





యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ గణేష్ , ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు అనే విషయం తెలిసిందే..మరో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తమ్ముడు కూడ.. కాగా బెల్లంకొండ గణేష్ తొలిసారిగా హీరోగా నటించిన చిత్రం 'స్వాతిముత్యం'.. ఈచిత్రానికి లక్ష్మణ్ కె.కృష్ణ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో యంగ్ హీరోయిన్ వర్షబొల్లమ్మ హీరోయిన్‌గా మెప్పించింది.అప్పట్లో అక్టోబర్ 28నుంచి స్ట్రీమింగ్ కానుంది ప్రకటించారు. కానీ ఇపుడు మేకర్స్ ఆ డేట్‌కుముందుగానే స్ట్రీమింగ్ అవుతుందని ప్రకటించారు. తాజాగా అక్టోబర్ 24 నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతోందని కన్ఫర్మ్‌చేశారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈచిత్రానికి మహతిసాగర్ సంగీతం అందించారు.

22-10Pg5ex JE:Layout 1 10/22/22 12:38 AM Page 1



# ఒమిక్రాన్ సబ్ వేరియంట్ మరో వేవ్‌కు దారితీయొచ్చు!



**పుణె, అక్టోబరు 21:** కరోనా వైరస్ పూర్తిగా అదుపులోకి వస్తోన్న సమయంలో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్‌బిబి కలవరం పుట్టిస్తోంది. ఇది మరోవేవ్‌కు దారితీయొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల టీకా తయారీ దారుల నెట్ వర్క్ వార్షిక సాధారణ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడారు.' ప్రస్తుతం 300కుపైగా ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లు ఉన్నాయి. వాటిలో ఇప్పుడు ఎక్స్‌బిబి ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి రోగనిరోధక శక్తిని ఏమార్చే గుణం ఉంది. ఈ సబ్‌వేరియంట్ వల్ల కొన్ని దేశాల్లో మూడో వేవ్‌కు ఆస్కారం ఉండొచ్చు. బిఎ 5, బిఎ 1 ఉత్పరివర్తనాలను కూడా పరిశీలిస్తున్నాం. వైరస్ పరిణామం చెందుతున్న కొద్దీ, మరింత ఎక్కువ వ్యాప్తికి అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు ఈ సబ్ వేరియంట్ల వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందన్న సమాచారం మాత్రం లేదు' అని అన్నారు. ఆరోగ్యసంస్థ డేటా ప్రకారం, ఇప్పటికీ ప్రతివారం 8వేల నుంచి 9వేల వరకు మరణాలు సంభవిస్తున్నాయి. ఈ గణాంకాలను బట్టి కరోనా పూర్తిగా కట్టడిలో ఉందని చెప్పలేమన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని సూచించారు. ముఖ్యంగా మూడు డోసుల్లో వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉందన్నారు.' పూర్తి వ్యాక్సినేషన్ కింద మూడు డోసులు తీసుకోవాలి. రెండు డోసులు వేయించుకున్న 4-6 నెలల్లో బూస్టర్ వేయించుకోవాలి. భారత్‌తో పాటు చాలా దేశాల్లో బూస్టర్ వేయించుకోవడం చాలా తక్కువగా ఉంది'అని అన్నారు. తీవ్ర వ్యాధి లక్షణాల నుంచి రక్షణ పొందేందుకు ఇప్పటికీ టీకాలు ఉపకరిస్తున్నాయని, కరోనా కేవలం ఫ్లూ అనే భావన సరికాదని హెచ్చరించారు. ఇదే సమావేశంలో భాగంగా సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదర్ పూనావాలా మీడియాతో మాట్లాడారు. కరోనాతో ప్రజలు విసిగిపోయారని, దాని వల్ల ఏర్పడిన ఉదాసీనత వల్ల బూస్టర్ డోసులకు డిమాండ్ లేదని అన్నారు. 2021 డిసెంబర్ నుంచి మేం కొవిషీల్డ్ ఉత్పత్తిని నిలిపివేశాం. అప్పటికే మా వద్ద కొన్ని వందల మిలియన్ల డోసుల స్టాక్ ఉందన్నారు.

# టపాసుల బదులు స్వీట్లు కొనుక్కోండి

## స్వచ్ఛమైన గాలి పీల్చుకుందాం

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశవ్యాప్తంగా దీపావళి సందర్భంగా వెలువడుతున్న గాలి కాలుష్యంపై ప్రతీ యేటా కోర్టులు, ప్రభుత్వాలు పలు సూచనలు చేస్తూనే ఉన్నాయి. కాలుష్యాన్ని తగ్గించే దిశగా నిర్ణయాలు తీసుకుంటూనే ఉన్నాయి. అయినా జనంలో మార్పు రావడంలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న బాణాసంచా నిషేధం చర్చనీయాంశమైంది. దీనిపై కొందరు సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా నిషేధం ఎత్తివేతకు అంగీకరించలేదు. ఢిల్లీలో బాణసంచా నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ బిజెపి ఎంపి మనోజ్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోనివ్వాలని, మీ డబ్బును స్వీట్లకు ఖర్చు చేయండి అంటూ పిటిషనర్‌కు సుప్రీంకోర్టు చురకలు అంటించింది. అంతకుముందు ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ అన్ని రకాల టపాసుల అమ్మకాలు, వినియోగంపై పూర్తి నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించడానికి ఢిల్లీ హైకోర్టు కూడా నిరాకరించింది. పండుగ సీజన్‌లో కేవలం గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే కొనడం, అమ్మడం, నిల్వ చేయడం వంటివి చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఇద్దరు వ్యాపారులు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ తోసిపుచ్చారు. దీనిపై హైకోర్టు కూడా పిటిషన్లను విచారణకు స్వీకరించవద్దని సుప్రీంకోర్టు సూచించింది.

ప్రతీ యేటా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతూనే ఉంది. దీపావళి సీజన్‌లో మరింతగా ఇది పెరుగుతోంది. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, నిషేధాజ్ఞలు విధిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వం ఈ సారి బాణాసంచా కొనుగోళ్లు, అమ్మకాలతో పాటు వాడకంపైనా పూర్తిగా నిషేధం విధించింది.

## చైనా బౌద్ధ సన్యాసిని అరెస్ట్ గూఢచారిగా అనుమానం?



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఢిల్లీలో ఓ చైనా మహిళను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. చైనా తరఫున ఆమె భారత్‌లో గూఢచర్యం చేస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. ఆమెను ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోని మజ్నూకా టిల్లా వద్ద టిబెట్ శరణార్థులు నివసించే ప్రాంతంలో గుర్తించారు. మారువేషంలో ఆమె దాదాపు మూడేళ్ల నుంచి అక్కడ ఉంటున్నట్లు తెలుస్తోంది. డోల్మా లామా పేరుతో ఆమె చలామణీ అవుతున్నారు. అయితే, ఆమె అసలు పేరు కాయ్‌రో అని తేలింది. ఆమె వద్ద నేపాల్ రాజధాని కాఠ్మండ్ చిరునామా లభించింది. ఆమె పురుష బౌద్ధ సన్యాసిలా ఎరుపురంగు వస్త్రంతో, గుండుతో ఉన్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఆమెకు సంబంధించిన పలు వివరాలను రాబట్టామని పోలీసులు తెలిపారు. ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రార్ ఆఫీస్(ఎఫ్‌ఆర్‌ఆర్‌ఒ) ప్రకారం ఆమె కాయ్‌రో పేరుతో చైనా పాస్‌పోర్టు ద్వారా 2019లో భారత్‌లోకి ప్రవేశించినట్లు తేలింది. తనకు చైనాలోని కమ్యూనిస్ట్ నేతల నుంచి ప్రాణహాని ఉన్నదని పోలీసులకు ఆమె తెలిపారు. ఆమెకు ఇంగ్లీష్, నేపాలీ, మాండరీన్ భాషలు తెలుసు. ఢిల్లీలోని స్పెషల్ సెల్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఆమె భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారా..? అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్

**ఇటానగర్, అక్టోబరు 21:** అరుణాచల్ ప్రదేశ్‌లోని మిగ్గింగ్ గ్రామంలో ఇండియన్ ఆర్మీకి చెందిన ఓ హెలికాప్టర్ శుక్రవారం కూలిపోయింది. అధునాతన టెక్నాలజీతో తయారైన ఈ హెలికాప్టర్ ఆర్మీ సిబ్బందిని తీసుకువెళ్తుండగా శుక్రవారం ఉదయం 10 గంటల 43 నిమిషాలకు ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వెస్ట్ సియాంగ్ జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద స్థలానికి రోడ్డుతో అనుసంధానం లేదని భారత సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం ఘటన ప్రదేశానికి సహాయక బృందాలు చేరుకున్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పంపినట్లు డిఫెన్స్ పిఆర్‌వో గౌహతి తెలిపారు.

# ఢిల్లీ సామూహిక అత్యాచార ఘటనలో ట్విస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** రెండు రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన గురించి అంతా ఆవేదన వ్యక్తం చేశారు. అమానుషం, దారుణం అని ఎంతో బాధపడ్డారు. కానీ ఆ కేసు విషయంలో ఉత్తరప్రదేశ్ పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. అసలు ఆ ఘటన నిజం కాదని గుర్తించారు. ఆస్తి వివాదంలో కొందరిని ఇరికించే ఉద్దేశంతో ఆమె అల్లిన కట్టుకథ అని తెలిపారు. ఆ ఘటన గురించి ప్రచారం చేసేందుకు కొందరిని నియమించుకుందని ప్రాథమికంగా తెలిసినట్లు చెప్పారు. దానికి సంబంధించి ముగ్గురిని అరెస్టు చేశారు. ఢిల్లీకి చెందిన 36 యేళ్ల మహిళ ఈ నెల 16న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్‌లో సోదరుడి పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యారని, ఆస్తి విషయమై మహిళపై కక్ష పెంచుకున్న ఐదుగురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేసి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని మొదట వార్తలు వచ్చిన సంగతి విదితమే. రెండు రోజుల పాటు ఆమెను దారుణంగా హింసించి, అనంతరం గోనే సంచిలో చుట్టి ఘాజియాబాద్ సమీపంలో రహదారిపై పడేశారని వాటి సారాంశం. దానిపై పోలీసులకు సమాచారం అందగా, వారు బాధితురాలిని సమీప ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్న నలుగురిని అరెస్టు చేశారు. తర్వాత వైద్యులు పరీక్షించి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, అంతర్గతంగా ఎలాంటి గాయాలు కనిపించలేదని చెప్పారు. కానీ ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మాలివాల్ చేసిన ట్వీట్ మాత్రం ఇది నిర్భయ ఘటనను గుర్తుచేస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆ రోజు ట్వీట్ చేశారు. దాంతో ఈ ఘటన అందరి దృష్టికి వెళ్లింది. కానీ విచారణ అనంతరం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, విరుద్ధంగా ఉన్నాయి. ఆమె కనిపించకుండా పోయిన రెండు రోజులు తమ స్నేహితుల వద్ద ఉందని చెప్పారు.' ఆ రెండు రోజులు ఆమె తన ఇద్దరు స్నేహితుల వద్ద ఉంది. ఇక ఆమెను గుర్తించిన ఆశ్రమ్ రోడ్డు వద్ద ఆమె స్నేహితుల్లో ఒకరి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసినట్లు సిగ్నళ్లను బట్టి తేలింది. వారు తిరిగిన కారును స్వాధీనం చేసుకున్నాం. ఆమె ఫిర్యాదు అంతా అత్యాచార కేసులో వారిని ఇరికించే కుట్రగానే కనిపించింది. అలాగే ఈ కేసుకు ప్రచారం కల్పించే విధంగా డబ్బు చెల్లించిన సాక్ష్యాలను గుర్తించాం' అని యుపి పోలీసు ఉన్నతాధికారి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

# ప్రపంచ దేశాల్లో 63.21కోట్లకు పెరిగిన కరోనా కేసులు 65.80 లక్షలకు చేరుకున్న మృతులు


**జెనీవా, అక్టోబరు 21:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 63.21 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.80 లక్షలమంది చనిపోయారు. మరో 38,557 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.35 లక్షలమంది చనిపోయారు. మరో 9924 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షల మంది చనిపోయారు. మరో 7909 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.24 కోట్లకుపైగా వైరస్‌కేసులుంటే వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9488 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.41 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.34 కోట్లమందికి కరోనా సోకి వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,143 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,754 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 4,06,219 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.25 కోట్లకుపైగా వైరస్‌బాధితులుంటే వారిఓల ఇప్పటివరకూ 21,390 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,97,275 మంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరారు.

## ప్రజాప్రయోజన వ్యాజ్యంపై మండిపడ్డ సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** తాజ్‌మహల్ చరిత్రపై దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన ఓ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంపై (పిల్) భారత అత్యున్నత న్యాయస్థానం మండిపడింది. ఆ ప్రాచీన కట్టడం ప్రాంగణంలోని 22 గదులను తెరవాలని చేసిన విజ్ఞప్తిలో ప్రజాప్రయోజనం లేదని, అది ప్రచారం కోసం వేసిన వ్యాజ్యమేనని అభిప్రాయపడింది. దీనిని తోసిపుచ్చుతూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాజ్‌మహల్ చరిత్రతో పాటు ఆ ప్రాంగణంలోని 22 గదులు తెరవడంపై విచారణ జరపాలని దాఖలైన వ్యాజ్యాన్ని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌ల ధర్మాసనం పరిశీలించింది.' ఈ పిటిషన్‌ను కొట్టివేయడంలో హైకోర్టు తప్పేమీలేదు.


ఇది కేవలం ప్రచారం కోసం వేసిన వ్యాజ్యం మాత్రమే. దీనిని తోసిపుచ్చుతున్నాం అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

తాజ్‌మహల్ అంశానికి సంబంధించి అయోధ్యకు చెందిన బిజెపి నేత, మీడియా ఇంఛార్జ్ రజనీశ్ సింగ్ అలహాబాద్ హైకోర్టులో గతంలో ఓ పిల్ దాఖలు చేశారు. పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం న్యాయపరమైన, రాజ్యాంగ హక్కులకు ఏవిధంగా భంగం కలిగిందో చెప్పడంలో పిటిషనర్ విఫలమయ్యారని పేర్కొంది. పిటిషనర్ తరపున న్యాయవాదిని మందలించిన హైకోర్టు, ఆ వ్యాజ్యాన్ని మే 12న కొట్టివేసింది.



## ట్రస్ రాజీనామాతో సందిగ్ధంలో భారత వాణిజ్య ఒప్పందం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధాని లిజ్ ట్రస్ కేవలం 45 రోజుల్లోనే అనుహ్యారీతిలో రాజీనామా చేసిన విషయం విదితమే. దీంతో భారత్‌కి యుకేతో ఉన్న వాణిజ్య ఒప్పందాల విషయమై సందిగ్ధం నెలకొంది. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఎగుమతుల సదస్సులో వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రతిపాదిత స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై బ్రిటన్‌తో భారత్ చర్చలు బాగానే సాగిస్తోంది. అయితే ఇటీవల బ్రిటన్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా న్యూఢిల్లీ కాస్త వేచి ఉండక తప్పదని అన్నారు. ఆ తర్వాత మాత్రమే యుకేకి సంబంధించిన వ్యూహాన్ని రూపొందిచగలమని చెప్పారు. అదీగాక వచ్చే వారంలోనే బ్రిటన్లఓ ఎన్నికలు పూర్తివుతాయన్నారు. ఆ తర్వాత లిజ్ వారసురాలిగా కొత్త ప్రధానిని పాలక కన్జర్వేటివ్ పార్టీ ఎన్నుకోవడం కూడా జరుగుతోందని తెలిపారు. అంతేకాకంఉడా యుకే నాయకులు కూడా భారత్‌తో వాణిజ్య వ్యాపారాలు అత్యంత ముఖ్యమని గుర్తించినట్లు చెప్పారు. యుకెలో ఎవరూ నాయకులుగా వచ్చినా భారత్‌తో వాణిజ్యం సాగించేందుకు ముందుకు రావాలిన ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాలకు ఈ ట్రేడ్ డీల్ విసయం చేకూరడంతోపాటు సంతృప్తి చెందాలి అప్పుడే ఈ ఒప్పందం ఖరారవుతుందని లేదంటే ఎలాంటఇ ఒప్పందం ఉండదని తేల్చి చెప్పారు. అలాగే బ్రిటన్, కెనడా, యూరప్‌ల వంటి దేశాలతో కనీసం ఒకటి లేదా రెండు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు జరుగుతాయని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 2017 నాటికి వస్తువుల సేవల కోంస సుమారు రూ.2 లక్షల కోట్లు లక్ష్యం ఉందని, దీన్ని 2030 కన్నా సాధించగలమని చెప్పారు. ఈ మేరకు పరస్పర వస్తువుల ప్రమాణాల గుర్తింపు ఒప్పందం విషయం గురించి ప్రస్తావిస్తూ, భారత్‌కి ఏ కారణం చేతన ఎక్కువ ఎంఆర్‌ఎలు ఇవ్వడానికి సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. బహుశా అధిక నాణ్యత వస్తువుల సేవలను అందించగల భారత్ సామర్థ్యంపై విశ్వాసం రావడానికి మరికొత సమయం కావాలేమో అని వ్యంగ్యంగా అన్నారు. అలాగే భారత్‌కి సరఫరా చేసే నాణ్యత నియంత్రణ ఆర్డర్‌లను కూడా పెంచాలని నొక్కి చెప్పారు. మీరు ఎంఆర్‌ఎంలను ఇచ్చినట్లుగానే భారత్ కూడా మీకు ఇస్తుందని తేల్చి చెప్పారు. క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌పై కూడా భారత పరిశ్రమలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని, ఈ విషయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం లేదని అన్నారు.



## టివి నటి వైశాలి కేసులో.. రాహుల్ నవలానీ అరెస్ట్

**ఇండోర్, అక్టోబరు 21:** టివి నటి వైశాలీ ఠక్కర్(30) ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు రాహుల్ నవలానీని ఇండోర్ సమీపంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై మధ్యప్రదేశ్ హోంమంత్రి నరోత్తమ్‌మిశ్ర మీడియాతో మాట్లాడారు. నిందితుడి నుంచి ఫోన్, ఇతర వస్తువుల్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆత్మహత్య కారణాలను తెలుపుతూ వైశాలి రాసిన ఐదు పేజీల నోట్‌ను ఆమె నివాసం నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. నవలానీ, దిశ దంపతులు రెండున్నరేళ్లుగా తనను వేధించారని వైశాలి అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం దిశ పరారీలో ఉంది. వైశాలీ పెళ్లి ప్రయత్నాల్లో ఉండగా, రాహుల్ అడ్డంకులు సృష్టిస్తున్నాడని ఆమె కుటుంబసభ్యులు వెల్లడించారు. నవలానీని వైశాలీకి మాజీ బోయ్‌ఫ్రెండ్‌గా భావిస్తున్నారు. అంతేగాక నవలానీ దంపతులు వైశాలీ పక్క ఇంట్లోనే నివాసముంటున్నారు. మరోవైపు నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ఇండోర్‌లోని కోర్టు తిరస్కరించింది. ఈ నెల 15న ఇండోర్‌లోని తన ఇంట్లో వైశాలి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# లిజ్‌ట్రస్‌పై రష్యా విమర్శలు



**మాస్కో, అక్టోబరు 21:** బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లిజ్‌ట్రస్ కేవలం ఏడు వారాల్లోపే తన పదవికి రాజీనామా చేశారు. ఈ ఊహించని పరిణామంపై రష్యా కూడా స్పందించింది. లిజ్‌ట్రస్ రాజీనామాను స్వాగతించిన రష్యా ఇంతటి అపకీర్తి కలిగిన వ్యక్తిని ప్రధానిగా బ్రిటన్ ఎన్నడూ చూడలేదని పేర్కొంది. విపత్కర పరిస్థితులను అంచనావేయడంలో విఫలమైన నేతగా ఆమె గుర్తుండి పోతారు. బ్రిటన్‌కు ఇంతటి అపకీర్తి వ్యక్తిని ప్రధానిగా బ్రిటన్ ఎన్నడూ చూడలేదు అని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా గతేడాడి ఎస్తోనియాలో ఉన్న బ్రిటిష్ సైన్యాన్ని కలిసినప్పుడు ఫ్లాక్ జాకెట్, హెల్మెట్ ధరించి లిస్ ట్రస్ హైప్రొఫైల్ ఫొటో షూట్ చేశారని జఖరోవా ఎగతాళి చేశారు. బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆమెపై విమర్శలు గుప్పించారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో కేవలం కన్జర్వేటరీ పార్టీ సభ్యులు మాత్రమే నాయకురాలిగా ఆమెను ఎన్నుకున్నారని దేశ ప్రజలు కాదని అన్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా తలపెట్టిన యుద్ధాన్ని నివారించేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నాలు చేశాయి. అప్పట్లో బ్రిటన్ విదేశాంగ మంత్రిగా ఉన్న లిజ్ ట్రస్ రష్యాలో పర్యటించి ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా రష్యాకు చెందిన రెండు ప్రాంతాల విషయంలో తడబడడంపై రష్యా మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. అప్పటి నుంచి లిజ్‌ట్రస్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా వ్యంగ్యాస్త్రాలు విసురుతూనే ఉంది.

# మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

## కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు ఆదేశం - మతం పేరుతో మనం ఎక్కడికి పోతున్నామని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో పెరుగుతున్న మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది 21వ శతాబ్దం. మతం పేరుతో మనం ఎక్కడికి పోతున్నాం..? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదు కోసం వేచి చూడకుండా విద్వేష ప్రసంగాలు చేసినవారిపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. మత తటస్థ దేశంలో విద్వేషపూరిత ప్రసంగాల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించింది. దేశంలోని ముస్లింలను లక్ష్యంగా చేసుకొని భయభ్రాంతులకు గురి చేయడం ఎక్కువైందని, దానిని నిలువరించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ షహీన్ అబ్దుల్లా అనే వ్యక్తి పిటిషన్ వేశారు. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలపై స్వతంత్ర, విశ్వసనీయ,నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. దానిపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. తమ పరిధిలో జరిగిన ఇలాంటి ఘటనలపై(విద్వేష ప్రసంగాలపై) ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ,యుపి,ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది. అబ్దుల్లా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్‌సిబల్ తన వాదన వినిపించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన విరాట్ హిందూసభ్ల గురించి ఆయన ప్రస్తావించారు.

ఆ సభలో వెస్ట్ ఢిల్లీ బిజెపి ఎంపి పర్వేశ్‌వర్మ చేసిన ప్రసంగంలో ఓ మతాన్ని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యల్ని సిబల్ గుర్తు చేశారు. అదే సభలో జగద్గురు యోగేశ్వర్ ఆచార్య చేసిన కఠిన వ్యాఖ్యల్ని న్యాయమూర్తులు కూడా గుర్తు చేశారు. విద్వేష ప్రసంగాలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు ఆదేశించినందుకు ధర్మాసనానికి సిబల్ కృతజ్ఞతలు తెలిపారు. అందుకు ధర్మాసనం స్పందిస్తూ.. అది తమ బాధ్యత అని పేర్కొనడం గమనార్హం.

# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష సక్సెస్!



న్యూఢిల్లీ, అక్టోబరు21: ఖండాంతర క్షిపణి అగ్ని ప్రైమ్‌ను భారత రక్షణ,పరిశోధనా విభాగం శాస్త్రవేత్తలు విజయవంతంగా పరీక్షించారు. అణ్వాయుధాల్ని మోసుకుపోగల సామర్థ్యమున్న ఈ క్షిపణిని ఒడిషాలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం ఐలాండ్ నుంచి ప్రయోగించారు. నిర్దేశించిన లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించిందని రక్షణశాఖ అధికారులు తెలిపారు. వరుసగా మూడోసారి జరిపిన పరీక్షలు విజయవంతం కావడంతో క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం పట్ల విశ్వసనీయత ఏర్పడిందని వారు పేర్కొన్నారు. రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ సిస్టమ్స్‌లాంటి ట్రాకింగ్ సిస్టమ్స్‌ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా అగ్ని ప్రైమ్ బాలిస్టిక్ మిస్సైల్ పనితీరును మదింపు చేసినట్లు తెలిపారు. ఈ మిస్సైల్ రెండు పరీక్షలు గతేడాది జూన్, డిసెంబర్ నెలల్లో నిర్వహించగా విజయవంతంగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశాయి. అగ్ని ప్రైమ్ నవతరానికి చెందిన అత్యాధునిక క్షిపణి. ఇది 2000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. అణుసామర్థ్యం కలిగినది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2114, ఐదుగురు మృతి దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,38.636

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2114 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,38,636కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,84,646 మంది కోలుకోగా 25,037మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,953కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,29,105కి చేరగా,79,78,077మంది వరకు కోలుకున్నారు.1,48,378మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,714కి చేరింది.అందులో 67,43,052మంది కోలుకున్నారు.71,339మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,390కి చేరింది.అందులో 40,24,171మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,016కి చేరింది.అందులో 35,48,276మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# భారీ డ్యామ్‌ను కూల్చేందుకు రష్యా కుట్ర ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, అక్టోబరు21:** ఓ భారీ ఆనకట్టను కూల్చేందుకు రష్యా కుట్ర పన్నుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని కఖోవ్కా జల విద్యుత్ డ్యామ్‌ను పేల్చి భారీ విధ్వంసం సృష్టించాలని రష్యా ప్రయత్నిస్తోందని జెలెన్‌స్కీ అన్నారు. యూరోపియన్ యూనియన్ నేతలతో జెలెన్‌స్కీ ఓ వీడియోకాల్‌లో మాట్లాడుతూ రష్యాపై ఈ ఆరోపణలు చేశారు. జెలెన్‌స్కీ చెబుతున్న డ్యామ్ ప్రస్తుతం రష్యా ఆధీనంలోనే ఉందన్నది గమనార్హం. ఆ డ్యామ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఉక్రెయిన్ దళాలు సమీపంలోకి చేరుకుంటున్నాయి. జెలెన్‌స్కీ ఆరోపణలను రష్యా ఖండించింది. ఉక్రెయిన్ దళాలే ఆ డ్యామ్‌పై క్షిపణులను ప్రయోగిస్తున్నాయని రష్యా అంటోంది. ఖెర్సాన్ ప్రాంతంలోని నీపర్ నదిపై నిర్మించిన ఈ డ్యామ్‌ను రష్యా స్వాధీనం చేసుకోవడం పట్ల జెలెన్‌స్కీ అసహనంతో ఉన్నట్లుగా భావిస్తున్నారు. డ్యామ్‌పై ఉక్రెయిన్ దళాలు జరిపిన దాడిలో తమ సైనికులు నలుగురు మరణించారని రష్యా తెలిపింది. కాగా, ఇప్పటికే తమ దేశానికి చెందిన మూడోవంతు విద్యుత్ వ్యవస్థలను రష్యా ధ్వంసం చేసిందని జెలెన్‌స్కీ చెబుతున్నారు.

# సూపర్12 మ్యాచ్‌లకు వరుణుడి ఆటంకం!



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా చరిత్రలో తొలిసారి టి20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఐసిసి టి20 ప్రపంచకప్ 2022 ఈనెల 16న ప్రారంభించారు. ప్రస్తుతం గ్రూప్‌మ్యాచ్‌లు జరుగుతుంటే శనివారంనుంచి సూపర్12 మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ప్రారంభ మ్యాచ్ ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య జరుగుతుంది. 22న ఈ మ్యాచ్ జరుగుతుంటే 23న భారత్‌పాక్‌మధ్య మ్యాచ్ జరుగుతుంది.

ఇక మెల్‌బోర్న్‌పరంగా ఆదివారంమ్యాచ్‌కు 90శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. 10 నుంచి 25 మిల్లీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని బ్యూరో ఆఫ్‌మ ఎటీరియాలజీ వెల్లడించింది సెప్టెంబరులో ఈ ఏడాది లానియా ఈవెంట్ వేసవి అంతా ఉండకపోవచ్చని చెపుతోంది. దీనితో సూపర్ 12 మ్యాచ్‌లకు వర్షం ఆటంకాలు తప్ప వన్న భావన వ్యక్తం అవుతోంది. మెల్‌బోర్న్‌లోని క్రికెట్‌గ్రౌండ్‌లో ఆదివారం భారత్ తన ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతోంది. సిడ్నీలో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, 90శాతం జల్లులుపడతాయని, ఉరుములతోకూడిన వర్షం కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణశాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే శనివారం సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌తో ఆస్ట్రేలియా తలపడుతోంది. గత ఏడాది ఐసిసి టి20 వరల్డ్‌కప్ 2021ఫైనల్‌లో ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌ను ఓడించి పొట్టిఫార్మాట్‌లో మొదటిప్రపంచకప్ ఎగరేసుకుపోయింది. ఈపుడు ఈమ్యాచ్‌లో గెలిచి వరల్డ్‌కప్ బోణీకొట్టాలనిచూస్తోంది. అయితే సిడ్నీలో 1నుంచి మూడు మిల్లిమీటర్ల వర్షంకురు స్తుందని, 80శాతం భారీ వర్షాలే ఛాన్స్ అనివాతా వరణశాఖ ప్రకటించింది.

ఇక ఇండియా కివీస్‌జట్టుకు వార్మప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ వార్మప్‌మ్యాచ్‌కూడా వర్షంతో మధ్యలోనే నిలిచి పోయింది. తర్వాతజరిగే ఆస్ట్రేలియా న్యూజిలాండ్, భారత్ పాక్ మ్యాచ్‌లకు సైతం వరుణుడి గండం తప్పదన్న హెచ్చరికలు అందుతున్నాయి. దీనితో ప్రత్యేకించి భారత్; పాక్, ఆసీస్ అభిమానులకు తీవ్ర నిరాశకలుగుతోంది.



# సూపర్12లోకి జింబాబ్వే ఎంట్రీ

## ఐదు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో పాల్గొన్న జింబాబ్వేజట్టు సూపర్12లోప్రవేశించింది. గ్రూప్బిలో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 133 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 18.3 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టంతో టార్గెట్‌ను ఛేదించింది. క్రెయింగ్ ఇర్విన్(58') పరుగులు చేసాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడితే సికిందర్‌రజా 23 బంతుల్లో 40 పరుగులు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివరిలో జింబాబ్వే వరుసగా వికెట్లు కోల్పోయినప్పటికీ మిల్టన్ షుంబా 11, రియాన్‌బర్ల్ తొమ్మిది పరుగులుచేసి జట్టును గెలిపించారు. స్కాట్లాండ్ బౌలర్లలో జోష్ డేవీ రెండు బ్రాడ్‌వీల్, మార్క్‌వాట్, మైకెల్ లీస్క్‌లు తలా ఒక వికెట్‌తీసారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 132 పరుగులుచేసింది. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో ఒక్కసిక్సర్‌కూడా లేకపోవడం విచిత్రం. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో మున్సీ 54 పరుగులతో టాప్‌స్కోరర్‌కాగా మెక్ లియోడ్ 25 పరుగులుచేసాడు. జింబాబ్వే బౌలర్లలో చతరా, నగర్వాలు తలా రెండు వికెట్లు తీయగా ముజరబాని, సికిందర్‌రజాలు చెరొక వికెట్‌తీసారు. జింబాబ్వే జట్టు గ్రూప్‌బి టాపర్‌గా సూపర్12లో ఇండియా ఆకిస్థాన్‌లు ఉన్న గ్రూప్2లోకి రాగా వెస్టిండీస్‌పై విజయం సాధించిన ఐర్లాండ్ బి2గా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలున్న గ్రూప్వన్‌లోకి అడుగుపెట్టింది. ఇక సూపర్12లో గ్రూప్‌వన్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్‌లు ఉండగా గ్రూప్2లో ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, జింబాబ్వేలున్నాయి.

# విండీస్‌కు ఐర్లాండ్ షాక్

## తొమ్మిది వికెట్ల తేడాతో విండీస్ ఓటమి

## ఇంటిముఖం పట్టిన వెస్టిండీస్ టీమ్



**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో ఐర్లాండ్‌జట్టు అద్భుతాలుచేసింది. టాప్‌జట్టు వెస్టిండీస్‌కు షాక్ ఇచ్చి టి20 ప్రపంచకప్ సూపవర్12లోకి దూసుకువచ్చింది. గ్రూప్‌బినుంచి అర్హత సాధించిన జట్టుగా నిలిచింది. అయితే జింబాబ్వే స్కాట్లాండ్ జట్లలో విజేతను బట్టి స్థానం మారుతుంది. టి20 ప్రపంచకప్‌లో రెండుసార్లు టైటిల్‌ను కొట్టిన వెస్టిండీస్ ఈసారి మాత్రం క్వాలిఫయర్‌రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. నికోలస్ పూరన్ నాయ కత్వంలోని విండీస్ కీలకమైన పోరులో ఐర్లాండ్ చేతిలోఘోర పరాభవం ఎదుర్కొంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనచేసిన ఐర్లాండ్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 146 పరుగులుచేసింది. బ్రాండన్‌కింగ్ 62 పరుగులుచేసి అర్ధశతకం సాధించగా ఛార్లెస్ 24, ఓడియన్‌స్మిత్ 19 పర్వాలేదనిపించారు. అయితే ఐర్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులను సంధించడంతో భారీ స్కోరును సాధించలేకపోయారు. ఐర్లాండ్ బౌలర్లలో డెలాని మూడు, బారీ సిమిసింగ్‌చెరోవికెట్‌తీసారు. అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్, మెక్కాయ్ వంటిపేసర్లు ఉన్న వెస్టిండీస్‌ను ఎదుర్కొనడం ఐర్లాండ్‌కు కష్టమనే భావనను పటాపంచలుచేస్తూ ఓపెనర్లు అదరగొట్టారు. తొలి వికెట్‌కు పాల్ స్టిర్లింగ్ 66, ఆండ్రూ బాల్బిర్నీ 37, కేవలం 7.3 ఓవర్లలోనే 73 పరుగులజోడించి బోణీచేసారు. బాల్బిర్నీ ఔట్ అయినా ఐర్లాండ్ ఇన్నింగ్స్ స్పీడ్ ఏమాత్రం ఆగలేదు. లార్కాన్ టక్కర్ 45తో కలిసి స్టిర్లింగ్ విజయతీరాలకు చేర్చారు. ఈ క్రమంలో అర్ధ సెంచరీకూడా పూర్తిచేసాడు. కేవలం ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయిన ఐర్లాండ్ 17.3 ఓవర్లలో 150 పరుగులుచేసి విజయం సాధించింది. విండీస్ బలర్ అకీల్ హోసేన్ వికెట్‌తీసాడు.



# వరల్డ్ షూటింగ్‌లో భారత్‌కు రజతం

**కైరో:** ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మరో రజతపతకం గెలిచింది. 25 మీటర్ల ర్యాపిడ్‌ఫైర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత ద్వయం రెండోస్థానంలో నిలిచింది. ఫైనల్‌లో అనీశ్, సిమ్రన్‌ప్రీత్‌కౌర్ ద్వయం 14:16 స్కోరుతో ఉక్రెయిన్‌కు చెందిన యులియా కొరస్టెలోపోఒవా మాక్సిమ్ హోరడైనెట్స్ చేతిలో ఓటమి పాలయ్యారు.

తాజా వెండిపతకంతో ప్రపంచ ఛాంపియన్షిప్‌లో భారత్ మొత్తం పతకాలు 26కి చేరాయి. జట్టు రెండోస్థానంలో కొనసాగుతోంది. ఈ పతకాల్లో పది స్వర్ణాలు, ఆరు రజతాలు, పది కాంస్యపతకాలు ఉన్నాయి. జూనియర్ మహిళల ఎయిర్‌పిస్టల్‌లో వర్ష సింగ్ 0.2 పాయింట్లతో కాంస్య పతకం కోల్పోయింది.

వీటిలోమూడు పతకాలను చైనాయే గెలిచింది. క్వాలిఫికేషన్ అగ్రస్థానం సాధించిన ఇషాసింగ్ ఐదోస్థానానికే పరిమితం అయింది.

# ఎంసిఎ అధ్యక్షుడిగా అమోల్ కాలే

## భారత్‌మాజీ క్రికెటర్ సందీప్‌పాటిల్ ఓటమి



**ముంబయి:** ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) ఎన్నికల్లో భారత మాజీ బ్యాటర్‌కోచ్ సందీప్‌పాటిల్ ఓటమి చెందారు. మహారాష్ట్ర అధికారపార్టీ బలపరిచిన అభ్యర్థి అమోల్ కాలే విజయం సాధించారు. గతంలో కాలే ఎంసిఎ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. బిసిసిఐ కోశాధికారిగా కొత్తగా ఎన్నికైన ముంబయికి చెందిన బిజెపి ఎమ్మెల్యే ఆశిష్ షెలార్‌కాలేకు మద్దతిచ్చారు. పాటిల్‌పై కాలే 25 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 370 ఓట్లున్న ఎలక్టోరల్ కళాశాలలో కాలేకు 183 ఓట్లురాగా పాటిల్ 158 ఓట్లుసాధించారు. క్రికెట్‌కు సందీప్ చేసిన సేవలు గౌరవిస్తానని అమోల్‌కాలే అన్నారు. ఆయన అనుభవం ఉపయోగించుకుంటామన్నారు. ఎన్నికల్లోప్రత్యర్థులమే కానీ మంచి మిత్రులమని, సందీప్‌పై తనకున్న గౌరవం చెక్కుచెదరదని కాలే అన్నారు. భారత్‌కు సందీప్ ఒక గొప్ప క్రికెటర్ అని ఆయన నైపుణ్యం, అనుభవం ఎప్పటికీ వినియోగించుకుంటామని కొత్త అధ్యక్షుడు అమోల్‌కాలే అన్నారు. మా బృందం ఓటమిని అంగీకరించామని, ఎన్నికైన ప్యానెల్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని పాటిల్ అన్నారు.

**వాణిజ్యం**

# ఇటిఎఫ్ బాండ్‌లకు రెట్టింపు రిటర్నులు



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల పరిధిలోని నిర్వహణ ఆస్తులు (ఎయుఎం) రెండున్నరేళ్లలోనే రికార్డు స్థాయికి చేరాయి. రూ.50వేల కోట్ల మార్క్‌ను అధిగమించాయి. వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎడెల్వీజ్ మ్యూచువల్ ఫండ్ ఈ వివరాలను ప్రకటించింది. 2019 డిసెంబర్‌లో భారత్ బాండ్ ఇటిఎఫ్ మొదటి విడత ఇష్యూ రావడం విశేషం. అప్పటి నుంచి ఐదు ఇష్యూలు పూర్తయ్యాయి. వీటి మెచ్యూరిటీ 2023, 2025, 2030, 2031లో తీరనుంది. 'ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక బలం, ఇన్వెస్టర్లలో వాటి పట్ల ఉన్న విశ్వాసానికి భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల విజయం నిదర్శ నం. మన తొలి డెట్ ఇటిఎఫ్ అద్భుత విజయం సాధించడం పట్ల సంతోషంగా ఉంది' అని కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలో పనిచేసే దీపమ్ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. ఎఎఎ రెటెడ్ కలిగిన ప్రభుత్వరంగ కంపెనీలతో కూడిన నిఫ్టీ భారత్ బాండ్ సూచీల్లో భారత్ బాండ్ ఇటిఎఫ్‌లు ఇన్వెస్ట్ చేస్తాయి. భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల ఘన విజయంతో ఇతర అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు 2019 తర్వాత సుమారు 30 వరకు టార్గెట్ మెచ్యూరిటీ ఫండ్స్‌ను తీసుకురావడం విశేషం. ప్యాసివ్ డెట్ విభాగంలో రూ.60వేల కోట్ల ఎయుఎంతో ఎడిల్వీజ్ మ్యూచువల్ ఫండ్ అగ్రగామిగా చేరుకోవడానికి భారత్ బాండ్ ఇటిఎఫ్‌లు దోహదపడ్డాయి.

# స్టాక్ సూచీలకు కలిసొచ్చిన వారం



**ముంబై, అక్టోబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరు రోజులు లాభాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటియీ, దేశీయ సూచిలు లాభాల్లో కొనసాగాయి. ఉదయం సాను కూలంగా ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే దారిలో కొనసాగించాయి. సెన్సెక్స్ ఉదయం 59,381.36 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 104.25 పాయింట్లు లాభపడి 59,307.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 12.35 పాయింట్లు పెరిగి 17,576.30 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంకు,నెస్లే ఇండియా, టైటాన్‌కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

# ఇపిఎఫ్‌లో పెరిగిన చందాదారులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో వివిధ రంగాలలో ఉద్యోగుల సంఖ్య పెరిగిపోయింది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆగస్టు 2022 నెలలో 16.94 లక్షల మంది సభ్యులను చేరుకుంది. గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈ సంఖ్య 14.4 శాతం ఎక్కువ. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన రెగ్యులర్ జీతంపై ఉంచిన ఉద్యోగుల తాత్కాలిక గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 16.94 లక్షల మంది సభ్యులలో దాదాపు 9.87 లక్షల మంది కొత్త సభ్యులు ఇపిఎఫ్ఒ పరిధిలోకి




వచ్చారు. ఆగస్టు నెలలో 9.87 లక్షల మంది కొత్త సభ్యులలో 58.32 శాతం మంది 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గలవారేనని నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 7.07 లక్షల మంది సభ్యులు పథకం నుంచి నిష్క్రమించారు. కానీ ఇపిఎఫ్ఒ కింద ఉన్న సంస్థల్లో చేరారు. వారి ఖాతాల నుంచి చివరి ఉపసంహారణ ఆప్షన్‌ను ఎంచుకోకుండా, ఈ వ్యక్తులు తమ నిధులను మునుపటి పిఎఫ్ ఖాతాకు బదలీ చేశారు. పురుషులు, స్త్రీలను విశ్లేషిస్తే 3.63 లక్షల మంది మహిళలు పూర్తిగా పిఎఫ్‌లో చేరారు. అలాగే ఒక సంవత్సరం క్రితంతో పోలిస్తే మహిళల సభ్యత్వం 22.60 శాతం పెరిగింది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్‌లలో నెలవారీ ప్రాతిపదికన పూర్తిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చే సభ్యుల సంఖ్య పెరుగుతోంది.

Azadi Ka Amrit Mahotsav
జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
కార్డ్ హోల్డర్లు తమ కార్డులను టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తుంది

కార్డ్ హోల్డర్ల ప్రయోజనాలను కాపాడేందుకు, అక్టోబరు 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా, కార్డ్ నెట్‌వర్క్‌లు మరియు కార్డ్ జారీచేసేవారు కాకుండా ఇతర సంస్థలు కార్డ్ నంబర్, గడువు తేదీ మొదలైన కార్డ్ డేటాను నిల్వ చేయరాదని RBI ఆదేశించింది (కార్డ్-ఆన్-ఫైల్ CoF). అదే సమయంలో, కార్డ్ హోల్డర్లకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు, RBI CoF Tokenisationని ప్రవేశపెట్టింది. టోకనైజేషన్ చేయబడింది, తద్వారా కార్డ్ హోల్డర్ ప్రతి లావాదేవీకి కార్డ్ వివరాలను నమోదు చేయకుండా ఈ సౌలభ్యాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు; అదే సమయంలో వ్యాపారి కార్డ్ వివరాలను నిల్వ చేయడు లేదా ఉపయోగించడు, ఇది కార్డ్ వివరాలను కోల్పోకుండా మరియు సంబంధిత దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. టోకెన్ల ఉపయోగం కార్డ్ లావాదేవీల భద్రత మరియు సౌలభ్యాన్ని పెంపొందిస్తుంది మరియు కార్డ్ హోల్డర్ల ఆసక్తిని కలిగి ఉంటుంది.

టోకనైజేషన్ లేదా కార్డ్-ఆన్-ఫైల్ (CoF) టోకనైజేషన్ అంటే ఏమిటి?

1. టోకనైజేషన్ (లేదా CoF Tokenisation) మీకు సౌలభ్యం ఉన్న ఏ సమయంలోనైనా చేయవచ్చు.
2. టోకనైజేషన్ అనేది డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలను టోకెన్ అని పిలిచే ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ కోడ్‌తో భర్తీ చేసే ప్రక్రియ.
3. టోకనైజేషన్ అనేది ఆన్‌లైన్/ఇ-కామర్స్ లావాదేవీలకు మాత్రమే సూచించబడుతుంది మరియు ముఖాముఖి లేదా పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలకు కాదు.
4. ప్రతి కార్డుకు మరియు ప్రతి ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారి వద్ద టోకనైజేషన్ ఒక్కసారి మాత్రమే చేయాలి. ప్రతి టోకెన్ ప్రత్యేక కార్డ్ మరియు ప్రత్యేక ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారికి ప్రత్యేకంగా ఉంటుంది. కార్డ్ హోల్డర్ ఎన్ని ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారుల వద్ద అయినా కార్డ్‌ను టోకనైజ్ చేయవచ్చు.
5. టోకెన్ సృష్టించబడిన వ్యాపారికి కాకుండా మరే ఇతర వ్యాపారికి చెల్లింపు కోసం ఉపయోగించబడదు.
6. ఒకసారి టోకెన్ సృష్టించబడిన తర్వాత, భవిష్యత్తులో లావాదేవీలు చేపట్టడానికి కార్డ్ హోల్డర్ టోకెన్ వివరాలను నమోదు చేయనవసరం లేదా గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. టోకనైజ్ చేయబడిన కార్డ్‌ని గుర్తించడం కోసం, చెక్‌అవుట్ ప్రాసెస్ సమయంలో కార్డ్‌ని చివరి నాలుగు అంకెలు ప్రదర్శించబడతాయి.
7. కార్డ్ హోల్డర్లు వారి స్వంత ఎంపిక ప్రకారం వారి టోకెన్‌లను డి-రిజిస్టర్ చేసుకోవడానికి కూడా ఒక ఎంపికను కలిగి ఉంటారు.

కార్డును టోకనైజ్ చేయడం ఎలా?

1. టోకనైజేషన్ని ఎంచుకోవడానికి, కార్డ్ హోల్డర్ వ్యాపారి వెబ్‌సైట్/అప్లికేషన్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలి.
2. నమోదు చేసుకోవడానికి, కార్డ్ హోల్డర్ కార్డు వివరాలను నమోదు చేసి సమ్మతిని అందించాలి. కార్డ్ జారీచేసేవారు OTP వంటి అదనపు ప్రమాణీకరణ కారకం ద్వారా సమ్మతిని ధృవీకరిస్తారు.

కార్డ్ హోల్డర్లు తమ కార్డ్‌ను సురక్షితమైన, అతుకులు లేని మరియు అనుకూలమైన అనుభవాన్ని పొందేందుకు టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తారు.

ఈ సలహా సమాచారం మరియు సాధారణ మార్గదర్శక ప్రయోజనం కోసం మాత్రమే RBI ద్వారా జారీ చేయబడింది. స్పష్టీకరణ లేదా వివరణ కోసం, ఏదైనా ఉంటే, RBI జారీ చేసిన సంబంధిత సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల ద్వారా ఒకరు మార్గనిర్దేశం చేయబడవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.